తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 09.04.2025 | సంపుటి : 11 సంచిక : 260 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV



## కామారెడ్డిలో కల్తీ కల్లు కలకలం..

### 69కి చేరిన బాధితులు..

### 13 మంది పరిస్థితి విషమం

కామారెడ్డి రూరల్(జనంసాక్షి): తెలంగాణ కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు కలకలం రేపింది.. బీర్కూర్, నసుర్లబాద్ మండలాల్లో 69 మంది అస్వస్థత గురి కాగా.. అందులోని 13 మంది పరిస్థితి విషమంగా ఉంది. అయితే.. ఒకేసారి 69 మంది ఆసుపత్రిలో చేరడంతో కల్తీ కల్లు ఉదంతం చర్చనీయాంశమైంది. నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్, అంకోల్ క్యాంపు, దుర్కితో పాటు బీర్కూర్ మండలంలోని దామరంచ గ్రామంలో కల్తీ కల్లు వ్యవహారం కలకలం రేపింది. ఈ గ్రామాల నుంచే బాధితులంతా ఆసుపత్రిలో చేరారు. కల్తీ కల్లు ఘటనపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కల్లు శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తామని ఎక్సైజ్ సీఐ చెప్పారు..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నస్రుల్లాబాద్ మండలం అంకోల్, దుర్కి, అంకోల్ తండా, అలాగే బీర్కూర్ మండలంలోని దామరంచ తదితర గ్రామాల్లో సోమవారం పలువురు కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. బాధితులను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స మిగతా 2లో..

## దిల్‌సుఖ్‌నగర్ బాంబుపేలుళ్ల దోషులకు

# ఉరే సరి..



దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది.ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది. హైకోర్టు తీర్పుపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ *2016* డిసెంబరు *13*న తీర్పు వెలువరించింది.

### ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు ధర్మాసనం

### వారి అప్పీళ్ల తిరస్కరణ

పరారీలోనే ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్

### కోర్టు తీర్పుపై బాధితుల హర్షాతిరేకాలు



2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ లోని బస్టాపులో పేలుడు జరిగిన నాటి దృశ్యం

హైదరాబాద్(జనంసాక్షి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను డిస్మిస్ చేసింది. ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థించింది.2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన ఐదు గురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబరు 13న తీర్పు వెలువరించింది.ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హద్ది, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ మిగతా 2లో..

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేపటి నుంచి

# ‘స్లాట్ బుకింగ్’

### ఈ విధానం ద్వారా కేవలం 10-15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

### తొలుత ప్రయోగాత్మకంగా 22 ఆఫీసుల్లో పరిశీలన: మంత్రి పొంగులేటి



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ‘స్లాట్ బుకింగ్’ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఏప్రిల్ 10 నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.తొలుత ప్రయోగాత్మకంగా 22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. స్లాట్ బుకిం గ్‌తో 10-15 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.

## పోలవరం ముప్పు తేల్చండి

### హైదరాబాద్‌లో ప్రాజెక్టు అథారిటీ భేటీ.. కీలక అంశాలపై చర్చ

### ప్రాజెక్టువల్ల రాష్ట్రంపై ఏర్పడే ప్రభావంపై స్పష్టత రావాలన్న తెలంగాణ అధికారులు

### బ్యాక్‌వాటర్ లెవెల్స్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని వినతి

హైదరాబాద్(జనంసాక్షి): పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌లో భేటీ అయింది. ప్రాజెక్టు అథారిటీ ఛైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం కొనసాగింది తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు.పోలవరం పనుల పురోగతి, అంచనా వ్యయం, నిధులు, ఇతర అంశాలపై వారు చర్చిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తించే అంశం, పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం ఉండే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న అభ్యంతరాలను తెలంగాణ అధికారులు మరోమారు ఈ భేటీలో లేవనెత్తారు. పోలవరం మిగతా 2లో..





## మళ్లీ బంగ్లాకు తిరిగొస్తా..

### ఆవామీ లీగ్ పార్టీ కార్యకర్తలకు హసీనా హామీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా మళ్లీ దేశానికి తిరిగి రానున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. సోషల్ మీడియా వేదికగా ఆవామీ లీగ్ పార్టీ కార్యకర్తలతో జరిగిన సంభాషణ సందర్భంగా హసీనా హామీ ఇచ్చారు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత మిగతా 2లో..

## ‘ముద్ర’తో చిరువ్యాపారుల కల సాకారం

### లబ్దిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రధాన మంత్రి ముద్రా యోజన (పీఎంఎంవై) లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సంభాషించారు. ఈ కార్యక్రమాన్ని ముద్రా యోజన పథకం ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిం చారు. చిరు వ్యాపారులకు రుణ సహాయం అందించే లక్ష్యంతో 2015లో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ముద్రా యోజన పథకం చిరు వ్యాపారుల కలలను సాకారం చేసిందని, దేశంలోని పేదలు, యువత, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించిందని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్ లబ్ధిదారుని విజయాన్ని ప్రధాని ప్రశంసిస్తూ రూ. 10 లక్షల రుణంతో ఎంత పెద్ద వ్యాపారాన్ని నడిపారనేది చూస్తే గర్వంగా ఉందని, ఇది దేశ యువతకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. మిగతా 2లో..



## పొంచి ఉన్న పెనుముప్పు

### ప్రపంచానికి మరో మహమ్మారి అనివార్యం

### డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ అధనోమ్ ఉద్ఘాటన

జనంసాక్షి:ప్రపంచానికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందని, అది అనివార్యమని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసస్ ఉద్ఘాటించారు. అది సైద్ధాంతిక ముప్పు కాదని, అటువంటి వ్యాధులు మళ్లీ సంభవించే ప్రమాదం ఉందన్నారు. అయితే, ఎప్పుడనేది కచ్చితంగా చెప్ప లేనప్పటికీ సంసిద్ధతతో మిగతా 2లో..

## బెంగాల్ టీచర్ల తొలగింపుపై జోక్యం చేసుకోండి



### రాష్ట్రపతికి రాహుల్ వినతి

న్యూఢిల్లీ(జనంసాక్షి):బెంగాల్ టీచర్ల తొలగింపు వ్యవహారంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓ లేఖ రాశారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని ఏ తప్పు చేయని టీచర్లకు న్యాయం జరిగేలా చూడాలని కోరారాయన. 2016 టీచర్ రిక్రూట్‌మెంట్‌లో భారీ మోసం జరిగిందంటూ 25 వేల నియామకాలను ఇటు కలకత్తా హైకోర్టు రద్దు చేయగా.. అటు సుప్రీం కోర్టు ఆ తీర్పును సమర్థించింది. అయితే.. నియామకాల సమయంలో జరిగిన నేరాలు ఖండించదగ్గవే అయినప్పటికీ.. ఏ తప్పు చేయనివాళ్ల ఉద్యోగాలు పోవడం తీవ్ర అన్యాయం కిందకు వస్తుందని రాహుల్ గాంధీ అంటున్నారు. ఏ తప్పు చేయకుండా చట్టపరంగా ఉద్యోగాలు పొందిన వాళ్లు సైతం నష్టపోవడం ఇక్కడ బాధాకరం. దాదాపుగా దశాబ్దంపాటుగా మిగతా 2లో..

### టీచర్ పోస్టులపై సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు..

సుప్రీంలో దీదీ సర్కార్‌కు స్వల్ప ఊరట 2లో

### అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను

## గవర్నర్ తొక్కిపెట్టలేరు

### కీలకమైనవాటికి సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచడం చట్టవిరుద్ధం

### స్టాలిన్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

చెన్నై(జనంసాక్షి):తమిళనాడులో గవర్నర్ వద్ద బిల్లుల పెండింగ్ అంశంలో డీఎంకే ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. అసెంబ్లీ ఆమోదిం చిన బిల్లులను గవర్నర్లు శాశ్వతంగా తమ వద్ద ఉంచుకోలేరని అత్యున్నత న్యాయస్థానం వెల్లడించింది. కీలక బిల్లులకు సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచడం చట్టవిరుద్ధమంటూ తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లులను ఆమోదించడంలో మిగతా 2లో..



### కంచ గచ్చిబౌలి భూముల వెనుక

## రూ.వేలకోట్ల బాగోతం

### ఈ వ్యవహారంలో భాజపా ఎంపీ హస్తం కూడా ఉంది

### తెలంగాణలో కక్షసాధింపు రాజకీయాలు నడుస్తున్నాయి

### భారాస చరిత్రలో రజతోత్సవ సభ అతి పెద్దది : కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి): ఆంధ్రా, తెలంగాణ రాజకీయాల్లో తెదేపా తర్వాత భారాస విజయవంతంగా పాతికేళ్లు పూర్తిచేసుకుంటోందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హనుమకొండలో నిర్వహించనున్న భారాస రజతోత్సవ సభకు అనుమతివ్వాలని డీజీపీని కోరామని చెప్పారు. 3 వేల ఆర్టీసీ బస్సు లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.‘‘భారాస చరిత్రలో రజతోత్సవ సభ అతి పెద్దది అవుతుంది. డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు మిగతా 2లో..


### అమల్లోకి వక్ఫ్ సవరణ చట్టం..

## కేంద్రం నోటిఫికేషన్ జారీ

వార్త 2లో

### వక్ఫ్ సవరణ చట్టం..

### సుప్రీంలో కేంద్రం కేవియట్ పిటిషన్



## మహారాష్ట్రలో కార్చిచ్చులా క్యాన్సర్ బాధితులు

### హింగోలీ జిల్లాలో 13,500 మహిళల్లో వ్యాధి అనుమానిత లక్షణాలు..!

ముంబై(జనంసాక్షి):క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు మహారాష్ట్రలో నిర్వహించిన సర్వేలో ఆందోళనకర విషయం వెలుగుచూసింది.‘సంజీవని అభియాన్’ పేరిట హింగోలీ జిల్లాలో స్థానిక యంత్రాంగం నిర్వహించిన డ్రైవ్‌లో 13,500 మంది మహిళల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు కనిపించాయి. 7000 మందిలో సర్వైకల్ క్యాన్సర్, 3,500 మంది రొమ్ము క్యాన్సర్, 2000 మందిలో నోటి క్యాన్సర్ అనుమానిత మిగతా 2లో..

## ట్రంప్ నిప్పుతో చెలగాటమాడుతున్నాడు

### భారత్‌లాంటి దేశాలతో వైరం కంటే స్నేహహస్తమే మేలు


### ఇది ఆర్థిక అణు యుద్ధం.. నిపుణుల హెచ్చరిక

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సం బంధాలను పెంచుకోవడమే మంచిదని ఆయన సూచించారు.‘‘ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. మిగతా 2లో..

## అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం

### వారు తక్షణమే దేశాన్ని వీడాలని హుకుం

### లేకుంటే రోజుకు రూ.86 వేల జరిమానా కట్టాలని హెచ్చరిక



న్యూయార్క్(జనంసాక్షి):అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ యంత్రాంగం స్వయంగా దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తోంది. తక్షణమే దేశం వీడాలని, లేదంటే చర్యలు తప్పవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ నుంచి ఆదేశాలు వెలువడుతున్నట్లు సమాచారం. ఆదేశాలు వచ్చిన తర్వాత దేశాన్ని వీడకుంటే రోజుకు రూ.86వేల జరిమానా విధించనున్నారట. జరిమానా చెల్లించకుంటే వారి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తున్న హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం.. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్ ద్వారా నమోదు చేసుకొని వెళ్లిపోవాలని సూచిస్తోంది. స్వీయ బహిష్కరణ సురక్షితమని, లేదంటే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని డీహెచ్ఎస్ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లాలిన్ మీడియాతో పేర్కొన్నారు. తుది ఆదేశాలు మిగతా 2లో..



### న్యూక్లియర్ డీల్ కుదరకపోతే

## ఇరాన్‌కు డేంజర్

### ట్రంప్ కీలక వ్యాఖ్యలు

న్యూయార్క్(జనంసాక్షి):ఇరాన్‌తో అణు ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్‌తో శనివారం ఉన్నతస్థాయి చర్చలు జరగనున్నట్లు తెలిపారు.ఇవి విఫలమైతే వారు పెద్ద ప్రమాదంలో పడతారని హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో భేటీ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు ఇరాన్‌తో శనివారం ఉన్నతస్థాయి సమావేశం జరగనుంది. అణు ఒప్పందంపై నేరుగా వారితోనే చర్చిస్తున్నాం. మిగతా 2లో..

### అమెరికా న్యాయస్థానంలో

## తహవూర్ రాణాకు ఎదురుదెబ్బ


### తనను భారత్‌కు అప్పగించొద్దంటూ వేసిన పిటిషన్ తిరస్కరణ

న్యూయార్క్(జనంసాక్షి): ముంబయి పేలుళ్ల నిందితుడు తహవూర్ రాణాకు ఎదురుదెబ్బ తగిలింది. తనను భారత్‌కు అప్పగించొద్దంటూ అమెరికా సుప్రీం కోర్టును ఆయన ఆశ్రయించిన సంగతి తెలిసిందే.తాజాగా తహవూర్ రాణా పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. దీంతో అతడిని మిగతా 2లో..



## పటేల్ భావజాలానికి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు వ్యతిరేకం: ఖర్గే

### జాతీయ నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్‌లు కుట్రపన్నుతున్నాయని వెల్లడి



న్యూఢిల్లీ(జనంసాక్షి): భాజపా- ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులపై కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ భావజాలానికి వ్యతిరేకమంటూ విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “సర్దార్ వల్లభాయ్ పటేల్ భావజాలానికి ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు వ్యతిరేకంగా ఉన్నాయి. స్వాతంత్ర్య సమరంలో ఏ మాత్రం పాలు పంచుకోని వాళ్లు.. ఇప్పుడు పటేల్ వారసులంటూ మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
09.04.2025

## దిల్‌సుఖ్‌నగర్ బాంబుపేల్లుళ్ల దోషులకు 'ఉరే సరి'

అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచారు.

## కామారెడ్డిలో కల్తీ కల్లు కలకలం..

అందిస్తున్నారు. కల్తీ కల్లు వల్ల మెడ వంకర్లు, నాలుక మొద్దు బారిందని బాధితులు, వారి కుటుంబీకులు తెలిపారు.అయితే.. కల్తీ కల్లు తాగిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా మారడంతో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి సబ్ కలెక్టర్ కిరణ్మయి బాధితులను పరామర్శించారు. అనంతరం వైద్యులను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## పటేల్ భావజాలానికి ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలు వ్యతిరేకం

ప్రకటించుకోవడం హాస్యాస్పదం. భాజపా- ఆర్‌ఎస్‌ఎస్ కలిసి జాతీయ నాయకులపై కుట్ర పన్నుతున్నాయి. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు" అని ఖర్గే ఆరోపించారు. "కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్ర్య సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ మధ్య మంచి అనుబంధం ఉండేది. ఆ నేతలిద్దరు దేశం కోసం కలిసికట్టుగా పని చేశారు. అలాంటిది.. ఆ నాయకులు ఒకరితో మరొకరు వ్యతిరేకంగా ఉండేవారని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు" అని మండిపడ్డారు. "నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్‌ఎస్‌ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని ఆరోపించారు.

## తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు

- ప్రకటించిన అబ్కారీశాఖ

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడించింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా.. 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది.తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు అబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీజీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ.. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది.

## మహారాష్ట్రలో కార్చిచ్చులా క్యాన్సర్ బాధితులు

లక్షణాలను గుర్తించినట్లు కలెక్టర్ అభినవ్ గోయల్ మీడియాతో వెల్లడించారు. మరికొందరిలో ఇతర క్యాన్సర్ లక్షణాలు కనిపించాయన్నారు.ఈ డ్రైవ్‌లో భాగంగా జిల్లాలోని 3.5 లక్షల మంది మహిళలపై సర్వే జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దీనిని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం స్క్రీనింగ్ ముగిసిందని, తర్వాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. నిపుణులు, శిక్షణ పొందిన వైద్యబృందం పర్యవేక్షణలో ఈ ప్రక్రియను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

## అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టలేరు

జాప్యం వల్ల గవర్నర్ ఆర్ఎన్ రవికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే ఈ పరిణామాల వేళ తాజా తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది."10 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాలన్న గవర్నర్ చర్య చట్టవిరుద్ధం, ఏకపక్షం. గవర్నర్ బిల్లును పునఃపరిశీలనకు వెనక్కి పంపాక.. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన తర్వాత రెండోసారి ఆ బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి సిఫార్సు చేయకూడదు. అలా చేస్తే అది చట్టవిరుద్ధం అవుతుంది. అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్లుగానే పరిగణించాలి. ఒకవేళ రాష్ట్రపతికి నివేదించదలిస్తే నెలరోజుల్లోపే గవర్నర్ దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రపతికి సిఫార్సు అవసరం లేదనకుంటే 3 నెలల్లోపు బిల్లులపై నిర్ణయం తీసుకోవాలి. అంతేగానీ శాశ్వతంగా వాటిని తమ వద్ద ఉంచుకోలేరు" అని సుప్రీం ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును పాస్ చేసి ఆమోదం కోసం పంపినప్పుడు గవర్నర్ ఆ బిల్లుకు ఆమోదముద్ర వేయడం, సమ్మతిని నిలుపుదల చేయడం, రాష్ట్రపతి పరిశీలన కోసం పంపడం, పునఃపరిశీలనకు మళ్లీ శాసనసభకు పంపడం వంటివి చేస్తారు. తర్వాత మళ్లీ సభ దానిని ఆమోదిస్తే.. గవర్నర్ సమ్మతితో నిలిపివేయలేరు. కానీ దాన్ని రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు. రాజ్యాంగానికి, ప్రభుత్వ విధానాలకు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలకు విరుద్ధంగా ఉందని భావిస్తే.. ఆవిధంగా రిజర్వ్ చేసే వీలు ఉంటుంది.శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలో ఆయన తీరు మారడం లేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఈ వ్యవహారంపై తాజాగా సుప్రీం తీర్పు వెలువరించింది. "తమిళనాడుతో పాటు రాష్ట్రాలన్నింటికి ఇది భారీ విజయం" అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ హర్షం వ్యక్తంచేశారు.

## బెంగాల్ టీచర్ల తొలగింపుపై జోక్యం చేసుకోండి

విధులు నిర్వహిస్తున్న ఈ కళంకం లేని టీచర్లను తొలగించడం.. విద్యా వ్యవస్థకు ఆటంకం కలిగించడమే అవుతుంది. అంతేకాదు.. వాళ్ల కుటుంబాలూ ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతాయి.గతంలో మీరూ ఓ టీచరే కదా. కాబట్టి.. ఈ మానవతప్పిదం కారణంగా జరుగుతున్న అన్యాయాన్ని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా. ఏ మోసానికి, తప్పునకు పాల్పడకుండా ఉద్యోగాలు సాధించిన వాళ్లను.. తిరిగి కొనసాగించేలా ప్రభుత్వాన్ని కోరతారని మీకు విజ్ఞప్తి చేస్తున్నా అని లేఖలో రాష్ట్రపతి ముర్మును రాహుల్ గాంధీ కోరారు. ఈ లేఖను తన ఎక్స్ ఖాతాలోనూ పోస్ట్ చేశారాయన.

# అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం



అందుకున్న తర్వాత కూడా దేశం వీడిపోకుంటే భారీ జరిమానా తప్పదన్నారు. సెల్ఫ్ డిపోర్టేషన్‌కు సంబంధించి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం మార్చి 31న సోషల్ మీడియాలో కీలక సమాచారాన్ని వెల్లడించింది. తమ తనిఖీల్లో పట్టుబడితే క్రమబద్ధీకరణకు ఎటువంటి అవకాశం ఉండదని, అప్పటివరకు సంపాదించుకున్న డబ్బును కూడా నష్టపోవాల్సి వస్తుందని తెలిపింది. బహిష్కరణ ఆదేశాలు అందుకున్న తర్వాత వెళ్లిపోని వారు రోజుకు 998 డాలర్ల జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సెల్ఫ్ డిపోర్ట్ యాప్‌లో నమోదు చేసుకున్న తర్వాత దేశాన్ని వీడకుంటే వెయ్యి నుంచి ఐదు వేల డాలర్ల జరిమానా ఉంటుందని తెలిపింది. భవిష్యత్తులో అమెరికాకు తిరిగి వచ్చే అవకాశాన్ని కోల్పోతారని, జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.డొనాల్డ్ ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే ఈ జరిమానాలకు సంబంధించి 1996లో తీసుకువచ్చిన చట్టాన్ని తొలిసారి అమలు చేశారు. తొమ్మిది మంది అక్రమ వలసదారులకు భారీ జరిమానా విధించినప్పటికీ.. అందులో కొందరిపై ఉపసంహరించుకున్నారు. ట్రంప్ తర్వాత అధికారం చేపట్టిన బైడెన్, జరిమానాలు విధించడాన్ని నిలిపివేశారు. ఈ తరహా ఫైన్లను కోర్టులో సవాలు చేసే అవకాశం ఉన్నప్పటికీ పెద్దగా ప్రయోజనం లేదని నిపుణుల అంచనా. అయితే, ఈ చట్టాన్ని అమలు చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం కాదని, కేవలం భయాన్ని కలిగించడమేనని బైడెన్ హయాంలో పనిచేసిన ఇమిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాన్ని చేపట్టినదగ్గరి నుంచి వలసల విషయంలో దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో జో బైడెన్ హయాంలో తాత్కాలిక నివాస అనుమతులు పొందిన వలసదారులకు ట్రంప్ షాకిచ్చారు. వారు తక్షణమే దేశం వీడాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆదేశాలు ఇచ్చింది.యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ అభివృద్ధి చేసిన సీబీపీ వన్ యాప్ ద్వారా 2023 జనవరి నుంచి 9 లక్షల మంది అమెరికాలోకి ప్రవేశించారు. ఆ యాప్‌లో నమోదు చేసుకున్నవారు అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక అనుమతితో రెండేళ్లపాటు అగ్రదేశంలో ఉండేందుకు అనుమతి ఉంటుంది. "అమెరికా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు జాతీయ భద్రత కోసం తీసుకునే చర్యల్లో భాగంగా ఈ పెరోల్‌ను రద్దు చేస్తున్నాం" అని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ తాజాగా వెల్లడించింది. సీబీపీ యాప్ ద్వారా లబ్ధి పొందిన వారికి తొలగింపు నోటీసులు అందించామని తెలిపింది. అదే యాప్ ద్వారా స్వచ్ఛందంగా స్వీయ బహిష్కరణ చేసుకోవాలని సూచించింది.అయితే ఎంతమందికి ఆ నోటీసులు వెళ్లాయో మాత్రం తెలియరాలేదు. అమెరికాను వదిలేయాల్సిన సమయం వచ్చిందని హొండురన్ దేశం నుంచి వచ్చిన కుటుంబానికి నోటీసులు అందాయని ఓ వార్తా కథనం వెల్లడించింది. ఆ కుటుంబం గత ఏడాది చివర్లో అమెరికా వచ్చింది. మిగతావారు కూడా ఈ-మెయిల్‌లో తమకు వచ్చిన నోటీసులను సోషల్ మీడియాలో షేర్ చేసి, ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## న్యూక్లియర్ డీల్ కుదరకపోతే ఇరాన్‌కు డేంజర్

బహుశా ఒక ఒప్పందం జరగవచ్చు. అది చాలా గొప్పది. ఒకవేళ ఈ దౌత్యపరమైన ఒప్పందాన్ని వాళ్లు నిరాకరిస్తే.. వారు పెద్ద ప్రమాదంలో పడిపోతారు. అక్కడ పెద్దఎత్తున బాంబు దాడులు జరుగుతాయి. వారి వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ ప్రకటనకు విరుద్ధంగా ఇరాన్ స్పందించింది. అమెరికాతో ఉన్నతస్థాయి చర్చలు ఉన్నాయని చెబుతూనే.. అవి పరోక్షంగా ఉంటాయని పేర్కొంది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఈమేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. అమెరికాతో పరోక్ష ఉన్నతస్థాయి చర్చలు శనివారం ఒమన్‌లో జరగనున్నట్లు తెలిపారు.ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్ (%×తీుఅ%)తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి ఎన్నో ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తంచేశారు. అణుఒప్పందంపై ఇరాన్‌తో చర్చలు జరిపేందుకే ప్రాధాన్యం ఇస్తానని, ఎందుకంటే తాను ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదని పేర్కొన్నారు.ట్రంప్‌తో ప్రత్యక్ష చర్చలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తిరస్కరించారు. పరోక్ష మార్గంలో చర్చలు జరిపేందుకు సిద్ధమని చెప్పారు. దీనిపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ అణుఒప్పందపై టెహ్రాన్ డీల్‌కు నిరాకరిస్తే.. బాంబు దాడులు తప్పవని హెచ్చరించారు. ఆ దేశం మునుపెన్నడూ ఎరుగనిరీతిలో ఇవి జరుగుతాయన్నారు. ఈ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ తీవ్రంగా ఖండించారు. అగ్రరాజ్యం దాడులకు తెగబడితే ఎదురుదాడులు చేసేందుకు వెనకాడమని స్పష్టం చేశారు.

## ట్రంప్ నిప్పుతో చెలగాటమాడుతున్నాడు

అందువల్ల ఆర్థికమాంద్యానికి దారితీసే అవకాశాలున్నాయి. ఆర్థికవ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం వంటివి సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు, ఆస్తుల విలువలు గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయి. ఇవి స్వల్పకాలంలో కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయి" అని వెల్లడించారు.ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. "కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన సంబంధాలు కలిగిఉండడం ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలి" అని పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. దీనిని ఎకనామిక్ న్యూక్లియర్ వింటర్‌గా అభివర్ణించారు. సాధారణంగా అణుయుద్ధం తర్వాత నెలకొనే పరిస్థితులను న్యూక్లియర్ వింటర్‌గా పేర్కొంటారు.ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయని అక్మెన్ అన్నారు. ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పు అని అభిప్రాయపడ్డారు.

## పోలవరం ముప్పు తేల్చండి

పూర్తి నిల్వ సామర్థ్యం గురించి సమావేశంలో తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. కిన్నెరసాని, ముర్రేడువాగు, ఇతర ప్రవాహాల చర్యల గురించి ప్రస్తావించారు. ఖమ్మం పట్టణం, భద్రాచలం పట్టణాలపై పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం, రామాలయం వద్ద నీటిమట్టం, మణుగూరు భారజల ప్లాంట్ వద్ద వాటర్ లెవెల్స్ అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని రాష్ట్ర అధికారులు మరోసారి అథారిటీని కోరారు. గత ఏడాది వరదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యంలో అధ్యయనం సమగ్రంగా జరగాలన్నారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేస్తే ఆ ప్రభావం తెలంగాణపై ఏ మేరకు ఉంటుందనే విషయాలపై స్పష్టత రావాలని అథారిటీని తెలంగాణ అధికారులు కోరారు.

## అమెరికా న్యాయస్థానంలో తహవూర్ రాణాకు ఎదురు దెబ్బ

భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైంది. తన అప్పగింతను అత్యవసరంగా నిలిపివేయాలంటూ ఇటీవల రాణా యూఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. భారత్‌కు పంపిస్తే అక్కడ తనను చిత్రహింసలకు గురిచేస్తారని అందులో ఆరోపించాడు. దీనిపై తాజాగా విచారణ జరగ్గా.. రాణా పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు అక్కడి న్యాయస్థానం పేర్కొంది. తహవూర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ప్రస్తుతం లాస్ ఏంజెలెస్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని తమకు అప్పగించాలంటూ కొంతకాలంగా భారత్ పోరాడుతోంది. దీన్ని సవాల్ చేస్తూ తహవూర్ రాణా పలు ఫెడరల్ కోర్టులతో పాటు శాన్‌ఫ్రాన్సిస్కోలోని యూఎస్ కోర్టును సైతం ఆశ్రయించాడు. ఆయా న్యాయస్థానాల్లో అతడికి చుక్కెదురైంది. ఈక్రమంలో గతేడాది నవంబరు 13వ తేదీన అమెరికా సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వేయగా అక్కడా నిరాశే ఎదురైంది.రాణా అప్పగింతపై ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా ట్రంప్ మాట్లాడుతూ.. "26/11 ముంబయి ఉగ్ర దాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్ కు అప్పగిస్తున్నాం. అలాగే త్వరలో మరింతమంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటాం" అని వెల్లడించారు.ఇదిలాఉండగా.. ముంబయి దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరించినట్లు చెబుతున్నారు. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. రాణా, హెడ్లీపై ఉగ్ర దాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు. 26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు.

## మళ్లీ బంగ్లాకు తిరిగొస్తా..

మహమ్మద్ యూనస్ తీవ్ర విమర్శలు చేశారు. "ఏదో ఒక కారణం వల్లే ఆ దేవుడు నన్ను ఇంకా బతికించాడు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నవారికి తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుంది. తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉంచండి. నేను త్వరలోనే బంగ్లాదేశ్‌కు తిరిగి వస్తాను" అని షేక్ హసీనా భరోసా ఇచ్చారు.

## పొంచి ఉన్న పెనుముప్పు

ఉండాలని పిలుపునిచ్చారు. డబ్ల్యూహెచ్‌వో పాండమిక్ అగ్రిమెంట్‌పై జెనీవాలో నిర్వహించిన 13వ పునఃప్రారంభ సమావేశాల్లో ప్రారంభోపన్యాసం చేసిన టెడ్రోస్.. కొవిడ్-19 మహమ్మారి వల్ల ప్రపంచం ఎదుర్కొన్న పర్యవసానాలను గుర్తుచేశారు. పరిస్థితులు చక్కబడే వరకు మరో మహమ్మారి ఎదురు చూడదన్న ఆయన.. అది ఎప్పుడైనా సంభవించవచ్చన్నారు. 20ఏళ్లు అంతకంటే ఎక్కువ లేదా రేపే జరగవచ్చని చెప్పారు. ఏదేమైనా అది కచ్చితంగా జరిగి తీరుతుందని, అందుకు సిద్ధంగా ఉండాలన్నారు..

### అమల్లోకి వక్ఫ్ సవరణ చట్టం.. కేంద్రం నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంగళవారం (ఏప్రిల్ 8) నుంచే ఈ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది.ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల నుంచి ఈ బిల్లు పాస్ అవ్వగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది. ఈ నేపథ్యంలో నేటి నుంచే అమల్లోకి తీసుకొస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.మరోవైపు కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం కేవియట్‌ను దాఖలు చేసింది. తమ అభిప్రాయం తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దని కోరింది.

### వక్ఫ్ సవరణ చట్టం.. సుప్రీంలో కేంద్రం కేవియట్ పిటిషన్

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు.. చట్ట రూపం దాల్చింది. ఏప్రిల్ 8వ తేదీ నుంచే అమల్లోకి వచ్చినట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.గత శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. మరోవైపు..సుప్రీంకోర్టులో వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. తమ వాదనలు వినాలంటూ కేంద్రం కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో 15, 16వ తేదీల్లో దేశ సర్వోన్నత న్యాయస్థానంలో జరగబోయే విచారణపై ఉత్కంఠ నెలకొంది. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ సుమారు 16 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటితో పాటు కేంద్రం వేసిన కేవియట్‌ను కలిపి విచారించాలని ధర్మాసనం నిర్ణయించింది.

# క్షణ క్షణం.. భయం..భయం..

**- వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు**

**- ట్రంప్ అనుహ్య నిర్ణయాలతో అమెరికాలో విద్యార్థులకు కొత్త టెన్షన్..?**

(జనంసాక్షి):అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటారో అర్థం కాని పరిస్థితుల్లో అమెరికా లోని విదేశీ విద్యార్థులు వణికిపోతున్నారు. ఈనేపథ్యంలో ఓ కథనం ఆందోళనకు గురిచేస్తోంది. చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడి నోటీసులు అందుకున్నా సరే.. వీసా రద్దు వంటి కఠిన శిక్ష ఎదురవుతున్నట్లు ఆ కథనం పేర్కొంది.భారత్ సహా విదేశీ విద్యార్థుల వీసాలు రద్దు అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని పలు అమెరికా కళాశాలలు పేర్కొన్నాయి. వారిలో చాలామందికి క్యాంపస్‌లలో జరుగుతోన్న పాలస్తీనా అనుకూల ఆందోళనలతో ఎలాంటి సంబంధం లేదు. అయినప్పటికీ గతంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణం చూపించి వీసాలను రద్దు చేసినట్లు ఆ మీడియా కథనం వెల్లడించింది.హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్ సహా పలు ప్రముఖ విశ్వవిద్యాలయ అధికారులు.. ఈ ఆకస్మిక వీసా రద్దుపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ఫెడరల్ ఇమిగ్రేషన్ డేటాబేస్‌ను చూసిన తర్వాత ఆ విషయం తమకు తెలిసిందన్నారు. వీసా రద్దుకు సంబంధించిన కారణాలు కూడా ప్రభుత్వం పేర్కొనడం లేదని చెప్పారు. ప్రభావిత విద్యార్థుల్లో భారతీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. ఆన్‌లైన్‌లో గాజా సంబంధిత అంశాలపై మద్దతు తెలిపినందుకు మరికొందరికి స్టూడెంట్ వీసాలు రద్దయ్యాయి.విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై అమెరికా నిఘా పెట్టినట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన నాటినుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు పోస్టులు చేశారు.. ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి ఏఐతో స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. విద్యార్థులు వారు చేసిన పోస్ట్‌లను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వాటి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయని ఆ నివేదిక పేర్కొంది.క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగశాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఈమెయిల్స్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే యాక్సియోస్ నివేదిక, తాజా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది.

## కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.వేలకోట్ల బాగోతం

- ఆంధ్రా, తెలంగాణ రాజకీయాల్లో తెదేపా తర్వాత బీఆర్ఎస్‌కే ఆఘనత దక్కుతుంది చేపడతాం. అక్టోబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుంది. ప్రతి నెలా వివిధ జిల్లాల్లో కార్యక్రమాలు చేపడతాం. జూన్, జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు రావచ్చంటున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాల ప్రభావం రాష్ట్రంలోని ఫార్మా, ఐటీ ఎగుమతులపై ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలంగాణ వృద్ధిరేటు పడిపోయింది. మద్యంపై వచ్చే ఆదాయం తప్ప మిగిలినదంతా తగ్గింది.రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు.. నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం స్థాయి వ్యక్తులపై కేసులెలా పెట్టాలా? అని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ఉద్దేశం మాకు లేదు. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్' అని మేం అనవచ్చు. రెండు జాతీయ పార్టీల జుట్టు దిల్లీ చేతుల్లోనే ఉంది. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు దిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. సీఎంగా రేవంత్ విఫలమైనందునే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటోంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.వేలకోట్ల బాగోతం ఉంది. దీనిలో భాజపా ఎంపీ హస్తం కూడా ఉంది. ఆ వివరాలు 2, 3 రోజుల్లో చెబుతా. రేవంత్.. కాంగ్రెస్, భాజపా ఉమ్మడి ముఖ్యమంత్రి. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కుచెదరలేదన్నారు.

## టీచర్ పోస్టులపై సీబీఐ దర్యాప్తు అక్కర్లేదు..

**సుప్రీంలో దీదీ సర్కార్‌కు స్వల్ప ఊరట**



న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో మమతా బెనర్జీ ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది.ఈ కేసులో సీబీఐ దర్యాప్తు నిమిత్తం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో కొన్నింటిని సుప్రీంకోర్టు తాజాగా పక్కనపెట్టింది. అదనపు పోస్టుల సృష్టిపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని స్పష్టం చేసింది."నిపుణులతో చర్చలు జరిపిన తర్వాతే బెంగాల్ విద్యాశాఖ ఈ అదనపు పోస్టులను సృష్టించింది. దీనికి గవర్నర్ నుంచి ఆమోదం లభించింది. అలాంటప్పుడు ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. అయితే, టీచర్ల నియామకాల్లో ఇతర అవకతవకలకు సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతుందని కోర్టు పేర్కొంది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. అయితే, ఖాళీలు ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని ఎంపిక చేయడంపై వివాదం రాజుకుంది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమ నియామకాలు చేపట్టారని ఆరోపణలు వచ్చాయి.దీనిపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక ప్రక్రియ చెల్లదని తీర్పు వెలువరించింది. అంతేగాక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పాత్రతో పాటు అవకతవకలపై దర్యాప్తు జరపాలని సీబీఐని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ బెంగాల్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతంలో విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. తాజాగా అదనపు ఉద్యోగాల సృష్టిపై దర్యాప్తు అవసరం లేదంటూ తీర్పు వెలువరించింది.

## 'ముద్ర'తో చిరువ్యాపారుల కల సాకారం

ఈ పథకం కింద ఇచ్చే రుణ పరిమితిని మరింత పెంచే యోచనలో ఉన్నట్లు ప్రధాని మోదీ సూచన ప్రాయంగా తెలిపారు. ముద్రా యోజన పథకాన్ని 2015 ఏప్రిల్ 8న ప్రారంభించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 46 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు రూ. 27 లక్షల కోట్లకు పైగా రుణాలు మంజూరు చేశారు. ఈ పథకం ద్వారా రుణాలు పొందిన వారిలో 68శాతం మంది మహిళలు ఉన్నారు. ఇది మహిళా సాధికారతకు ఉదాహరణగా పలువురు చెబుతుంటారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పీఎం మోదీ దేశవ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన ఒక లబ్ధిదారు తన వ్యాపార విజయ గాథను ప్రధాని మోదీతో పంచుకున్నాడు. తాను ముద్రా యోజనలో రూ. 10 లక్షల రుణం తీసుకుని, వ్యాపారాన్ని విస్తరించినట్లు తెలిపాడు. ఇదే సమయంలో అతను తన ఆదాయం గురించి చెప్పడానికి కొంత ఆలస్యం చేయడంతో.. ప్రధాని మోదీ సరదాగా 'భయపడకు, ఆదాయపు పన్నుశాఖ అధికారులు రారు' అని అన్నారు. ఈ వ్యాఖ్య లబ్ధిదారులలో నవ్వులు పూయించింది. తరువాత ఆ లబ్ధిదారు కూడా నవ్వుతూ తన ఆదాయ వివరాలు తెలియజేశాడు.

## ఉద్యోగం కోసం బ్యాంకాక్ వెళ్లారు..

# మయన్మార్‌లో చిక్కుకున్నారు..


- ఏజెంట్ మోసంతో నరకయాతన అనుభవిస్తున్న యువకులు..
- రెండు నెలల తరువాత ఫోన్ చేసి చెప్పిన బాధితులు..
- ఆందోళన చెందుతున్న కుటుంబసభ్యులు..
- స్వదేశానికి రప్పించాలి..
- ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వేడుకోలు..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి) :** ఉద్యోగం కోసం స్వదేశం వదిలి ఇతర దేశాలకు వెళ్తే ఓ ఏజెంట్ మోసం చేశాడు.. ముందుగా బ్యాంకాక్ లో ఉద్యోగం అని చెప్పగా, అది నమ్మి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు ఇక్కడి నుండి బయల్దేరి వెళ్లారు.. అయితే అక్కడి నుండి మయన్మార్ కు తీసుకెళ్లి ఏజెంట్ మోసం చేయడంతో ఆ ఇద్దరు యువకులు అక్కడే చిక్కుకొని నరకయాతన అనుభవిస్తున్నారు.. గత రెండు నెలల తర్వాత ఆ యువకులు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అసలు విషయం తెలిసింది.. తాము నరకయాదన అనుభవిస్తున్నామని ఒక ఆర్మీ రక్షణలో ఉన్నామని ఎలాగైనా తమను ఇక్కడ నుండి ఇండియాకు వచ్చేలా ప్రయత్నాలు చేయాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.. దేశం కానీ దేశంలో చిక్కుకున్న తమ కుమారులను ఎలాగైనా ఇండియాకు తీసుకొచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన అజ్మీర సమ్మయ్య, రంగక్క దంపతులకు నలుగురు సంతానం ఉండగా చిన్న కుమారుడు అజ్మీర సంతోష్(22) డిగ్రీ వరకు చదువుకున్నాడు. అదేవిధంగా మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు కు చెందిన లావుడ్యా మంగు నాయక్, కవిత దంపతులకు కూతురు, కుమారుడు సంతానం ఉండగా, కుమారుడు లావుడ్యా విజయ్ (22) డిగ్రీ వరకు చదువుకున్నాడు. డిగ్రీ వరకు చదువుకున్న అజ్మీర సంతోష్, లావుడ్యా విజయ్ ల ఇద్దరి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఇబ్బందుల్లో ఉండడంతో, ఆ ఇద్దరు యువకులు బ్రతుకుతెరువు కోసం ఓ ఏజెంట్ ద్వారా బ్యాంకాక్ వెళ్లి ఉద్యోగం చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకు పాస్ పోర్ట్ కూడా తీసుకున్నారు. అయితే అక్కడి ఏజెంట్ టికెట్లు బుక్ చేయగా నమ్మి డిసెంబర్ 8న బయల్దేరి వెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత ఈ ఇద్దరు యువకులతో పాటు మరికొంతమందిని పని ప్రదేశం పేరు చెప్పి అక్కడి నుండి మయన్మార్ కు తరలించారు. అక్కడే రెండు నెలల పాటు కఠినమైన పనులు చేయించారు. వారి దగ్గర ఉన్న ఫోన్లు, పాస్ పోర్టులు లాక్కోవడంతో వట్టి చేతులతో మిగిలారు. ఎటు వెళ్ళాలో, ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్న వీరిద్దరితో పాటు ఉన్న ఇండియాకు చెందిన మొత్తం 31 మంది యువకులు చివరికి అక్కడి ఆర్మీ చేతికి చిక్కడంతో అక్కడే ఉండిపోయారు. గత రెండు నెలలుగా ఫోన్ ద్వారా ఎలాంటి సమాచారం లేకపోవడంతో స్థానికంగా కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. కాగా గత నాలుగు రోజుల క్రితం ఇతరులకు చెందిన ఫోన్ తీసుకుని ఇంటికి ఫోన్ చేసి జరిగిన విషయం అంతా చెప్పడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆవేదనకు గురయ్యారు. ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గత నాలుగు రోజుల నుండి ఫోన్లో మాట్లాడుతూ అక్కడ జరుగుతున్న విషయాలను కుటుంబ సభ్యులకు తెలుపుతుండడంతో కొంత ఊపిరి పీల్చుకుంటున్నప్పటికీ, తాము ఇక్కడ ఉండలేమని చాలా నరకయాదన అనుభవిస్తున్నామని, ఎలాగైనా తాము ఇండియాకు వచ్చేలా ప్రయత్నాలు చేయాలని కుటుంబ సభ్యులకు తెలపడంతో ఏం చేయాలో తోచక ఇబ్బందులు పడుతున్నారు. తమ కుమారుల రాక కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఎలాగైనా స్వదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబ సభ్యులు రెండు చేతులతో మొక్కుతూ వేడుకుంటున్నారు.





అజ్మీర సంతోష్



లావుడ్య విజయ్

## పేద మధ్యతరగతి ప్రజలపై భారం వేయొద్దు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- వంటగ్యాస్ ధరల పెంపుపై నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** పేద మధ్యతరగతి ప్రజలపై భారం వేయొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ కోరారు. వంటగ్యాస్ ధరల పెంపుపై రాష్ట్రవ్యాపిత నిరసనలకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలెండర్ ధరలకు తగ్గించి ఆ ఫలితాలు అందించాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలెండర్‌పై రు.50లు పెంచడం దారుణమని అన్నారు. దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు, మహాలక్ష్మి స్కీం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని, మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని, దీనికోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు, వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని, అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతో పాటు, సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందని, కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ, రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి రు.400 కోట్ల భారం మోపుతున్నదని వివరించారు. పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 9, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు

- హైదరాబాద్ రానున్న 120 దేశాల మోడల్స్
- చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్ల ప్యాలెస్‌లో వెల్కమ్ డిన్నర్
- స్వాగత ఏర్పాట్లపై టూరిజం సెక్రటరీ స్మిత సబర్వాల్ సమీక్ష



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా, తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్ వరల్డ్ పోటీలు ఉండాలని తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మిత సబర్వాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్వాగత ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మే 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన మోడల్స్ పాల్గొంటారని, వారు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకుంటారని తెలిపారు. చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్ ఉంటుందని తెలిపారు. ఏర్పాట్ల కోసం టూరిజం, జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్లతో ప్యాలెస్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్ అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికారులకు సూచించారు. 120 మంది మోడల్స్‌తోపాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈవెంట్ ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో టూరిజం డైరెక్టర్ హనుమంతు, డైరెక్టర్ యూత్ సర్వీసెస్ డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు, సెట్విన్ ఎండి వేణుగోపాల్, టూరిజం, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## చాతకొండ ఆరో బెటాలియన్‌కు రూ.20 లక్షలు మంజూరు

- ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు



**కొత్తగూడెం, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చాతకొండలో గల 6వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్తగా ఏర్పడిన తమ బెటాలియన్ కు ప్రత్యేక నిధులు లేకపోవడం చేత అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని చెప్పారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్ మరియు గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కూలిన కాజ్ వే...నిలిచిన రాకపోకలు



**మంగపేట ఏప్రిల్ 08(జనంసాక్షి) :** సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మంగపేట మండలంలోని కొత్తూరు మోట్లగూడెంలోని గౌరారంవాగు పైనున్న కాజ్ వే పూర్తిగా కూలిపోయింది. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు నిలిచాయి. కొత్తూరు మోట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బొంబాయిగూడెం గ్రామానికి వెళ్లే గౌరారం వాగు పై నిర్మించిన కాజ్ వే పూర్తిగా కూలిపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బొంబాయిగూడెం గ్రామ ప్రజలు ఏం అవసరం వచ్చిన ఇతరత్రా గ్రామాలకు వెళ్లాలన్న ఈ కాజ్ వే ద్వారానే ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ వాగుపై ఎప్పుడు భారీ వర్షాలు కురిసిన వరదలు వచ్చిన కాజ్ వె కొట్టుకుపోవడం, వరదలతో నిండిపోవడంతో బొంబాయిగూడెం గ్రామ ప్రజలుకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోతాయని ఆవేదనను వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మా బొంబాయిగూడెం గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వతంగా ఉండిపోయే విధంగా వంతెనను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజావాణిలో 277 దరఖాస్తులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 277 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 42, విద్యుత్ శాఖకు సంబంధించి 36, రెవెన్యూ శాఖకు సంబంధించి 45, హోం శాఖకు 14, మున్సిపల్ శాఖకు 14, ఇందిరమ్మ ఇండ్ల కోసం 75 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 51 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని ఎండార్స్మెంట్స్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

## దృష్టి మరల్చడానికే హెచ్‌సీయూ ఇష్యూ

- బిఆర్ఎస్ హయాంలో 12 లక్షలకు పైగా చెట్లను నరికారు
- దాదాపు 11,422 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించారు
- ఎక్స్ వేదికగా మంత్రి శ్రీధర్ బాబు ఫైర్



**మంథని, (జనంసాక్షి) :** 2014, 2023 మధ్య కాలంలో తెలంగాణను పీడిస్తున్న నిజమైన పర్యావరణ నేరాల నుండి దృష్టిని మళ్లించడానికి బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఇష్యూ పేరుతో ఒక దృశ్యాన్ని జాగ్రత్తగా రూపొందించిందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎక్స్ వేదికగా మంగళవారం ఆరోపించారు. వారి హయాంలో 2016, 2019 మధ్య కాలంలో 12 లక్షలకు పైగా చెట్లను నరికి వేశారని, ఇప్పుడు హెచ్ సి యు కోసం గళమెత్తుతున్న గొంతులు అప్పుడు ఎక్కడ ఉన్నాయి? అని ప్రశ్నించారు. దాదాపు 11,422 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించారు - అవసరమైన మౌలిక సదుపాయాలు లేదా ప్రజా సంక్షేమం కోసం కాదు.. తరచుగా వ్యర్థ ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్ విస్తరణకు ఆజ్యం పోసేందుకు అని, అప్పుడు నిరసనలు ఎక్కడ ఉన్నాయి? అని అన్నారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాష్ట్రానికి రూ. 1 లక్ష కోట్లకు పైగా నష్టం కలిగించిన ఒక మెగా వైఫల్యం, 8,000 ఎకరాల అడవిని నాశనం చేసి, ఇప్పుడు అవినీతి, సాంకేతిక పతనానికి సంబంధించి దర్యాప్తులో ఉందన్నారు. ఇది అన్ని నిర్వచనాల ప్రకారం, ఒక పర్యావరణ మారణహోమం అని అభివర్ణించారు. అయినప్పటికీ, ఇది ఇప్పుడు విశ్వవిద్యాలయ ద్వారాల వద్ద బ్యానర్లు పట్టుకున్న కార్యకర్తల వర్గాల నుండి భయంకరమైన నిశ్శబ్దాన్ని ఎదుర్కొంది అని అన్నారు. వారి హయాంలో నియోపోలిస్ , కోకాపేట్ భూముల వేలం పర్యావరణ మండలాలను లాభాల కేంద్రాలుగా మార్చాయి.. కేవలం 26 భూముల నుండి రూ.31,000 కోట్లు సంపాదించాయి. జీవవైవిధ్యం అధికంగా ఉన్న ప్రాంతాలను విరామం లేకుండా తొలగించారు.. అయినప్పటికీ, ధర్నాలు లేవు..ఆన్‌లైన్‌లో ఆగ్రహం లేదని, ఆ నిశ్శబ్దం చాలా మాట్లాడిందన్నారు. ఈ ఆకస్మిక ఆవేశం సైతం అంతే అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.


## గిరిజనుల ఇంట్లో ఎమ్మెల్యే, కలెక్టర్ భోజనం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ధనవంతులు తినే బియ్యం ఇపుడు పేదల ఇంట్లో ఉంటున్నాయి. ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం. అంచెలంచెలుగా అన్ని వర్గాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన బానోతు మౌనిక, కిషన్ నాయక్ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భోజనం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ బానోతు మౌనిక, కిషన్ నాయక్ కుటుంబం అద్దె ఇంట్లో నివసిస్తూ ఆటో, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉగాది పండుగ రోజున ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని అన్నారు. సన్నబియ్యం లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మౌనిక. కిషన్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం కిషన్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీను, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో రెవెన్యూకు కొత్త ఊపిరి

రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి వస్తున్న భూ భారతి చట్టం రెవెన్యూ వ్యవస్థకు కొత్త ఊపిరి పోసిందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరగడంతో పాటు రెవెన్యూ సేవలు, పౌర సేవలు చేరువ అవుయన్నారు. అలాగే రెవెన్యూ ఉద్యోగులకు, నిరుద్యోగులకు భరోసా లభించిందన్నారు. గ్రామీణ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కావడం వలన రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. మంగళవారం రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కె.రామకృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ లోని ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. రెవెన్యూ ఉద్యోగులు కూడా పునరేకీకరణ కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లుగా వస్తున్న పూర్వపు వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ అధ్య..తన జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళన సభలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం కోశాధికారి వెంకట్ రెడ్డి, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, డీఆర్వో వెంకటా చారి, తదితరులు పాల్గొన్నారు.

## కోల్ మైన్స్ అధికారుల వేతన పెంపుపై 8 వారాల సమయం

- జబల్‌పూర్ హైకోర్టు ఆదేశం

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)



అధికారుల వేతన పెంపుపై బొగ్గు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీకి జబల్‌పూర్ హైకోర్టు మంగళవారం 8 వారాల సమయం ఇచ్చింది. కమిటీ ఎనిమిది వారాల్లో నివేదికను సిద్ధం చేయాలని, ఏ పార్టీ అయినా ఈ నివేదికతో విభేదిస్తే కోర్టుకు రావచ్చని కోర్టు పేర్కొంది. 2017 నవంబర్‌లో డిపిఇ జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని కోర్టు కోరినందున దీనిని పిటిషనర్లకు లభించిన పెద్ద విజయంగా అభివర్ణిస్తున్నారు. మంగళవారం ఈ కేసును ప్రధాన న్యాయమూర్తి సురేష్ కుమార్ కైట్, న్యాయమూర్తి వివేక్ జైన్ ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా, అధికారుల జీత వ్యత్యాసాన్ని తొలగించడానికి మంత్రిత్వ శాఖ ఒక కమిటీని ఏర్పాటు చేసిందని మంత్రిత్వ శాఖ, డిపిఇ మరియు సిఐఎల్ తరపు న్యాయవాదులు తెలిపారు. కమిటీ సమావేశం కూడా జరిగింది. దేశంలోని ఇతర మహారత్న కంపెనీల మాదిరిగానే బొగ్గు అధికారులకు జీతాలకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయడానికి 8 వారాల సమయం పడుతుంది. ఇరు పక్షాల సమ్మతితో కోర్టు 8 వారాల సమయం ఇచ్చింది.

జబల్పూర్ హైకోర్టు అధికారుల పిటిషన్ 1430/2023ను ఆగస్టు 29, 2023న విచారించింది. సెప్టెంబర్ 8, 2023న ఇచ్చిన నిర్ణయంలో, 11వ వేతన ఒప్పందాన్ని అమలు చేయడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ 22 జూన్ 2023న జారీ చేసిన లేఖను కోర్టు రద్దు చేసింది. 60 రోజుల్లోగా ఈ విషయాన్ని పరిష్కరించాలని డిపిఇని కోరింది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 2023 ఉద్యోగుల జీతాల చెల్లింపుపై సంక్షోభాన్ని సృష్టించింది. ఈ నిర్ణయంపై కోల్ ఇండియా లిమిటెడ్ డబుల్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. ఇంతలో జీతం చెల్లించకపోతే 3 రోజుల సమ్మె చేస్తామని యూనియన్లు ప్రకటించాయి. జబల్పూర్ హైకోర్టు డబుల్ బెంచ్ సింగిల్ బెంచ్ నిర్ణయాన్ని నిలిపివేసింది, ఇది యాజమాన్యానికి ఉపశమనం కలిగించింది. దీని తర్వాత, సీఐఎల్ నవంబర్ 2023లో సుప్రీంకోర్టుకు వెళ్లింది. నవంబర్ 2024లో విచారణ తర్వాత, సుప్రీంకోర్టు ఈ విషయాన్ని జబల్పూర్ హైకోర్టుకు విచారణకు బదిలీ చేసింది. జబల్పూర్ హైకోర్టులో మార్చి 11, 2025న జరిగిన విచారణలో, కోర్టు మంత్రిత్వ శాఖ మరియు డిపిఇ ని విచారణ తేదీని ఏప్రిల్ 7, 2025న నిర్ణయించి, అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది.

మార్చి 11న విచారణ తర్వాత, కోల్ ఇండియా,కోల్ మంత్రిత్వ శాఖ ఈ సమస్యను పరిష్కరించడానికి తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. మార్చి 17న, కోల్ ఇండియా చైర్మన్ పిటిషనర్లతో సమావేశం నిర్వహించి, జీత వ్యత్యాసాన్ని పరిష్కరించడానికి యాజమాన్యం మరియు మంత్రిత్వ శాఖ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. దీని తరువాత, మార్చి 19న, మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ బిబి పాటి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో కోల్ ఇండియా డైరెక్టర్ (ఎచ్.ఆర్), ఎం సి ఎల్ , ఎన్ సి ఎల్ డైరెక్టర్ (ఎచ్ ఆర్) మరియు డి పి ఇ అధికారి ఉన్నారు. ఈ కమిటీ సానుకూల సమావేశం మార్చి 24న జరిగింది. మంగళవారం జరిగిన విచారణలో, అధికారుల జీత వ్యత్యాసాన్ని పరిష్కరించడానికి 8 వారాల్లోగా తన నివేదికను సమర్పించాలని కోర్టు ఈ కమిటీని ఆదేశించింది.

# ఇరాన్‌తో అమెరికా చర్చలు



ఇరాన్‌ను కూడా గాజా మాదిరి నాశనం చేయాలని ఉద్దేశంతో ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజిమెన్ నెతన్యహు ఉన్నాడు. నేతన్యాహూ ను కంట్రోలు చేయాలి. అతన్ని అదుపు ఇప్పుడు ఇంతవరదా క గాజా మీద యుద్ధానికి సర్వం ఆయుధాలు సహా సహాయం అందించిన ట్రంప్ చేతిలోనే రిమోట్ ఉన్నది!ఈ విషయం ప్రపంచానికి అంతా తెలుసు.. జగమెరిగిన సత్యమే. నేతన్యాహు పప్పులు ఉడకాలేదు అదే ఉద్దేశంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నాడు. అయితే ఇక్కడ అయన పప్పులు ఉడకలేదు. ట్రంప్ ఇరాన్ న్యూ క్లియర్ వెపన్స్ వినియోగం మీద, లేదా వారి వద్ద ఈ వేపన్స్ ఉన్నాయా. అనే విషయం మీద ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నారు అని, శనివారం ఈ చర్చలు విస్తృతం గా ఉంటాయని, ట్రంప్ ప్రకటించారు. ఇప్పటికే ఈ విషయాల గురించి మాస్కో లో చైనా, రష్యా, ఇరాన్ మధ్యన చర్చలు జరుపుతున్నారు. విషయం తెలిసిన ట్రంప్ ఇరాన్ తో విషయం మీద చర్చలకు దిగి వచ్చిన పరిస్థితి ఉంది.

యుద్ధము ఆగితే తాను పదవి కోల్పోయి జైలుకు పోక తప్పదు, అందుకే తనని తాను నిరంతరం ఇన్సెక్యూరిటీ గా భావించే 'గాజా ను'సర్వ నాశనం చేసిన అనంతరం కూడా ఇరాన్ ను దెబ్బ తీయాలని భావిస్తున్న ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహు కు ట్రంప్ ఇరాన్ తో చర్చల వ్యవహారం నచ్చలేదు. అయితే బచ్చా వినరా భవిష్యత్తు లో యుద్ధం వద్దూ అనే విధంగా ట్రంప్ మాట్లాడారు. ట్రేడ్ వార్లో ఇరుక్కు పోయి, ప్రపంచ దేశాలను, చివరికి అమెరికాను సైతం ఆర్థికంగా దెబ్బ తీసే దిశన దూసుకుని పోతున్న ట్రంప్,అనవసరంగా, ఇప్పుడు న్యూక్లియర్ వెపన్స్ విషయంలో యుద్ధం విషయంలో పొరపాట్లు చేస్తే మరింత పరిస్థితి విషమిస్తుందని భావించినట్లు ఉంది. అందుకే గతంలో ఇరాన్‌ను ప్రపంచ పటం నుంచి మాయం చేసేస్తానని హెచ్చరికలు చేసిన ట్రంపు ఇప్పుడు దిగివచ్చి తానే ఇరాన్తో చర్చలు జరుపుతానని పేర్కొనడం విశేషం అయితే, ఇరాన్ మాత్రం అమెరికా చర్చలు నిజాయితీగా ఉండాలని తాము నిజానికి న్యూక్లియర్ వెపన్స్ వినియోగం విషయంలో ఎప్పటికీ సిద్ధంగా ఉండమని తమ వద్ద అసలు న్యూక్లియర్ వెపన్స్ ఉపయోగించాల్సిన అవసరం లేదని ఒకరకంగా వద్ద న్యూక్లియర్ వెపన్స్ లేవని ఇది ఇస్లామిక్ సిద్ధాంతాలకు వ్యతిరేకమైన విషయమని స్పష్టం చేస్తూనే వస్తున్నది. ట్రంప్ కూడా అదే భావిస్తున్నారు అయినప్పటికీ న్యూక్లియర్ వెపన్స్ ఉండడం సరి అయింది కాదని అది ఇరాన్‌కి మంచిది కాదని, చెబుతూనే ఉన్నాడు ఏది ఏమైనా చర్చ జరగడం ఒకరకంగా మంచి పరిణామమే అయితే ఇరాన్ అధ్యక్షుడు చెప్పినట్టు చర్చలు నిజాయితీగా ఉండాలి ప్రపంచశాంతి కోరే విధంగా ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి.

ప్రపంచమంతా ఇప్పుడు ట్రేడ్ వార్ ఫలితంగా ఆర్థికంగా భారీగా నష్టపోవడం జరిగింది. ఇది ట్రంపే ప్రారంభించాడు. ఆయనే ఆపాలి. ఇది ఇలాగే కొనసాగుతోంది ప్రపంచ దేశాలు ఆర్థిక పరిస్థితిని గట్టెక్కించడం అసాధ్యం అయిపోతుంది.అమెరికా స్టాక్ మార్కెట్లపై లక్షల కోట్ల డాలర్ల నష్టం జరిగిందని తెలిసి కూడా ఆయన టారిఫ్ విధానాలలో మార్పు రాలేదు. శనివారం ఇరాన్ తో అమెరికా విస్తృత స్థాయి చర్చలు ఫలించాలని ఆశిద్దాం. గాజాలో ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం ఆపే విధంగా, అలాగే ఉక్రెయిన్ రష్యా యుద్ధం కూడా ఆగాలని కోరుకుందాం.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

## ఆయుష్మాన్‌ను వాడుకోవాలి

70 సంవత్సరాలు దాటిన వయోధికులకు ఆయుష్మాన్ భారత్ వయో వందన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఆరోగ్య భీమా సౌకర్యం ప్రవేశపెట్టింది. ఈ పథకంలో ఎటువంటి ఆదాయ పరిమితి లేకుండా వర్తింపజేస్తామని తెలియజేసింది. ఈ భీమా పథకం కొన్ని రాష్ట్రాల్లో అమలు కాబడుతుంది. ఈ పథకం చేరిన వారికి అన్ని రకాల వైద్యం ఉచితంగా లభిస్తుంది. ప్రైవేట్ హెల్త్ కార్డులు ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సిపి ఆర్ ఎస్ కార్డ్ ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వ సిజిఎచ్ఎస్ కార్డులు ఉన్న వారు కూడా అర్హులే అని సామాజిక మాధ్యమాలు, దిన పత్రికలలో కూడా వార్తలు గా ప్రచురించినారు. ముఖ్యంగా సింగరేణిలో పని దిగి పోయిన కార్మికులు అతి తక్కువ పెన్షన్ భారంతో బతుకు బండి లాగిస్తున్నారు. భారత దేశం లో దాదాపు ఆరు కోట్ల మంది 70 సంవత్సరాలు దాటిన వారు ఉన్నారని, తెలంగాణ లో వయోధికులు 35 నుంచి 40 లక్షల వరకు ఉంటారని ఒక అంచనా. ఏప్రిల్ నెల నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ స్కీం అమలు పరుస్తూ రాజీవ్ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ వారే ఈ పథకం అమలు పరుస్తారని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలుసుకుని వయోధికులు ఇంటర్నెట్ సెంటర్స్, మీ సేవ కేంద్రాలను సంప్రదిస్తున్నారు. ఈ వయో వందన కార్డు పొందాలంటే నేషనల్ హెల్త్ ఏజెన్సీ వెబ్ సైట్ లేదా ఆయుష్మాన్ మొబైల్ ద్వారా ఈ కేవైసి ప్రక్రియ పూర్తి చేయవలసివస్తుంది. ఆధార్ కార్డ్ వివరాల ప్రకారం అప్లికేషన్ పూరించాలి. గత వారం రోజుల నుంచి వెబ్ సైట్ సందర్శిస్తే ఆయుష్మాన్ వయో వందన కార్డు డౌన్ లోడ్ కావటం లేదని కేవలం అప్రూవల్ మాత్రమే చూపించి కార్డు డౌన్ లోడ్ కాక పోవడం వలన వయోధికులు నిరుత్సాహంగా ఉన్నారు. చాలా మంది పేదలు, మధ్య తరగతి వృద్ధులు ప్రైవేట్ హాస్పిటల్ బిల్స్ భరించలేక బాధ పడుతున్నారు. అవసాన దశలో ఉన్న వయోధికులకు ఆత్మ గౌరవం తో కూడిన ఆరోగ్య రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే "ఆయుష్మాన్ వయో వందన స్కీం కు అమలు పరచడానికి ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

ఆళవందార్ వేణు మాధవ్
ఉప ప్రధాన కార్యదర్శి
సింగరేణి రిటైర్డ్
ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్
8686051752,హైదరాబాద్



ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, న్యూక్లియర్ కుటుంబాల వైపు మళ్లడం వల్ల చాలా మంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండా పోయింది.కొన్ని కుటుంబాలకు బయటి సహాయం తీసుకోవడం తప్ప వేరే మార్గం ఉండదు. చాలామంది వృద్ధులను నిర్లక్ష్యం చేయడం,దుర్వినియోగం చేయడం మరియు విడిచిపెట్టడం వంటివి చేస్తారు. నానాటికీ పెరుగుతున్న వృద్ధుల జనాభాతో, వృద్ధాశ్రమాల ప్రాముఖ్యత ఈనాటి కంటే చాలా సందర్భోచితంగా ఉంది.వృద్ధాశ్రమం, పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారు, ఇది నర్సింగ్ మరియు సహాయక జీవన సౌకర్యాలతో కూడిన నివాస సౌకర్యం వృద్ధుల కోసం రూపొందించబడింది.వారు తమ జీవన నాణ్యతను కాపాడుకోవడానికి భోజనం,హౌస్ కీపింగ్, వైద్య సంరక్షణ మరియు వినోద కార్యకలాపాల నుండి అవసరమైన సహాయం మరియు సంరక్షణను అందుకుంటారు.

**కొంతమంది పెద్దలు శాంతి మరియు సాంగత్యం కోసం ఈ గృహాలను ఎంచుకుంటారు.అందరూ వారి వయస్సు వారు ఉండటం వల్ల వారు మాట్లాడుకోవడానికి, వారి ఆలోచనలు పంచుకోవడానికి, ఒంటరి తనం పోవడానికి ఇవి ఎంతగానో దోహద పడతాయి.**

# స్వేచ్ఛగా బతకనిద్దాం..!

వృద్ధాశ్రమం యొక్క ఉద్దేశ్యం మరెక్కడా లేని వారికి మరియు వారికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ లేని వారికి సురక్షితమైన స్వర్గధామం.కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధాశ్రమం లోకి వెళుతుండగా,మరి కొంత మంది ఆర్థిక, సామాజిక లేదా ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా ఇతరులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళుతున్నారు. వృద్ధాశ్రమాలు ప్రైవేట్ యాజమాన్యం లేదా ప్రభుత్వం లేదా లాభాపేక్ష లేని సంస్థలు నిర్వహించబడతాయి. వృద్ధులకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన నివాస స్థలాన్ని అందించడం, వారి శారీరక మరియు మానసిక శ్రేయస్సును నిర్ధారించడం.స్నానం, వస్త్రధారణ మరియు మందుల నిర్వహణ వంటి రోజువారీ కార్యకలాపాలకు సహాయం చేయడం ద్వారా స్వాతంత్ర్యం, స్వయంప్రతిపత్తి భావాన్ని ప్రోత్సహించడం, దీర్ఘకాలిక అనారోగ్యాలు లేదా వైకల్యాలున్న వారికి వైద్య సంరక్షణ, నర్సిం గ్ మద్దతు అందించడానికి సామాజిక ఒంటరితనాన్ని నివారించడానికి, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిం చడానికి వినోద కార్యకలాపాలు, సామాజిక ఈవెంట్‌లు మరియు సాంగత్యాన్ని అందించడం వృద్ధులు కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు మరియు వారి ప్రయత్న రంగాలలో విజయం సాధించేలా వారికి మార్గనిర్దేశం చేయడం, ఆత్మవిశ్వాసం మరియు స్వీయ విశ్వాసం యొక్క భావాన్ని కలిగించడం, వృద్ధుల పట్ల గౌరవం మరియు గౌరవాన్ని పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడం, వారికి తగిన శ్రద్ధ మరియు కరుణతో వ్యవహరించడం,పైన పేర్కొన్న లేదా ఆమోదించిన విధంగా సీనియర్ సిటిజన్లకు అనుకూలంగా విధానాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది.వృద్ధాశ్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం వృద్ధులకు సహాయక మరియు సంరక్షణ వాతావరణాన్ని అందించడం, వారి శారీరక మానసిక శ్రేయస్సును నిర్ధారించడం. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి మొదటి మరియు ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి.పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి, అక్కడ పెద్దలను గౌరవించేవారు మరియు వారి పిల్లలు మరియు మనుమలను చూసుకునేవారు. అయినప్పటికీ,ఉమ్మడి కుటుంబాల ప్రారంభంతో, వృద్ధులు తరచుగా తమను తాము రక్షించుకోవడానికి ఒంటరిగా మిగిలి పోతారు. పిల్లలు మంచి ఉద్యోగావకాశాల కోసం దూరమవుతారు. వృద్ధులు ఒంటరిగా, నిర్లక్ష్యానికి గురవుతున్నారు. దీనికి తోడు చాలా మంది యువకులు ఉద్యోగాల కోసం, తల్లిదండ్రులను వదిలి విదేశాలకు వలస వెళ్తున్నారు. దీని ఫలితంగా వృద్ధులకు సాంగత్యం మరియు సంరక్షణ లభించే వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి.మారుతున్న జీవనశైలి, పెరిగిన జీవన కాలపు అంచనా, పెరుగుతున్న జీవన వ్యయం మరియు సమాజంలో మారుతున్న మహిళల పాత్ర వంటి వివిధ కారణాల వల్ల ఇవి బాగా ప్రాచుర్యం పొందాయి.వృద్ధాశ్రమలు సరైన పరిష్కారం కానప్పటికీ, వృద్ధులు సుఖంగా జీవించడానికి మరియు వారికి అవసరమైన సంరక్షణను పొందేందుకు అవి సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తాయి.సమాజం వృద్ధుల పట్ల శ్రద్ధ వహించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, వారు నిర్లక్ష్యం చేయబడకుండా, వెనుకబడి ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాయి.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఏజింగ్ ప్రకారం అరవై దాటిన వారిని వృద్ధులుగా గుర్తిస్తున్నప్పటికీ, నేడు దేశంలోని 140 కోట్ల జనాభాలో వృద్ధుల జనాభా 10 శాతానికి పైగా ఉన్నారు. 2036 నాటికి 15 శాతానికి అనగా సుమారు 22.7 కోట్లు పెరుగుతుందని అంచనా. 2050 నాటికి 20.8 శాతానికి అనగా సుమారు 34.7 కోట్లు రెండింతలు పెరుగుతుందని అంచనా.మనదేశం ఉమ్మడి కుటుంబ సంప్ర దాయాలు విచ్ఛిన్నమై, సంస్థాగత సంరక్షణ మౌలిక సదుపాయా లు కూడా లేని సమయంలో వృద్ధాప్య జనాభా పెరుగుదలను ఎదుర్కోవాల్సి వచ్చింది.ఈ నేపథ్యంలో వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, నిధులు కేటాయిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.హెల్ప్ ఏజ్ ఇండియా నివేదిక ప్రకారం 2026 నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య 17 కోట్లకు పైగానే పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి పట్ల ప్రభుత్వాలు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతీయ సమాజం మెరుగైన భవిష్యత్తు దిశగా ప్రయాణించాలంటే- వృద్ధులను వదిలించుకోవాలన్న ఆలోచనల్ని వీడాలి.పెద్దవయస్కుల అపార అనుభవాన్ని సమాజ హితానికి ఉపయోగించుకోవాలన్న విజ్ఞతతో వ్యవహరించాలి. వృద్ధాప్యంలో వినికిడి లోపం, కంటిశుక్లం, వక్రీభవన లోపాలు, వెన్ను, మెడనొప్పి, ఆస్టియో ఆర్థరైటిస్, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, డిప్రెషన్, దంత సమస్యలు, జీర్ణకోశం,మోకాళ్ళు, కీళ్ళ నొప్పులు, బిపి, షుగర్, డిమెన్షియా వంటివి వృద్ధులలో కనిపించే అతి సాధారణ రుగ్మతలు. కానీ ఆరోగ్యకరమైన జీవనశైలితో ఈ సమస్యలను, పరిస్థితులను నివారించవచ్చు. ధైర్యం, గట్టి సంకల్పం వున్న వారు యోగ, నడక, వ్యాయామం చేస్తూ ఉత్సాహంగానే వుంటారు. అటువంటి వాతావరణాన్ని కుటుంబ సభ్యులే కల్పించాలి. ఈ సంవత్సరం 2024 లో థీమ్ కూడా అదే. అర్థవంతమైన సామాజిక సంబంధాలే వృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అందుకే వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడంతో పాటు,కుటుంబసభ్యులు వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలి.అందుకు ప్రపంచదేశాల్లోని యువత, ఆరోగ్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఐకాస పిలుపునిచ్చింది.వృద్ధాశ్రమాలు మన సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి.మన పెద్దలకు ఓదార్పు మరియు సంరక్షణను అందిస్తాయి.యువకులు ముఖ్యంగా వీటిని గమనించాలి. కుటుంబంతో లేనప్పుడు వృద్ధులు నివసించే చోటే వృద్ధాశ్రమాల్లో వారికి ఆహారం, నివాసం మరియు వైద్య సంరక్షణ వంటి అవసరమైన సేవలను అందిస్తాయి.శిక్షణ పొందిన సిబ్బంది వృద్ధులను బాగా చూసుకునేలా చూస్తాయి. వృద్ధులు చదవడం, తోటపని మరియు సమూహ ఆటలు వంటి కార్యకలాపాలలో పాల్గొంటారు.పండుగలు, పుట్టినరోజులు మరియు ప్రత్యేక కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటారు. కొంత మంది పెద్దలు వారి పిల్లలను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళితే, మరి కొంతమంది ఇంట్లో పోరు భరించక ఆశ్రమాలకు వెళుతున్నారు.ఈ వృద్ధాశ్రమాలలో అత్యవసర వ్యవస్థలు వంటి ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. వైద్యు లు మరియు కౌన్సెలర్లు క్రమం తప్పకుండా సందర్శించడం వల్ల వృద్ధులు ఆరోగ్యంగా ఉంటారు.వృద్ధాశ్రమాలు మనకు శ్రద్ధ, కరుణ మరియు సామాజిక బాధ్యత గురించి బోధిస్తాయి. వృద్ధాశ్రమాలు భౌతిక సౌకర్యాలను అందజేస్తుండగా, చాలా మంది వృద్ధులకు తమ కుటుంబాల నుండి మానసికంగా డిస్‌కనెక్ట్ అయినట్లు భావించవచ్చు.సమాజం తరచుగా వృద్ధాశ్ర మాలను ప్రతికూలంగా గ్రహిస్తుంది,ఇది వారి ధైర్యాన్ని ప్రభావి తం చేస్తుంది.అధిక నాణ్యత గల వృద్ధాశ్రమాలు ఖరీదైన వి కుడా వున్నాయి.జనాభాలోని కొన్ని వర్గాల వారికి అందుబాటు లో ఉండవు.అన్ని వృద్ధాశ్రమాలు ఒకే విధమైన సంరక్షణను అందించవు మరియు అందించిన సేవలు చాలా మారవచ్చు. కొన్ని వృద్ధాశ్రమాలు డబ్బులు తీసుకుని వారికి సేవలు చేస్తే,మరి కొన్ని వృద్ధాశ్రమాలు ఎటువంటి డబ్బులు తీసుకోకుం డా వారి యొక్క సేవలను అందిస్తున్నాయి.సమాజం లోని ప్రతి ఒక్కరం కొన్ని పనులను చేపట్టడం ద్వారా వృద్ధులకు సహాయం చేయవచ్చు.వాకింగ్, తినడం లేదా ఇంటి పనుల వంటి రోజువారీ పనులలో వారికి సహాయం చేయండి.రెగ్యులర్ చెక్ అప్‌లను చేయించమే కాకుండా సకాలంలో మందులు అందించాలి, వారి ఆరోగ్య అవసరాలను అర్థం చేసుకో వాలి. వారు చెబుతున్న కథలు, అనుభవాలు పంచుకోనివ్వండి. కుటుంబ సమావేశాలు, ఈవెంట్‌లు లేదా చిన్న పర్యటనలలో వారిని చేర్చండి.ఎల్లప్పుడూ వారి పట్ల గౌరవం మరియు సహనం చూపండి.అవసరమైతే, వారి ఆర్థిక నిర్వహణలో వారికి సహాయం చేయండి లేదా వారికి ఆర్థికంగా మద్దతు ఇవ్వండి.సాధారణ వయస్సు సంబంధిత సమస్యలు మరియు వారికి మెరుగైన సహాయం చేయడానికి పరిష్కారాల గురించి తెలుసుకోండి.నిరాశ లేదా ఆందోళన సంకేతాలను గుర్తించండి మరియు అవసరమైతే వృత్తిపరమైన సహాయం తీసుకోండి. స్వతంత్రంగా పనులు నిర్ణయించుకోవడానికి మరియు చేయడానికి వారికి స్థలం మరియు స్వేచ్ఛను అనుమతించండి. వృద్ధుల హక్కులు, అవసరాల గురించి మీకు మరియు ఇతరులకు అవగాహన కల్పించండి. ఎంతో కష్టపడి పిల్లల్ని ప్రయోజకులను చేసి, వారిని ఒక ఇంటి వాడిని చేస్తే ఆ పిల్లలు పెద్దలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.వయస్సు పెరిగినటువంటి, వారి పని వారు కూడా చేసుకోలేనటువంటి స్థితిలో ఉన్నటువంటి పెద్దలు తాను సంపాదించినటువంటి సంపదను కాదనుకొని అందరిని వదులుకొని ఆశ్రమాల బాట పడుతున్నారు. వారిని మనం బాగా చూసుకుంటే అప్పుడే వృద్ధాశ్రమాలు తగ్గి వారు ఇంట్లోనే హాయిగా జీవిస్తారు.ఇంట్లో వారు వృద్ధులను భారంగా భావిస్తే వారు వృద్ధాశ్రమాల్లో నివసిస్తారు. కష్టపడి పెంచి పోషించినటువంటి తల్లిదండ్రులను ఇష్టంగా పోషిద్దాం.మన ఇంట్లో వున్న వృద్ధులను వారికి నచ్చినట్టు ఇష్టంగా,స్వేచ్ఛగా, బతక నిద్దాం. వారి అనుభవాలను పరిగణ లోకి తీసుకొని భవిష్యత్తు తరాలకు ఆదర్శం అవుదాం.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# "ఎంపురాన్"పై సంఘ్ పరివార్ తీవ్ర విద్వేషం

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "ఎంపురాన్"పై సంఘ్ పరివార్ తీవ్ర విద్వేష ప్రచారాన్ని కొనసాగిస్తోంది. గుజరాత్‌లో జరిగిన హత్యాకాండను చిత్రీకరించిన విషయమూ, సంఘీ శక్తులు దేశాన్ని ఎలా పట్టుకుని పాలిస్తున్నాయో చూపించిన అంశమూ వారిని తీవ్రంగా కుదిపేశాయి. ఈ తీవ్రమైన దుష్ప్రచార వాతావరణంలో, చిత్రాన్ని మళ్లీ సెన్సార్ చేయాల్సిన పరిస్థితి నిర్మాతలకు కల్పించింది. ఇది మొత్తం మలయాళ సినీ చరిత్రలోనే, బయటి ఒత్తిళ్ల వల్ల సినిమా మళ్లీ సెన్సార్ చేసిన మొదటి సందర్భం. ఇది మన ప్రజాస్వామ్య దేశంలో చోటుచేసుకుంటున్న ప్రమాదకరమైన మార్పును సూచిస్తుంది. ఎంపురాన్ దర్శకుడు శశికుమార్ పై ఐ.టి.దాడులు చేస్తున్నారు. ఈ సినిమా దర్శకుడు గతంలో తీసిన జనగణమన, కంగువా సినిమాలు రెమ్యునరేషన్ విషయంలో ఈడి ద్వారా రంధ్రాన్వేషణ చేస్తున్నారు.

**నిర్మాతలు ఇండ్లపై ఈడి రైడ్స్ కొనసాగుతున్నాయి.**

ఆరెస్సెస్ అధికార పత్రిక ఆర్గనైజర్‌లో ఈ సినిమాపై వ్యతిరేకత పెంచేవిధంగా సంపాదకీయాలురాసింది.హిందు మతంపై ఈ సినిమా ద్వారా చేస్తున్న దాడిని వ్యతిరేఖించాలని తన శ్రేణులకు పిలుపునిచ్చి వ్యతిరేఖత పెంచింది.

పురోగమన ఆలోచనలు కలిగినవారిపై, భిన్న స్వరాలపై, సంఘ్ పరివార్ చూపుతున్న అసహనమే "ఎంపురాన్"పై వచ్చిన ఆరోపణల్లో ప్రతిఫలిస్తోంది. తమపై విమర్శలు చేసే రచనలు, కళలు, రాజకీయ ప్రకటనలు బెదిరింపు చేయడంలో మతోన్మాద శక్తులు ఎన్నో పద్ధతులు అవలంబిస్తున్నాయి. రచయితల్ని, కళాకారుల్ని, ప్రజా ప్రతినిధుల్ని, మేధావుల్ని టార్గెట్ చేయడం, కేసులు పెట్టడం, కోర్టుల ద్వారా వేధించడం వంటి పద్ధతులు వినియోగిస్తూ వస్తున్నారు. తీవ్ర ఒత్తిడిలో, బాధితులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వెనక్కి తీసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఇది చాలదన్నట్లు శారీరక దాడులు, హత్యలు కూడా పాల్పడుతున్నారు.ఇలాంటి ప్రతి సంఘటన ప్రజాస్వామ్య సమాజానికి హెచ్చరికగా మనం చూడాలి.

2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత ఇలాంటి ఒత్తిళ్లు భారీగా పెరిగాయి. ఎం.ఎం. కల్బుర్గి, నరేంద్ర దభోల్కర్, గౌరి లంకేష్ వంటి రచయితలు, అలాగే ప్రజాప్రతినిధుల హత్యలు,ఈ కోవకు చెందినవి. అలాగే పికె, పద్మావత్, అన్నపూర్ణి వంటి సినిమాలపై దేశవ్యాప్తంగా జరిగిన నిరసనలు, హింసాత్మక ఘటనలు ం ఇవన్నీ ఒకే ధోరణిని సూచిస్తున్నాయి. తాజాగా స్టాండప్ కామేడియన్ కునాల్ కంరాపై శివసేన చేసిన దాడీ ఈ వరుసలోనే మరొక ఘట్టం.

సంఘ్ పరివార్ ఈ దాడులన్నింటినీ ప్రజాస్వామ్య హక్కుల కోణంలో చూపిస్తూ, వాటిని తమ హక్కులుగా సమర్థించడానికి ప్రయత్నిస్తోంది. తాము నమ్మే మత సాంప్రదాయాలను దూషించే విషయాలపై చర్యలు తీసుకుంటే అది పౌరస్వాతంత్ర్యానికే చెందుతుందని వాదిస్తున్నారు. శకుంతల బెనర్జీ అనే తత్వవేత్త చెప్పినట్లు ఇది ప్రజాస్వామ్య విలువలనే వక్రీకరించే చర్య.

సంఘ్ పరివార్ చెబుతున్న హిందూత్వ సిద్ధాంతం ప్రకారం, భారతదేశానికి సనాతన హిందూ ధర్మమే ఆధారం. దేశప్రజలంతా హిందువులే అన్న భావనతో ప్రజాస్వామ్యాన్ని పునర్నిర్మించేందుకు సంఘ్ పరివార్ ప్రయత్నిస్తోంది. ఇలాంటి నేపథ్యంలో ఎవరైనా సంఘ్ పరివార్ శక్తులను



విమర్శిస్తే, వారిని దేశద్రోహులుగా ముద్రించడమే వారి సూత్రంగా మారుతోంది.కానీ ఇది కేవలం సాంస్కృతిక మార్పు మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా (నియో-ఫాసిజం) పెరుగుదలకు కారణం నియో లిబరల్ ఆర్థిక విధానాలే. భారతదేశంలో 1990లలో నియో లిబరల్ సంస్కరణలతో పాటే మతోన్మాద శక్తులు బలపడ్డాయి. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత, మండల్ కమిషన్ వ్యతిరేకత ఉద్యమం, రామజన్మభూమి ఉద్యమం వంటి ఘటనలే ఈ శక్తులకు ఊతమిచ్చాయి.


"విజిలాన్టే సెన్సార్‌షిప్" అంటే చట్టబద్ధ అధికారాలే లేని వర్గాలు తమకు నచ్చని అభిప్రాయాలపై దాడులు చేయడం భారత సినీ రంగంలో పెరిగిపోతుంది.గతంలో ఈసినిమాలు సందర్భంగా మనకు అనుభవాలు ఉన్నాం ఖల్నాయక్ (1993), బాంబే (1995), ఫైర్ (1996), ఫనా (2006), మై నేమ్ ఈస్ ఖాన్ (2010), పికె (2014), పద్మావత్ (2018), అన్నపూర్ణి (2023) ం ఇవన్నీ ఈకోవలోనే ఈ దాడుల గురి అయ్యాయి.


ఇప్పుడు "ఎంపురాన్"పై వస్తున్న ప్రచారం అదే విధంగా సంఘ్ పరివార్ కుట్రలను సూచిస్తోంది. ఇది కేవలం సినిమా విషయంలో కాదు,కేరళ వంటి రాష్ట్రాల్లో కూడా ఈ శక్తులు తమ ఆధిపత్యాన్ని పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగం. ముఖ్యంగా ఎంపురాన్ పై పెంచిన వ్యతిరేఖత పూర్తిగా సోషల్ మీడియాకే పరిమితమైపోయింది. దీని కోసం ఎలాంటి ర్యాలీలు, నిరసనలు జరగలేదు.అయిన నిర్మాతలు బెదిరింపులు గురై మళ్ళీ సెన్సార్ చేయాల్సిన పరిస్థితి సంఘ్ పరివార్ కల్పించింది.

సోషల్ మీడియాలో కాసుకుని ఉన్న సంఘ్ పరివార్ శక్తులు హిందూత్వ విద్వేషానికి బలైతామనే భయంతో నిర్మాతలు సినిమా మళ్లీ సెన్సార్ చేయడం ఆందోళన కలిగించే విషయం. ఇది పూర్తిగా నియో-ఫాసిస్టు శైలికి చిహ్నంగా చెప్పవచ్చు. ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేయకుండా, దానిని వక్రీకరించి ఉపయోగించుకునే రాజకీయంగా చూడాలి.సంఘీ శక్తులు కూడా మీడియా బదులు సోషల్ మీడియాను ఈ విధంగా వాడుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో, పురోగమనశక్తులు అప్రమత్తంగా ఉండి, ఈ విధ్వంసకర ప్రయత్నాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.

టి.నాగరాజు
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి
ఫోన్:9490098292

## సామ్రాజ్య వాద వ్యతిరేక నేత
# చండ్ర రాజేశ్వరావు






భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామ్యవాది, తెలంగాణా సాయుధ పోరాటం యోధుడు, సామ్రాజ్య వాద వ్యతిరేక ఉద్యమకారుడు, మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరావు వర్ధంతి ఈనెల 9న ఉన్నది. చండ్ర రాజేశ్వరరావు నంద్యాల రాజకీయ సభలో శ్రీశ్రీని మొట్టమొదటి సారి మహాకవి అన్నారు, ఆ తర్వాత సాహిత్యలోకంలోనూ, సాధారణ ప్రజల్లోనూ కూడా శ్రీశ్రీకి మహాకవి అన్న బిరుదు స్థిరపడిపోయింది. అంటారు. 1969-73లలో జరిగిన వేర్పాటువాద ఉద్యమాల గురించి ఆయన రాసిన వ్యాసాలను చండ్ర రాజేశ్వరరావు వ్యాసావళి-1969-73 వేర్పాటువాద ఉద్యమాలు పుస్తకం రూపంలో తెచ్చారు. మానవతా వాది అయిన రాజేశ్వరరావు పార్టీ కార్యాలయాలలో పనిచేసే చిన్న కార్యకర్తలను సైతం ఆప్యాయంగా పలకరించేవాడు. కారుగానీ, కార్యదర్శిగాని లేకుండానే పని నిర్వహించారు. ఢిల్లీ లో వేసవిలో ఉష్ణోగ్రత భరించరానంత ఉన్నప్పటికీ కూలర్ కాని, ఎముకలు కొరికే చలి ఉన్నా హీటర్ కానీ వాడలేదు. పార్టీ క్యాంటీన్లో వాలంటీర్లతో కలిసే భోజనం చేసేవాడు. "నాకు ఆస్తిపాస్తులు లేవు. నేను ఎవరికీ ఏమీ ఇవ్వవలసిన అవసరం లేదు. ఎవరి నుంచీ ఏమీ తీసుకోలేదు" అనేవాడు. పంచె కాలిపైకి కట్టి, నెత్తికి తలగుడ్డ చుట్టి గ్రామీణ ప్రజలతో కలిసిపోవడం ఆయన నైజం. గ్రాంథిక భాష వాడడు. ఎదుటివారు తన వైఖరిని, విధానాలను విమర్శించినా చాలా ఓపికతో వినేవాడు. మహిళలు సభలకు హాజరయ్యేందుకు వీలుగా రాత్రి వేళల్లో సమావేశాలు పెట్టవద్దని సూచించేవాడు. దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగితే వెంటనే స్పందించి స్వయంగా వెళ్ళేవాడు. ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఐక్య కార్యాచరణ ముందుకు సాగాలని కోరుకునేవాడు. రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ 1994 ఏప్రిల్ 9న మరణించాడు. ఆయన స్మారకార్థం హైదరాబాదు శివార్లలోని కొండాపూర్లో ఉన్న చండ్ర రాజేశ్వరరావు ఫౌండేషన్లో కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు, చండ్ర రాజేశ్వరరావు (జూన్ 6, 1915 - ఏప్రిల్ 9, 1994) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సామ్యవాది, తెలంగాణా సాయుధ పోరాటంలో నాయకుడు. రాజేశ్వరరావు తీరాంధ్ర ప్రాంతపు సంపన్న రైతు కుటుంబంలో జన్మించాడు. 28 సంవత్సరాలకు పైగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.)కి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉండి 1992లో ఆనారోగ్య కారణాల వల్ల విరమించుకున్నాడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు దృక్పథంతో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలను, శాంతి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళినందుకు రాజేశ్వరరావును ఆర్డర్ ఆఫ్ లెనిన్' అవార్డు తో సోవియట్ యూనియన్, ఆర్డర్ ఆఫ్ డెమిట్రోవ్' అవార్డుతో బల్గేరియా, అలాగే చెకోస్లోవేకియా, మంగోలియా దేశాలు అవార్డులతో సత్కరించాయి. దేశ సమైక్యతను కాపాడడం కోసం బాబ్రీ మసీదు ను మ్యూజియంగా కాపాడాలని, రాజీ ఫార్ములా ప్రతిపాదించాడు అయన. మతోన్మాద శక్తుల కు వ్యతిరేకంగా అయన నిలబడ్డారు. ఆ శక్తులను నిలదేసారు. బడుగు బలహీనర్గాలకు కు అండగా నిలబడి పోరాడారు. భూ పోరాటాలు చేశారు. ఎందరో పేదలకు భూమి ఇప్పించారు.రాజేశ్వరరావు జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఉన్నపుడు అప్పటి ఉమ్మడి జిల్లా అదిలాబాద్ లోని నల్ల బంగారు నేలలో బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాలను పర్యటించారు. బొగ్గు గని కార్మికులతో ఏఐటీయూసీ, సిపిఐ యువజన విద్యార్థి, మహిళా సమాఖ్య ల కార్యకర్తలతో సమావేశాలు పెట్టారు. మార్గ నిర్దేశం చేసిన విషయం నాకు ఇంకా గుర్తు ఉంది. నేను ఆ కామ్రేడ్ తో అప్పుడు ఫోటో కూడా దిగాను. చండ్ర రాజేశ్వరరావు అమర్ హై.

ఎండి మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు, 9951865223,

## అంతా ఒక్కటే!

మనమంతా ఎవరు?
ఎక్కడినుంచివచ్చాము?
అంతా పరిణామం!
భౌగోళిక శీతోష్ణస్థితులు!
పంచభూతల సమ్మేళనం!
నిర్జీవం నుండి జీవం!

మన తాతలు కోతులు
తాతలు వాళ్ళతాతలు
తాతముత్తాతలు
తత్తాతల తాతలు
ఆఫ్రికాలో కోతులు
అవే హోమోసెపియన్స్!

వెన్నుపూస నిటారుగా
రెండుకాళ్లపై నిలబడటం!
చేతులతోకొమ్మలుపట్టగా
తోకకు పని తప్పింది!
వానరుడు నరుడుగా
మారిన పరిణామ దశ!

గుంపులుగా నరవానరాలు
దీనినే గుంపు దశ అన్నారు!
తల్లితోపాటు పిల్లల గుంపు!
నరుడిగా మారిన వానరం!
కులమతాలు పక్కనపెట్టు
వావివరసలే లేనితొలి దశ!

ఇదీ మనిషి పరిణామం!
కులాలుమాతాలు ఎక్కడివి?
ఆర్థిక రాజకీయాలెక్కడ?
సంస్కృతి సంస్కరణలు?
సమాజ నిర్మాణం కోసం!
అన్నీ మానవ కల్పితాలు!

ఎవ్వరూ చెప్పక్కరలేదు!
సత్యం మీకే బోధపడుతుంది
ఒకరిపై ఒకరు ఆధారపడి
బ్రతికే మానవ సంబంధాలు!
కులమత వివక్షలరాజకీయం!
రెచ్చిపోకండి!అంతాఒక్కటే!!

తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# మహాత్ములకు తొలగని ముసుగు...!!

- మహాత్ముల విగ్రహాలకు ఆదరణ కరువు
- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాలు
- వివిధ మండలాలలో దిష్టిబొమ్మల కనిపిస్తున్న వైనం
- ఈనెల 14న జరిగే జయంతి నాటికి పూర్తి అయ్యేనా...



కీర్తి కలిగిన మహాత్ముల విగ్రహాలు వికారాబాద్ జిల్లాలోని వివిధ మండలాలలో స్థాపనకు నోచుకోకుండా దిష్టిబొమ్మల్ల దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల మహాత్ముల విగ్రహాలు ప్రధాన కూడలిలో స్థాపనకు నోచుకోలేక చెట్ల కింద దర్శనమిస్తున్నాయి. దేశానికి ఎన్నో సేవలందించిన మహాత్ముల విగ్రహాలకు రాజకీయ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ యువజన సంఘం నాయకులు వారి విలువలను కాపాడడానికి కనీసం విగ్రహాల రక్షణ కోసం కవచాలను తొలగించలేని నిస్సాయ స్థితిలో ఉన్నారు. చెట్ల కింద విగ్రహాలను పెట్టి జనం చూడడం కోసం ఉన్నట్లు గొంతుకు నడుము భాగానికి తాళ్లతో కట్టి బంధించినట్లుగా మహాత్ముల విగ్రహాలు కనిపించడం ఇవ్వడం సిగ్గుచేటు... మరికొన్ని చోట్ల కొన్ని ఏళ్లుగా మహాత్ముల ముఖానికి కట్టిన ముసుగులు ఇప్పటికీ తొలగించలేదు. ఎన్నికల్లో రాజకీయ నాయకుల లబ్ధి కోసం యువకులకు విగ్రహాలను కొనుగోలు చేసి ఇచ్చినవి కొన్ని అయితే.. మహాత్ములను ఆదర్శంగా తీసుకొని

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** పల్లెల్లో వీధిలైట్ల కింద కూర్చుని విద్యను అభ్యసించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావులు ఒకరు.. అణగారిన వర్గాల కోసం ఉద్యమించి చట్టసభల్లో 50 ఏళ్లు కొనసాగి ప్రజలకు సేవలందించిన మహానీయుడు మరొకరు. ఇంతటి మహోన్నత మహానీయుల విగ్రహాలకు ఆదరణ కరువై వెలవెలబోతున్నాయి. మహాత్ములను ఆదర్శంగా తీసుకోవడానికి గ్రామ పట్టణ ప్రధాన కూడలిలో నెలకొల్పవలసిన విగ్రహాలు చెట్ల కింద దర్శనమిస్తున్నాయి. మరికొన్ని మహాత్ముల విగ్రహాలకు కొన్ని ఏళ్ల కిందట కట్టిన ముసుగు తొలగలేదు. వీటి ఆలన పాలన చూసి నాదుడే కరువయ్యాడు. వివరాల్లోకి వెళితే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక కోసం ఏప్రిల్ 14న. బాపు జగ్జీవన్ రామ్ జయంతి కోసం ఏప్రిల్ 5న భారత ప్రభుత్వం జాతీయ పండుగలుగా గుర్తించి సెలవు ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. ఒకే నెలలో ఇద్దరి మహాత్ముల జయంతి వేడుకలు జరుగుతాయి. వారు దేశానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి స్మరించుకుంటున్నాయి. ఇంతటి ఘన యువత దాతల సహకారంతో కొనుగోలు చేసినవి కొన్ని. గ్రామస్తులు యువత కలిసి చందాలను పోగుచేసి కొనుగోలు చేసి వాటిని ప్రధాన కూడలిలో స్థాపించి ప్రారంభోత్సవం చేయకుండా వదిలేశారు. విగ్రహాల స్థాపన కోసం అనేక చోట్ల పిల్లర్లకు పరిమితమైతే మరికొన్ని చోట్ల విగ్రహాలను స్థాపించి ప్రారంభోత్సవం చేయకుండా ఉంచారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు ఆర్థిక సమస్య కారణంగా విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేయకుండా అసంపూర్తిగా మిగిల్చారు. దేశానికి ఎన్నో సేవలు చేసిన మహాత్ముల విగ్రహాలు వెలవెలబోయి గ్రామాల్లో ఏదో ఒకచోట దర్శనమిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకున్న పాపానికి పోలేదు. రోజు ఏదో కార్యక్రమంతో ప్రజాప్రతినిధులు అధికారులు వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకుంటారు. కానీ మహాత్ముల విగ్రహాల స్థాపన ఒక సమస్య అని గుర్తించి వాటిని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించకపోవడం విశేషం. వికారాబాద్ రిజర్వ్ నియోజకవర్గంలో బాబు జగ్జీవన్ రామ్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు అనేకం ఉన్నాయి. ఇదే నియోజకవర్గం నుంచి దళిత బిడ్డ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈనెల 14న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆయన పుట్టినరోజును పునస్కరించుకొని నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న అన్ని మహాత్ముల విగ్రహాల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టాలని ఆశిద్దాం... విగ్రహాల స్థాపన కోసం అయ్యే ఖర్చును ఆయా శాఖల అధికారులు నిధుల మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ దిశగా అధికారులు ప్రజాప్రతినిధులు అడుగులు వేసి మహాత్ముల విగ్రహాలు స్థాపన చేసి వారి విలువలను కాపాడుతారని ఆశిద్దాం... వేచి చూద్దాం..

# కోకాపేట సర్వే నెంబర్ 100లో అక్రమ నిర్మాణాలకు కూల్చివేత



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** కోకాపేటలో అక్రమ నిర్మాణాలపై గండిపేట మండలం రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. మంగళవారం గండిపేట మండల ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కోకాపేట సర్వే నెంబర్ 100లో అక్రమ తాత్కాలిక గదుల నిర్మాణాలను రెవెన్యూ అధికారులు సమక్షంలో నేలమట్టం చేశారు. ఈ కూల్చివేతల్లో బాధితులు కామా 2026 లో అప్పటి ప్రభుత్వం 250 గజాల స్థలంను అప్పటి ఎమ్మార్వో కేటాయించారని దీనిపై సుమారు పది లక్షల రూపాయల వరకు రారి నిర్మించుకున్నామని పేదల కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పుకొనే ప్రభుత్వమే కూల్చివేయడం పట్ల మా ఆశలు అడి ఆశలు అయ్యాయని బాధితులు లబోది మన్నారు. ఇదే సర్వే నంబర్లో అనధికారకంగా నిర్మించిన మూడు అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎందుకు కూల్చివేయడం లేదని వారికో న్యాయం మాకో న్యాయమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు పక్షపాత ధోరణి వీడనాడి తమకు తగిన న్యాయం చేయాలని భాదితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణాల నుండి పల్లెలకు పాకిన బెట్టింగ్ భూతం

**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల పట్టణ గ్రామాలలో యువకులు క్రికెట్ బెట్టింగ్ల భూతం దీనికి తోడు ఈ మధ్యకాలంలో ఆన్లైన్లో పలు రకాల బెట్టింగ్స్ యాప్స్ యువతను పట్టిపీడిస్తున్నాయి ఈ బెట్టింగ్‌ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బును పొందవచ్చని ఆ భూతం మాయలో పడి యువకుల ప్రాణాలు తీసుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. విద్యావేత్తలు ఆర్థికవేత్తలు వీటి ద్వారా ఎక్కడ యువత తమ విలువైన సమయాన్ని కోల్పోవడంతో పాటు వారి ప్రాణాల మీదికి తెచ్చుకుంటారేమోనని ఆందోళన చెందుతున్నారు. యువత వీటి బారిన పడకుండా ప్రభుత్వాలు అధికారులు ప్రజాసంఘాలు యువతకు సరైన మార్గాన్ని చూపించే విధంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అవగాహన కల్పించాలని ప్రజలు వాపోతున్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- మీ బంగారు భవిష్యత్తు మీ చేతిలో ఉంది
- ఎస్ఐ. సత్య నారాయణ



**కొడంగల్, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలోని ఆంటి డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ డాక్టర్.బి.శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ.జీవి సత్యనారాయణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల నుండి యువత తమను తాము మరియు తమ కుటుంబాలను రక్షించుకోవాలని.మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు.మీ బంగారు భవిష్యత్తు మీ చేతిలో ఉందని కష్టపడి చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాస్ రెడ్డి, ఐ. క్యూ. ఎ.సి కోఆర్డినేటర్ టి.రామ్ బాబు, ప్రోగ్రాం కోర్డినేటర్ ఆర్. శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో లారీ బీభత్సం...

- కానిస్టేబుల్ మృతి ఇద్దరికి గాయాలు




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం ఓ లారీ భీభత్సం సృష్టించింది. ఈ నేపథ్యంలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందగా... ఇద్దరు గాయపడ్డారు. అందులో ఒకరి కుడి చేయి ఫ్రాక్చర్ కావడం జరిగింది. ఈ మేరకు మియాపూర్ ఎస్హెచ్ఓ వెల్లడించిన వివరాల ప్రకారం... కూకట్పల్లి వైపు నుండి మియాపూర్ వెళ్తున్న ఏపీ 15 వై 4069 నెంబర్ గల లారీ సోమవారం రాత్రి 10 గంటల 25 నిమిషాల సమయంలో మెట్రో పిల్లర్ 600 సమీపంలో వేగంగా దూసుకొచ్చి రోడ్డు పై ఉన్న ట్రాఫిక్ నియంత్రణ గొడుగును బలంగా తాకింది. దీంతో అది ఎగిరి నో ఎంట్రీ కోసం యూటర్న్ వద్ద విధులను నిర్వర్తిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లు రాజ వర్ధన్ (పిసి నెంబర్ 4838), వీకేందర్ పిసి నెంబర్(5134), హోమ్ గార్డ్ సింహాచలం(హెచ్ జి నెంబర్ 1093) లపై పడింది. దీంతో హోంగార్డ్ సింహాచలం తలకు బలమైన గాయాలు కాగా పోలీస్ కానిస్టేబుల్ రాజ వర్ధన్ కు కుడి భుజం లో బలమైన గాయమైంది. మరో కానిస్టేబుల్ సైతం స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వారిని సమీపంలోని మదీనాగూడ శ్రీకర హాస్పటల్ కి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ హోంగార్డ్ సింహాచలం మృతిచెందడం జరిగింది. 20న చికిత్స కోసం రాజ వర్ధన్ ను గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా స్వల్పంగా గాయపడిన వీకెందర్ కోలుకుంటున్నట్లు సమాచారం. కాగా సదాశివపేట పరిధి మోమిన్ పేట్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కె. శ్రీనివాస్(35) ను అదుపులోకి తీసుకొని విచారణ అనంతరం రిమాండ్ కు తరలించినట్లు మియాపూర్ పోలీసు అధికారులు వెల్లడించారు.

## కర్ణాటకలోని ఖానాపూర్‌లో రోడ్డు ప్రమాదం

- రత్నాపూర్‌కు చెందిన ఇద్దరు కార్మికుల దుర్మరణం
- ప్రాణాపయ స్థితిలో మరొకరు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందగా.. మరొకరు ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్న సంఘటన బీదర్ జిల్లా, ధన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటనా స్థలం, మృతుల కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రత్నాపూర్ గ్రామానికి చెందిన కార్మికులు (కూలీలు) ఇస్మాయిల్ (25), మున్నూరు రమేష్ (44), చాకలి బసవరాజులు ఈ నెల 6న బీదర్ జిల్లా, దన్నుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ గ్రామ శివారులో.. ద్విచక్ర వాహనాన్ని మినీ బస్సు బలంగా.."ఢీ" కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులు శనివారం తెల్లవారు సమయంలో పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై రత్నాపూర్ గ్రామానికి బయలు దేరుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో ఇస్మాయిల్ (25) ప్రమాద స్థలంలోని మృతి చెందగా, మున్నూరు రమేష్ (44) గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చాకలి బసవరాజ్ (45)కు తీవ్ర గాయాలవ్వడంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దన్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు మృతి చెందిన ఇస్మాయిల్ ను ఆదివారం అంత్యక్రియలు చేయగా, సోమవారం రమేష్ మృతదేహాన్ని అంత్యక్రియలు నిర్వహించారు. న్యాల్ కల్ మండల రత్నాపూర్ గ్రామంలో ఇద్దరు మృతి చెందడం, మరో వ్యక్తి కొన ఊపిరిలో ఉండడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

- కేసు నమోదు చేసిన పోలీసులు



**బొంరాస్‌పేట, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామంలో మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ అబ్దుల్ రావుఫ్ తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా మహంతీపూర్ వాగు నుండి రాత్రి రెండు గంటల సమయంలో ఇసుక తరలిస్తున్న మహంతీపూర్ గ్రామానికి చెందిన బందయ్య,మహేందర్,అంజి అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.


## రాజీవ్ యువ వికాస పథకానికి ప్రత్యేక కేటాయింపులు

- జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** నిరుద్యోగ నిరుపేదలకు ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు ప్రత్యేకంగా కేటాయింపులు చేశారు. ఈ పథకంలో దివ్యాంగులకు 5 శాతము, ఒంటరి మహిళలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకం కింద 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు మాత్రం 21 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారు,ఆదాయ పరిమితి ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం రూ.1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఉండాలని, ఒక్కో కుటుంబం నుంచి ఒక్కరే ఈ పథకానికి అర్హులని అన్నారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు https.tsobmms.cgg.gov.in వెబ్సైట్ నందు ఈనెల 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం ధ్రువీకరణ పత్రం, వితంతు, ఒంటరి మహిళల ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో జతపరిచి మండల పరిధిలోని ఎం పిడివో కార్యాలయంలోను, మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించాలని ఈ అవకాశాన్ని ఒంటరి మహిళలు దివ్యాంగులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## వెంకటాపూర్‌లో పట్టపగలు దొంగల బీభత్సం

- ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం నగదు ఎత్తుకెళ్లిన దుండగులు



**నంగునూరు, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో పట్టపగలు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామస్తుల కథనం ప్రకారం.వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి శ్యామల తన ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల్లో భాగంగా వ్యవసాయ క్షేత్రానికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఇంటిలో దూరారు. ఇంటి లోపల బీరువాలోని బట్టలను చిందర వందర చేసి బీరువాలోని రూ.పదిహేను వేల నగదు, రెండున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లారు. శ్యామల తిరిగి వస్తున్న అలికిడి విని దొంగలు పారిపోయారు. గ్రామస్తుల సహాయంతో రాజగోపాలపేట పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు గ్రామానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి పరిశోధన చేస్తున్నారు.

## వృద్ధాశ్రమంలో మౌలిక వసతులు కల్పించండి

- ప్రభుత్వ వృద్ధాశ్రమం, బాల రక్షాబంధన్ ను సందర్శించి కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** వృద్ధాశ్రమంలో వృద్ధులకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సూచించారు. మంగళవారం సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వృద్ధాశ్రమం, బాల రక్షాబంధన్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉండ వలసిన మౌలిక సదుపాయాల గురించి దవు డి డబ్ల్యు ఓ లలిత కుమారి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ వనజ రెడ్డి లతో కలెక్టర్ చర్చించారు. వయో వృద్ధులకు అవసర మైన సదుపాయాలు సమకూర్చాలని, ఆశ్రమానికి అవసరమైన కిచెన్ రూమ్, వాష్ ఏరియా, నడవడానికి వాకింగ్ ఏరియాను కూడా స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం బాలరక్ష భవన్ ను సందర్శించి ప్రతి రూమును కూడా పరిశీలించారు. తదనంతరం రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేయనున్న జనరిక్ మెడికల్ షాప్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది ఐకెపి మహిళల యొక్క పెట్రోల్ బంక్ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి , రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ వనజా రెడ్డి, డిఈ దీపక్, డీసీపీవో రత్నం, ఎఫ్ ఆర్ వో సతీష్, వెంకటేష్, మేనేజర్ సుగుణమ, ప్రసాద్ పాల్గొన్నారు.

# వాగుల్లోనే వెంచర్లు...!

- దర్జాగా పాటు కాలువలు పానాదులు కబ్జా
- బరితెగిస్తున్న వెంచర్ నిర్వాహకులు
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులు..



**షాద్‌నగర్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** ప్రభుత్వ వాగుల్లో పాటు కాలువల్లో పానాధులలో ఏకంగా దర్జాగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు వెంచర్ నిర్వాహకులు వాగులను పాటు కాలువలను మింగేస్తున్నారు ఇంత జరుగుతున్న ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని ఫరూఖ్ నగర్ మండలంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా లెక్కలేని వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి ఏకంగా దర్జాగా ప్రభుత్వ వాగులలో పాటు కాలువలలో పానాధులలో వెంచర్ నిర్వాహకులు వెంచర్లు ఏర్పాటు చేసి కబ్జాకు పాల్పడుతున్న ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి ఇది ఇలా ఉంటే జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న కొందరు వెంచర్ నిర్వాహకులు వాగులను పాటుకాలువలను టార్గెట్ చేసి కబ్జాకు ప్రయత్నిస్తున్నారు అన్న చర్చ జోరుగా కొనసాగుతుంది నిరంతరం నిరంతరం నీటిపై చర్యలు తీసుకోవాల్సిన ఇరిగేషన్ రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే వాగులు పాటుకాలువలు కబ్జాకు గురవుతున్నాయనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి వర్షాకాల సమయంలో పెద్ద ఎత్తున వర్షాలు పడినప్పుడు భారీ ఎత్తున పైనుండి వాగులు పొంగి పొర్లినప్పుడు ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందనేది మరో సమస్య కానీ వెంచర్ నిర్వాహకులు మాత్రం ఇవి ఏవి పట్టించుకోకుండా తమ లాభార్జనే ధ్యేయంగా వెంచర్లను వాగులలో పాట కాలువల్లో ఏర్పాటు చేస్తున్నారని దీనిపై అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
09 ఏప్రిల్ 2025

## యాసంగిలో ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

● జిల్లా అదుపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** 2024 - 25 యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు రబీ యాక్షన్ ప్లాన్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజ కొనుగోలు చేయాలని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను ఏప్రిల్ మూడో వారంలో ప్రారంభించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు.రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్‌లో నమోదు చేయాలని, అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులు, పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంలో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావుగా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

**మల్దకల్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు అన్నారు.మంగళవారం బిజెపి కార్యకర్తలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయడం లేదన్నారు.సన్న బియ్యం ఇస్తున్నామని సంకలు కొట్టుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం ఇచ్చే 5 కేజీల సన్న బియ్యం గురించి చెప్పకుండా దొంగ డ్రామాలు ఆడుతుందాన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పేదలకు ఇండ్లు ఇస్తూవాటికి ఇందిరమ్మ ఇండ్లని పేరు పెట్టడం దారుణమన్నారు. ప్రతి రేషన్ షాప్ దగ్గర ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను అధికారికంగా పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులని గెలిపించి,దొంగ కాంగ్రెస్ ప్రభుత్వానికి మన సత్తా ఏంటో చూపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, జిల్లా కౌన్సిలర్ మెంబర్ రెడ్డప్ప సీనియర్ నాయకులు దామ నాగరాజు, వెంకటేశ, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, కాజా, గోకారి లోకరాజు, నాగరాజు, సాయినాథ్ రెడ్డి,ప్రసాద్ బలరాం తిరుమల్, రంగ స్వామి, ఈరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పెబ్బేరు మత్స్య కళాశాలలో అలంకరణ చేపల ఉత్పత్తి

● మార్కెటింగ్‌పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం



**పెబ్బేరు, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** అలంకరణ చేపల ఉత్పత్తి , మార్కెటింగ్" పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ఏప్రిల్ 8 నుండి 10 వరకు పెబ్బేరు మత్స్య కళాశాలలో . మంగళవారం ప్రారంబించారు.ఈ కార్యక్రమం మత్స్య రైతులు, విద్యార్థులు మరియు యువ పారిశ్రామికవేత్తలకు అలంకరణ చేపల సంస్కరణపై శాస్త్రీయ అవగాహనతోపాటు మార్కెటింగ్ వ్యూహాలపై జ్ఞానం మరియు అనుభవం కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే కార్యక్రమం సందర్భంగా, ఐసీఏఆర్, ఎన్ఎంఆర్ఐ ఆర్థిక సహకారంతో మత్స్య కళాశాలలోని మత్స్య ప్రాసెసింగ్ సాంకేతిక విభాగంలో ఏర్పాటు చేసిన చిన్న స్థాయి ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ డి. నాగలక్ష్మి అసోసియేట్ డీన్, మత్స్య కళాశాల, పెబ్బేరు అధ్యక్షత వహించారు. తన అధ్యక్ష ప్రసంగంలో ఆమె అలంకారిక చేపల పై పెరుగుతున్న డిమాండ్ మరియు గ్రామీణ రైతులు, యువ పారిశ్రామికవేత్తలు దీనివల్ల లాభం పొందే అవకాశాల గురించి వివరించారు. కళాశాల శిక్షణా కార్యక్రమాలు, ప్రయోగశాల సేవలు మరియు నిపుణుల సలహాల ద్వారా అలంకారిక చేపల పెంపకాన్ని ప్రోత్సహించడంలో తమ కళాశాల తగిన మద్దతు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఐసిఏఆర్- నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. బి. బార్బుద్దే ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో ఆయన అలంకారిక చేపల పరిశ్రమలో పెరుగుతున్న అవకాశాలను ప్రస్తావిస్తూ, ఇది చిన్న స్థాయి మత్స్యకారులు, మహిళలు మరియు యువత కోసం ఆదాయ వనరుగా ఉపయోగపడతుందని పేర్కొన్నారు. ఈ వ్యవసాయం తక్కువ పెట్టుబడి, తక్కువ స్థలం మరియు ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానం అవసరమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బసవరెడ్డి, ప్రిన్సిపల్ సైంటిస్ట్, , హైదరాబాద్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఆయన అలంకారిక చేపల సాగు ప్రాధాన్యతను వివరించారు. అలాగే, పాల్గొన్న రైతులు మరియు యువత చిన్న స్థాయిలో చేపల వ్యాపారాన్ని ప్రారంభించి, కళాశాల శాస్త్రవేత్తల సాంకేతిక మార్గదర్శకతతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి డాక్టర్ భానుప్రకాశ్, డాక్టర్ ముట్టప్ప ఖవి ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. మత్స్య శాస్త్ర కళాశాల యొక్క బోధనా, బోధనేతర సిబ్బంది, 50 మంది మత్స్య రైతులు మరియు నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ మూడు రోజుల శిక్షణలో అలంకారిక చేపల జాతుల గుర్తింపు, వారి సంభందిత సంస్కరణా పద్ధతులు, ఆక్వేరియం ట్యాంకుల అమరిక మరియు నిర్వహణ, ఆహార మరియు ఆరోగ్య నిర్వహణ, మార్కెటింగ్ చానళ్ల గురించి శిక్షణ ఇవ్వబడింది. నిపుణులచే ప్రత్యక్ష ప్రదర్శనలు కూడా నిర్వహించబడి, పాల్గొన్నవారు అనుభవం పొందేలా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో పక్క ప్రాంతాల నుంచి వచ్చిన మత్స్యకారులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు జలవృత్తిపై ఆసక్తి ఉన్న యువత చురుకుగా పాల్గొన్నారు.

## నేడు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ



**బిజినేపల్లి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 9న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు బుధవారం రాష్ట్ర శాసన మండలి చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు నిర్వహకులు బీసీ సంఘం నాయకుడు గంగనమోని కిరణ్, దళిత బహుజన రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజుగౌడ్‌లు మంగళవారం తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి దాదాపు 10 వేల మంది తరలి వస్తారని అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి వచ్చే ప్రముఖులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుం డా వాహనాల పార్కింగ్, తాగునీటి వసతి, ప్రధమ చికిత్స కేంద్రం, భోజనాల వసతి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అధిక సంఖ్య పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నాగనూల్ కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు న్యాయం చేయాలి

● ఎబివిపి జిల్లా కన్వర్ శివ శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు డిమాండ్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగనూల్ కస్తూర్బా గాంధీ హాస్టల్లో ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని, చేతులు కోసుకొని విద్యార్థి ఆత్మహత్యా యత్నానికి పాలు పడిందనే విషయాన్ని తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా ఏబీవీపీ నాయకులు హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ శివశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు మాట్లాడుతూ 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎంతో ఇబ్బందులకు గురి చేసి అక్కడ ఉన్న టీచర్ విద్యార్థులను బ్లాక్ మెయిల్స్, ఎండకు కూర్చోబెట్టడం, ఇలాంటి అనేక సమస్యలతో విద్యార్థులని భయంధోలనకి గురిచేసిందని అన్నారు. విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక అధికారులకు చెప్పుకోలేక ఆత్మేమహత్యాయత్నం చేసుకునేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. ఈ విషయాన్ని వెంటనే పై అధికారులు పట్టించుకొని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ సంఘటనకు సంబంధించిన బాధ్యులపై డిఈఓ చర్యలు తీసుకోకపోతే ఏబీవీపీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్, నగర సంయుక్త కార్యదర్శి మల్లేష్, మహేష్, శ్రీకాంత్ ఏబీవీపీ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వ్యక్తిని హత్య చేసిన నిందితులు అరెస్టు

**మొగుడంపల్లి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** హత్య చేసిన ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొగుడంపల్లి మండలము ధనసిరి గ్రామానికి చెందిన అబ్బాస్ అలీని అదే గ్రామానికి చెందిన మహతాబ్ బిస్తీ, ఖలీల్ షా ఇద్దరు కలిసి ఫామ్ హౌస్ లో క్రూరంగా కత్తులతో పొడిచి చంపారని ఆయన తెలిపారు. హత్య చేసిన అనంతరం వారు పారిపోతూ మార్గమధ్యలో అదే గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తిని ఎయిర్ పిస్టల్ కత్తులతో బెదిరించి హొండా షైన్ మోటార్ సైకిల్ ను లాక్కొని పరారయ్యారన్నారు. ఈనెల 6న హత్య జరగగా 8న నిందితులను పుకాట్ నగర్ జహీరాబాద్ ప్రాంతంలో తమ సిబ్బంది వల పన్ని పట్టుకున్నారని తెలిపారు. నేరస్తులను విచారించి రిమాండ్ కు తరలించామన్నారు.నేరస్తుని తల్లికి అనవసరంగా ఫోన్ చేసి విసిగిస్తుండడంతో ఆమె తన కుమారుడైన మహతాబ్ కు చెప్పడంతో ఆయన పలుమార్లు మందలించినప్పటికీ వీరు మారకపోవడంతో ఈ హత్య చేసినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితుల నుండి రెండు ద్విచక్ర వాహనాలు ఎయిర్ గన్ కత్తులు సెల్ఫోన్ స్వాధీనపరచుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు జహీరాబాద్ పట్టణ వలయా అధికారి ఎస్.శివలింగం,చిరాక్ పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు, సిబ్బంది ఆనంద్ లతోపాటు మునిపల్లి చెందిన ఒక హొంగార్డు కూడా కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. తక్కువ సమయంలో ఈ కేసును చేదించి నిందితులను పట్టుకోవడంలో కీలకపాత్ర వహించిన సిబ్బందిని ఆయన అభినందించారు.



## అర్ధరాత్రి మహిళ మెడలో బంగారు నగలు చోరీ

**రేవల్లి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని చెంద్రాయుని గడ్డ కు చెందిన సౌడమోని సుజాత భర్త బలరాం వయసు:30 సంవత్సరాలు, కులం తెలుగు వృత్తి కూలి పని, తన భర్తతోపాటు తన ఇంటి ముందు రాత్రి సమయంలో పడుకొని ఉండగా, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన మెడ నుంచి నల్లపూసల దండకు ఉన్న 24 బంగారు పలకలు, బంగారు పుస్తె దొంగిలించినారు. బాధితురాలు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## విద్యార్థుల్లో విజ్ఞాన అభివృద్ధికై వైజ్ఞానిక ప్రదర్శనలు



**బిజినేపల్లి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** పాఠశాల్లో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞాన అభివృద్ధి, సృజనాత్మకత పెంపొందుత ఉందని ఎంఈవో రఘునాథ్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని గురు రాఘవేంద్ర స్కూల్లో కరికులం వార్షన్ కార్యక్రమంలో భాగంగా మం గళవారం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ మోడల్స్, చార్టులు, ప్రయోగాలు, నమూనాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఇలాంటి ప్రదర్శనలు విరివిగా ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆలోచన, తెలుసుకోవాలన్న కుతుహలం, నైపుణ్యం పెరిగి నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేస్తారని ఎంఈవో అన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ ం అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ పద్మజ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న జమ్ములమ్మ ఆలయం



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ భక్తుల ఇలవేల్పు జమ్మిచేడు శ్రీజమ్ములమ్మ,పరశురామ స్వామి దర్శించుకొనుటకు మంగళవారం మహారాష్ట్ర కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు సమర్పించి దాసంగాలు పెట్టారు.

## అన్నదాతల ఆదాయాభివృద్ధి కోసం వ్యవసాయ పరిశోధనలు సాగాలి

● జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




**బిజినేపల్లి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** అన్నదాతల ఆదాయ అభివృద్ధికై శాస్త్రవేత్తలు వ్యవసాయ పరిశోధనలు సాగించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రొఫెసర్ జయశంకర్ దక్షిణ తెలంగాణ వ్యవసాయ పరిశోధన ప్రాంతీయ కేంద్రంలోని ఆడిటోరియంలో మంగళవారం దక్షిణ తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే కాలంలో వచ్చే వాతావరణ మార్పులకు అనుగుణంగా పరిశోధనలు, పరిశోధన ఫలితాల విస్తరణ, వ్యవసాయ అభివృద్ధి ప్రణాళికల అమలు రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఉండాలని సూచించారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం చేపడుతున్న వివిధ వినూతన కార్యక్రమాలను గుర్తు చేస్తూ వ్యవసాయ విశ్వ విద్యాలయం అధికారులను అభినం దించారు. ఈ ప్రాంత వాతావరణ పరిస్థితులకు అనువైన నూతన వంగడాలను, తక్కువ నీటి వినియోగం, తక్కువ కాల పరిమితి. తెగుళ్ల తట్టుకొని' అధిక దిగుబడినిచ్చే రకాలను అభివృద్ధి చేసి రైతులకు అందివ్వాలని వ్యవసాయ శాస్త్రవేత్తలను కోరారు. రైతులు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయాని లాభసాటిగా మార్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం. యాకాద్రి, ఏడీఆర్ డాక్టర్ సుధాకర్, జేడీఏ సుచరిత, ఉమ్మడి జిల్లాలోని జిల్లా వ్యవసాయశాఖ అదికారులు, శాస్త్రవేత్తలు ఉన్నారు.

## అక్రమాల అడ్డ..గద్వాల గడ్డ



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** మునుపెన్నడు లేని విధంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతుండడంతో అక్రమాల గడ్డ గద్వాలగడ్డ అని జిల్లా కేంద్రంలోని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష, వామపక్ష నాయకులు కోడైకొస్తున్న రోజురోజుకు అక్రమాలు పెరుగుతూన్నాయని సర్వత్ర విమర్శలు ఉన్నాయి. గత మూడు నాలుగు నెలల నుండి కొత్తబావి ఆక్రమణకు గురైందని ఎన్నోసార్లు మున్సిపల్ కమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులకు ప్రతిపక్ష నాయకులకు ప్రజా సంఘాల నాయకులు వారి దృష్టికి తీసుకుపోయిన నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పాత హౌసింగ్ బోర్డ్ లోని 17వ వార్డులో ప్రభుత్వ భూమి నీ స్థానిక రాజకీయ నాయకుల ప్రమేయంతో గుడిసె వేసి దానిని రిజిస్టర్ చేసిన ఘనత గద్వాల్ కే దక్కుతుందని, రిజిస్ట్రేషన్ ను రద్దు చేయించాలని, ప్రభుత్వ స్థలాలు, రాజులనాటి బావులను బకాసురుల్లాగా మింగుతున్న స్థానిక రాజకీయం నాయకులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని, రోజురోజుకు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుంద ని, గద్వాల మున్సిపాలిటి లోని 10 శాతం ల్యాండ్ ని ప్రభుత్వం గుర్తించి అన్యాక్రాంతం కాకుండా బోర్డులను ఏర్పాటు చేయాలని మంగళవారము జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కె. మోహన్ రావు, మాల శ్రీనివాసులు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వీటిపై ప్రభుత్వ అధికారులు, స్థానిక రాజకీయ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# రాజన్న ఆలయ విస్తరణకు ముందడుగు

**ఉన్నత అధికారులతో హైదరాబాద్ లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం**

**హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**

**జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభం**

**15న తుది ప్రణాళిక తయారీకి వేములవాడ రానున్న ఉన్నతాధికారులు.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనంసాక్షి)**

రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారము హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించినారు. ఇట్టి పనులు చేపట్టకు రోడ్లు భవనాల శాఖ మరియు దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనదని తెలిపారు.ఈ నెల 15 న కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయనున్నారు.క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయంలో మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్లేందుకు సిద్ధమవుతారు.ఈ నెల 20 లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈ నెల 21న టెండరు ప్రక్రియ చేపట్టుటకు రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**రాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**

రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయములో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్నపూజాలు, కోడె మొక్కుబడి మొదలగునవి జరిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు.జూన్ 10 లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద భక్తుల సౌకర్యార్థము క్యూలైన్లు ఏర్పాటు మరియు వేద పాఠశాల ముందు స్థలములో శృంగేరీ శంకర మటం ఖాళీ స్థలములో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణము మొదలనునవి నిర్వహిం చుటకు వీలుగా తగు ఏర్పాట్లు చేయుటకు ఆలయ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశములో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్,స్థపతి దుర్గాప్రసాద్,ఆలయ ఈవో కే వినోద్ రెడ్డి, టి రాజేష్, రఘునందన్, అర్చకులుశరత్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

# బూడిదకు బదులు ఇసుక

## జిడికె 2వ ఇంక్లైన్ స్టవింగ్ లో నింపేందుకు నిర్ణయం

**గోదావరిఖని, జనంసాక్షి:**



సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2/2ఏ ఇంక్లైన్ లలో గుళాయిలలో బొగ్గు తీసిన తర్వాత గతంలో బూడిద ను నింపిన యాజమాన్యం, బూడిద సరఫరా లో అంతరాయం ఏర్పడిన సందర్భంగా యాజమాన్యం ఇసుక ను నింపేందుకు నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా మంగళవారం నుంచి జనగామ గ్రామ శివారులో ఉన్న గోదావరి నది లో నుండి ఇసుకను లారీల ద్వారా రవాణా చేయుటకు యాజమాన్యం ప్రారంభం చేసింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, పిట్ సెక్రటరీ లు పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న లు కొబ్బరి కాయలు కొట్టి ఇసుక స్టవింగ్ యార్డ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ యాజమాన్యం గనుల్లో ఇసుక ను నింపేందుకు తొందరగా నిర్ణయం తీసుకున్నందుకు ఏఐటియుసి యూనియన్ పక్షాన ఆర్జీ వన్ జి.ఎం లలిత్ కుమార్ , వన్ గ్రూప్ ఏజెంట్ ఎల్ రమేశ్ మరియు ఇతర అధికారులకు అభినందనలు తెలపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సర్వే ఆఫీసర్ వెంకట్రావు, వర్క్స్ మెన్ ఇన్స్పెక్టర్ పి.రవి తో పాటు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలు.. యువకుల అరెస్ట్

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 8(జనంసాక్షి) :**



గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయిని కొనుగొలు. సెయించిన మైనర్ బాలుడితో సహ మరో ఆరుగురుని హన్మకొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 180గ్రాముల గంజాయితో పాటు ఒక సెలఫోన్, రెండు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఈ కేసులో ప్రధాన నిందితులు భూపాల్ పల్లి జిల్లాకు చెందిన మోతే మణికంఠ(25), కోటగిరి రోహిత్(25)లు సులభంగా డబ్బు సంపాదించానికున్నారు. ఇందుకోసం నిందితులు ద్విచక్ర వాహనంపై ఒడిషా రాష్ట్రం కల్మీల గ్రామానికి వెళ్ళి అక్కడ నాగరాజు అనే వ్యక్తి వద్ద నిందితులు ఆర కిలో గంజాయి కొనుగోలు చేసారు. కోనుగొలు చేసిన గంజయిలో రోహిత్ కొంత మొత్తాన్ని తీసుకున్నాడు. మిగితా గంజయిని మరో నిందితుడు మోతే మణికంఠ నిన్నటి రోజున తన వద్ద వున్న గంజాయిని విక్రయించేందుకు హనుమకొండకు రావడంతో పోలీసులకు అందిన సమచారం మేరకు మోతే మణికంఠను హన్మకొండ పోలీసులు అదుపులో తీసుకొని బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితుడిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం గంజాయి విక్రయించిన మరో నిందితుడు రోహిత్‌తో పాటు గంజాయిని కొనుగోలు చేసిన మైనర్ బాలుడితో పాటు మేకల అవినాష్, శనిగరపు అభిలాష్, కాంతాల రాజిరెడ్డి, ఓదెల అరుణ్‌లను అరెస్టు చేయగా, మరో ఇద్దరు నిందితులు ఒడిషా చెందిన నాగరాజుతో పాటు, వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన తాళ్ళపెల్లి చిన్ను ప్రస్తుతం పరారీలో వున్నారు. నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఎస్.ఐ పరుశురాములు, ఆడ్మిన్ ఆశోక్‌కుమార్, కానిస్టెబుల్ అనిల్,సతీష్,కిరణ్‌లను ఏసిపి అభినందించారు.

# రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు

**పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**మంగపేట ఏప్రిల్ 08(జనంసాక్షి)**



: అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింహసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయం లో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తోట రవీందర్, మండల వ్యవసాయశాఖ అధికారి చేరాలు, ఎంపీడీవో బద్రు నాయక్, ఎంపీఓ మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఏసుపాదం, వ్యవసాయ శాఖ ఏఈఓ లు ఆక మహేష్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి

**షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

**షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్**

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 8 (జనంసాక్షి)**




: షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టి పరిహారం అందించాలని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో గల మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సంచాలకులు డా? జి. సునీల్ బాబు, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ, మంచిర్యాల, పెద్దపల్లి డి.సి.పి.లు ఎ. భాస్కర్, పి.కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ , ఎస్.సి., ఎస్.టి. కేసులలో 60 రోజుల లోగా చార్జ్ షీట్ నమోదు చేయాలని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును అర్హత గల వారికి త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల వారికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం విషయంలో జిల్లాలో 2022 వరకు పరిహారం అందించడం జరిగిందని, తదుపరి బడ్జెట్ కొరకు ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి.ల అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడంలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను 35 లక్షల రూపాయలు మంజూరు కాగా 14 కులాంతర వివాహ జంటలకు అందించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద జిల్లాలో 13 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 5 మంది అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వీరిలో ముగ్గురు విద్యార్థులకు నిధులు విడుదల చేయడం జరిగిందని, మిగిలిన ఇద్దరు విద్యార్థులు సంబంధిత పత్రాలను ఆన్లైన్లో సమర్పించిన తరువాత నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ జిల్లాలోని హత్య, అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు శాఖ పరిధిలో సమగ్రంగా విచారించి

చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. కోర్టు లేనందున అట్టి కోర్టు ఏర్పాటుకై పరిశీలించాలని జాతీయ కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళగా కమీషన్ సభ్యులు స్పందిస్తూ కోర్టు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం అట్రాసిటీ కేసులకు సంబంధించి డివిజన్ల వారిగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రాజస్వ మండల అధికారులు, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి ఎ.సి.పి.లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణంలో గోడకూలి మహిళా కూలి మృతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 8 (జనంసాక్షి)**



భవన నిర్మాణంలో గోడ కూలి మహిళా కూలి మృతిచెందినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన మల్లెవేని సుగుణమ్మ (50) రోజువారీ కూలీ పని కోసం లేబర్ మార్కెట్‌కు వెళుతుంది. రోజువారి మాదిరిగా మంగళవారం ఆమె భవన నిర్మాణ కార్మికురాలిగా పని కోసం మండలంలోని స్వాములవారి లింగోటంకు వెళ్ళింది. భవనం యొక్క మొదటి అంతస్తుకు ఇసుకను తీసుకువెళు తుండగా, ఆమె పరంజా కూలిపోవడంతో మెట్ల నుండి పడిపోయింది. గోడ కూడా ఆమెపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ ఉన్నవారు వెంటనే ఆమెను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె మరణించినట్లు ధృవీకరించారు. ఈ సమాచారాన్ని ఆసుపత్రిలో ఉన్నవారు ఫోన్ ద్వారా ఆమె కుమారుడికి తెలియజేశారు. ఫోర్‌మెన్ బోయ నరసింహ ,ఇంటి యజమాని ఉప్పు వెంకటేష్ సరైన భద్రతా జాగ్రత్తలు తీసుకోలేదని , నిర్మాణ స్థలంలో తగిన సౌకర్యాలు కల్పించలేదని, దీని వల్ల సుగుణమ్మ మరణించినట్లు అతని కుమారుడు మల్లేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025కి స్వాగతం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనంసాక్షి)**



: మంగళవారం రోజు కరీంనగర్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ... కీ ఫైనాన్సియల్ పార్టిక్యూలర్స్ ని ప్రవేశపెట్టడం జరిగింది. మొత్తం వ్యాపారం రూ.6500 కోట్ల నుండి రూ.7300 కోట్లకు పెరిగిందని రూ.800 కోట్ల వృద్ధి (12.40%), డిపాజిట్లు 12.60% వృద్ధితో రూ.2530 కోట్ల నుంచి రూ.2850 కోట్లకు పెరిగాయని తెలిపారు. రుణాలు 12.20% వృద్ధితో రూ.3972కోట్ల నుంచి రూ.4458 కోట్లకు పెరిగాయని, షేర్ క్యాపిటల్ ఫారమ్ రూ.188.68 కోట్లకు 216.12 కోట్లకు పెరిగింది, పంట రుణాలు రూ.1515కోట్లు పంపిణీ చేయబడ్డాయని, దీర్ఘకాలిక రుణాలు రూ.288కోట్లు పంపిణీ చేయబడ్డాయిని ,గృహ రుణాలు రూ. 152 కోట్లు, విద్యా రుణాలు రూ.61కోట్లు పంపిణీ చేయబడ్డాయని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ రుణాలు రూ.223కోట్లు పంపిణీ చేయబడ్డాయిని, రుణాల రికవరీ శాతం 98%, స్థూల న పి ఏ ల శాతం 0.73% నుండి 0.54%కి తగ్గిందని (18) బ్రాంచ్‌లు 100% లోన్‌లను రికవరీ చేశాయన్నారు. (4) శాఖలు ఒక మీరిన లోన్ ఖాతాను మాత్రమే మిగిల్చాయని, (2), (4) బ్రాంచ్‌లలో లోన్ ఖాతాలు స్థూల లాభం 100కోట్లు నుండి రూ.119 కోట్లకి పెరిగిందని, 131 పీఏసీఎస్‌లలో 128 పీఏసీఎస్‌లు లాభాల్లో ఉన్నాయని, పి ఏ సి స్ వద్ద 60000 ఎం టీ గోడౌన్ సామర్థ్యం సృష్టించబడిందని అన్ని డిజిటల్ సేవలు అంటే యూపీఐ, మొబైల్ యాప్, ఐ ఎం పి స్, నెఫ్ట్/ర టీ జీ స్ సౌకర్యాలు అందించబడతాయన్నారు. %భామీడ్, ౖావీజీజీడ్% పిఎంఎస్బివై, పిఎంజెజె బివై బీమా సౌకర్యం అందుబాటులో సేఫ్ లాకర్స్ సౌకర్యం అన్ని శాఖలలో అందుబాటులో ఉందని ఎఫ్.వై 2025-26 కోసం లక్ష్యాలు డిపాజిట్లు రూ.3600 కోట్లు, రూ.5400 కోట్లు, వ్యాపారం రూ.9000 కోట్లు,పంట రుణాలు- రూ.600 కోట్లు, ఎల్ టి రుణాలు రూ.350కోట్లు, ఎస్‌హెచ్‌జి రుణాలు-రూ.300 కోట్లు, గృహ రుణాలు - రూ.175 కోట్లు,విద్యా రుణాలు రూ.75కోట్లు , ప్రతి పిఏసిఎస్ లో రూ.2.90కోట్ల వ్యయంతో (5) పిఏసిఎస్ లో సోలార్ ప్లాంట్ల స్థాపన 4 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు (4) పిఏసిఎస్ కి భూమి, సహకార సంఘాల అభివృద్ధికి తన మద్దతు కోసం గత స ం వ త్ స రా ల్లో మాదిరిగానే పిఏసిఎస్ తో వరి సేకరణ కేంద్రాన్ని కొనసాగించాలని జిల్లా అడ్మిన్‌ను అభ్యర్థించడం, అద్భుతమైన విజయాన్ని అందించినందుకు జిల్లా అడ్మిన్, కరీంనగర్ డెయిరీ ముల్కనూర్ సొసైటీ, మా అనుబంధ సంఘాలు, కస్టమర్లు, రైతు సంఘం, బ్యాంకు ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు,

హెూం వ్యవహారాలు , సహకార మంత్రి అమిత్ షా నుండి 2023-2024తో సహా (8) సంవత్సరాల పాటు ఎన్ఏఎస్ఎఫ్సిఓబి నుండి జాతీయ స్థాయి ఉత్తమ పనితీరు డీసీసీబీ అవార్డును బ్యాంక్ అందుకుందని చైర్మన్ కొండూరు రవీందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండూరి రవీందర్ రావు తో పాటు, వైస్ చైర్మన్ పి. రమేష్, డైరెక్టర్స్ రామచంద్ర రావు, శ్రీనివాస్, మోహన్ రావు, కమలాకర్, సురేందర్, మోహన్ రెడ్డి, స్వామి రెడ్డి తిరుపతిరెడ్డి, సీఈఓ సత్యనారాయణ, డీజీఎం ఏజీఎం, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



# కోడిగుడ్ల వ్యాన్ బోల్తా

**నెరడిగొండ ఏప్రిల్8 (జనంసాక్షి)**

: మండలంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై ఓ కోడిగుడ్ల వ్యాన్ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.. అర్మూర్ నుండి సర్కాని మహారాష్ట్రకి కోడిగుడ్ల లోడ్ మినీ వ్యాన్ 44వ నంబర్ జాతీయ రహదారిపై వెళ్తున్న క్రమంలో అకస్మాత్తుగా ఓ బైక్ రావడంతో మండలంలోని కోరిటికల్ గ్రామ సమీపం డౌనల్లో వాహన డ్రైవర్ బ్రేక్ కొట్టడంతో గుడ్ల వాహనం బోల్తా కొట్టింది. ఇందులో ఉమెర్ డ్రైవర్ తోపాటు మరొకరు సయ్యద్ ఉన్నారు. తృటిలో తప్పిన ప్రమాదం తో వారు ఊపిరిపీల్చుకున్నారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు.

# బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది



**గోదావరిఖని, జనం సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి కట్టుబడి ఉందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. భారత దేశంలోనే కుల గణనకు తెలంగాణ ప్రభుత్వం పూనుకున్నదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల హక్కుల సాధనకు ధర్నా చేశామని అన్నారు. తాను కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ల నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల హక్కుల సాధనకు ఏ త్యాగానికైనా సిద్ధపడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, దీటి బాలరాజు, గట్ల రమేష్, గుండేటి రాజేష్, తిప్పారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
09 ఏప్రిల్ 2025

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని మండలం పుట్టపాక, చల్లపల్లి, అక్కెపల్లి గ్రామాల్లోని ఉపాధి హామీ పని స్థలాలకు వెళ్లి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కాంగ్రెస్ మ్యానిపెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ మ్యానిఫెస్టో లో పెట్టిన ప్రకారం మహిళా శక్తిని వెలికితీసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే మహిళల పేరిటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళల పేరిటనే రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్లుఅందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఆర్టీసిలో మహిళలు అద్దె బస్సులను నడుపుకోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం, భోజన పథకం లాంటి కార్యక్రమాలను మహిళలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళామణులందరిని పారిశ్రామికవేత్తలుగా చూడాలన్న సంకల్పంతో వారికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలోమంత్రిగా శ్రీధర్ బాబు ఉన్న సమయంలోనే ఊరూర వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసేకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సన్న వడ్లకు క్వింటాళ్కు రూ. 500 బోనస్, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగారావు, పెండ్లి రమా, మూల సరోజన, కుడుదుల వెంకన్న, రావికంటి సతీష్, కొత్త శ్రీనివాస్, మంథని సత్యనారాయణ, ఆకుల కిరణ్, బూడిద శంకర్, చాట్లపల్లి సంతోష్, కల్వల రాజేశం, పోరెడ్డి తిరుపతి రెడ్డి, మంథని రాకేష్, ఊట్ల అనిల్, మంథని శ్రీనివాస్, మబ్బు తిరుపతి, అక్కపాక సది, భీముని వెంకటస్వామి,సేమంతుల ఓదెలు, కరుణ కృష్ణ, సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్, రేపాక లక్ష్మణ్, ఎడ్ల శ్రావణ్, అయిలి శ్రీను, రాజేశం, సవాయి గట్టయ్య, కన్నూరి రాజబాపు, కన్నూరి సదానందం, రవి, కన్నూరి సుదర్శన్, మారిశెట్టి కుమార్, మునిగళ్ల ప్రదీప్, హుస్సెన్ బీ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం కోదాడ, మునగాల మండలంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.నల్లబండగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న బియ్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు.అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు.అనంతరం బరాకత్ గూడెం గ్రామంలో గల పిఎసిఎస్ వారు ఏర్పాటు చేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు.ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారో తప్పకుండా రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు.కొలత యంత్రాలు,గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్స్లను పరిశీలించారు.జాప్యం లేకుండా కొనుగోలును వేగంగా చేపట్టాలని కేంద్ర నిర్వాహలకు సూచించారు. కోదాడ డివిజన్ లో 68 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఇప్పటికి 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు 212 సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు 74 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఐకెపి ద్వారా 137, పిఎసిఎస్ వారి ద్వారా 127, మెప్మా 12, ఎఫ్పిఓ 10, మొత్తం 286 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన అత్యధికారులపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.మిల్లుల వారిగా ధాన్యాన్ని దిగుమతి చేయాలని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంట వెంటనే అన్లోడ్ చేసుకునే విధంగా క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ,సొసైటీ అధ్యక్షులు కొత్త రఘుపతి ,కందిబండ సత్యనారాయణ ,ఆర్డిఓ సూర్యనారాయణ, తహాశీల్దార్లు వి.ఆంజనేయులు, ఆజిద్ అలి,ఎంఏఓ రాజు, ఏఈఓ రేష్మ, సీఈఓ కృష్ణ, బసవయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 4500 మంది రైతులకు అసైన్‌మెంట్ పట్టాల జారీకి రంగం సిద్ధం

- మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో అసైన్మెంట్ కమిటీ సమావేశం
- పైలట్ ప్రాజెక్టులో భాగంగా 13 రెవెన్యూ గ్రామాలలో పూర్తి అయిన లబ్దిదారుల ఎంపిక
- త్వరలో పట్టాల జారీకి ప్రభుత్వం ఏర్పాట్లు



**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా తిరుమలగిరి (సాగర్) మండలంలోని 13 రెవెన్యూ గ్రామాలలో సర్వేయర్లతో సుమారు 8 నెలలు సర్వే చేయించి ,ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటున్న రైతుల భూములను ఎంజాయ్ మెంట్ సర్వే చేసి, అనుభవదారులను గుర్తించి ,వారి పేర్లను ఆయా గ్రామాలలోని గ్రామపంచాయతీల నందు ప్రదర్శించడం జరిగింది. అర్హులకు అసైన్మెంట్ పట్టాలు జారీ చేయాలనే సదుద్దేశంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో ఆయన కార్యాలయంలో మంగళవారం సమావేశమై అర్హులైన 4500 మంది రైతులకు సుమారు 4000 ఎకరాలకు పట్టాలు జారీ చేయుట కోసం అసైన్మెంట్ కమిటీ ఆమోదం తెలిపింది. అర్హులకు త్వరలో అసైన్మెంట్ పట్టాలు జారీ చేస్తామని వారు తెలిపారు .ఈ నిర్ణయంతో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ ఎటువంటి హక్కులు లేని రైతులకు పట్టాలు లభిస్తే వారి ఇన్నేళ్ల నిరీక్షణకు తగిన ఫలితం లభించినట్లు అవుతుంది .ఈ కార్యక్రమంలో పైలట్ ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్డిఏ, తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ అనిల్ కుమార్, పైలట్ ప్రాజెక్ట్ టీం లీడర్లు తదితరులు ఉన్నారు.

# బయ్యారం క్రాస్ రోడ్ హెచ్‌పీ బంకులో డీజిల్ దందా...?

- అడ్డగోలుగా డ్రమ్ములలో డీజిల్ నింపుతున్న హెచ్‌పి బంక్ యాజమాన్యం
- అగ్ని ప్రమాదం సంభవిస్తే బాధ్యులెవరు...?




**పినపాక, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు నందుగల హెచ్ పి పెట్రోల్ బంకు నందు డీజిల్, పెట్రోల్ అక్రమ దందాకు తెరలేపారు. మణుగూరు, కరకగూడెం, ఏటూరునాగారం కూడలిగా ఉన్న ప్రధాన రహదారిపై ఉన్న పెట్రోల్ బంకు నుండి బహిరంగంగా యదేచ్ఛగా డీజిల్, పెట్రోల్ ప్లాస్టిక్ క్యాన్లు, డీజిల్ డ్రమ్ములలో విచ్చలవిడిగా నింపు తున్నారు. సివిల్ సప్లై నియమ నిబంధనలను పాతర పెట్టి ప్రతి నెల లక్షల రూపాయలు అక్రమంగా అర్జిస్తున్నారు.

**సహజ వనరుల దోపిడీకి డీజిల్ సహకారం..?**

పినపాక మండలంలోని చాలా ప్రాంతం సహజవనరులకు పుట్టినిల్లుగా ఎర్ర మట్టి, గ్రావెల్, ఇసుక వంటి ఖనిజాలు విస్తారంగా ఉన్నాయి. వీటి తరలింపుకు కొన్ని మాఫియా ముఠాలు ఒక గ్రూపుగా ఏర్పడి, సులువుగా డబ్బు సంపాదించవచ్చు అనే ఆలోచనతో కొందరు చేతులు కలిపారు. ఎర్రమట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలకు భారీ యంత్రాల సాయం పెద్ద ఎత్తున అవసరం.వీటికి డీజిల్ కూడా పెద్ద ఎత్తున అవసరం ఉంటుంది. ఈ క్రమంలో గుట్టు చప్పుడు కాకుండా స్థానికంగా ఉన్న బంకులో ట్రాక్టర్, బొలెరో వంటి వాహనాలలో 200 లీటర్ల కెపాసిటీ గల ప్లాస్టిక్ డ్రమ్ములను బంకుకు తరలించి, అక్కడ డీజిల్ నింపుకొని గుట్టు చప్పుడు కాకుండా మైనింగ్ చేసే ప్రాంతాలకు తరలిస్తున్నారని వినికిడి. గతంలో పలుసార్లు ఉన్నతాధికారుల దృష్టికి విషయం చేర వేసినట్టు తెలుస్తోంది. డీజిల్ అక్రమ నిలువలు గుర్తించి సీజ్ చేయడంతో పాటు అక్రమంగా డీజిల్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కేసులు సైతం నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు హెచ్ పి పెట్రోల్ బంక్ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి.

# సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**టేకులపల్లి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** టేకులపల్లి మండలంలోని లచ్చగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం లచ్చగూడెం గ్రామంలోని సన్న బియ్యం లబ్దిదారులు గుమ్మడి సురేష్, శశికల ఇంట్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ తో పాటు స్థానిక అధికారులు సహపంక్తి భోజనం చేశారు. వారితో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలు తీరుపై, లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా అని వారిని అడిగారు. అతి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ మొదలవుతుందని వారికి తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబికులు హర్షం వ్యక్తం చేసారు. అనంతరం మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం ఒక్కటే కాకుండ ప్రభుత్వం అందించే పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జీతేష్ వి పటేల్, పీఓ రాహుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా, తహాశీల్ధార్ నాగ భవాని, డిఎస్పీ చంద్ర భాను, ఎంపీడీఓ రవీందర్ రావు, ఎంపిఓ గణేష్ గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు పోగుల సురేష్, శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మరమ్మతులకు 2.55 కోట్ల రూపాయలు మంజూరు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులకు మంత్రితో మట్లాడి 2.55కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని ఇందిరమ్మ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, ఆడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి, అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇక్కడ 444 ఇండ్లు ఉన్నాయని, మంత్రితో మట్లాడి 2.55కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అన్ని మౌలిక వసతులు వాటర్ సప్లై, డ్రైనేజీ, కరెంట్ పనులు త్వరలో పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందచేయడం జరుగుతుందన్నారు. అనంతరం భువనగిరి పట్టణం పరిధిలోని సింగన్న గూడెం లోగల బిఆర్ అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి పెండింగ్ లో ఉన్న పనులు అన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 'ఉద్దీపకం' ప్రాధాన్యాన్ని వివరించాలి

- భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్



**టేకులపల్లి, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** ఇంగ్లిష్, గణితంలో కనీస సామర్థ్యాల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏ కాలనీ తండాలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలను శుక్రవారం సందర్శించిన ఆయన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్‌కు సంబంధించి పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారనే విషయాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు. విద్యార్థులతో బోర్డుపై రాయించి ఒక్కో విద్యార్థిని లేపి ప్రగతిని పరిశీలించారు. 1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న పిల్లలు ఇంగ్లిష్ చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వెనుకబడిపోతున్నందున వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇల్లందు గిరిజన సంక్షేమ సహాయ అధికారులు సూర్ణపాక రాధమ్మ, హెచ్‌ఎంలు బానోత్ అమర్ సింగ్, ఉపాధ్యాయులు ఎల్ విజయ పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** అర్హులైన నిరుపేద కుటుంబానికి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను పారదర్శకంగా ఎంపిక చేసి అందిస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకు పనులు మొదలు పెడుతున్నామన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు సొంతగా నిర్మించుకుంటే మంచిదని, ఎక్కువ కొలతలు పెట్టి ఖర్చు పెరిగి ఇబ్బంది పడొద్దని సూచించారు. అతి త్వరలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి ఇండ్లను మంజూరు చేయిస్తామని ఎలాంటి లోటుపాటులు లేకుండా నిజమైన పేదవాళ్ళని గుర్తించి పారదర్శకంగా ఎంపిక పక్రియ నిర్వహించి వారికీ ఈ పథకాన్ని అందజేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. రైతును రాజు చేసే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతుందని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ మాట్లాడుతూ లబ్ధిదారులు సొంత నిర్ణయాలతో ఇంటిని నిర్మిచుకుంటే ఖర్చు పెరగదన్నారు. ఖర్చు పెంచి నిర్మాణం చేస్తే ఇబ్బంది పడతారని వివరించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, తహశీల్ధార్ నాగాభవాని, ఎంపీడీఓ రవీందర్ రావు, డీఎస్ పి చంద్రభాను, ఎంపిఓ గణేశా గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు సురేష్, శ్రీకాంత్, కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులూ కోరం సురేందర్, మాజీ సర్పంచ్ కోరం ఉమా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ, శ్రీనివాస్, శశికల, సరిత, రజియా, శంకర్, ముచ్చా సుధాకర్, బానోత్ రవి, భద్రు, సర్దార్, లక్కినేని శ్యామ్, ధర్మయ్య, తులసిరాం, మంగీలాల్, హనుమంతు, బన్సీ, కోటి జింకల రాజు, రాందాస్, ఖానా, సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్, సామినేని సాయి, శివాజీ, జాల గణేష్, వినయ్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదవారి కోసమే సన్న బియ్యం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు భువనగిరి పట్టణంలోని తారక రామ్ నగర్ లో ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి లు పుష్పలత నివాసం లో సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద , ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు వెళ్లాలనదే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబం అయిన పుష్పలత ఇంట్లో భువనగిరి శాసన సభ్యులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పాలత సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి వనజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విపణి



## అదానీ కొలంబో టెర్మినల్ షురూ

న్యూఢిల్లీ: డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ తాజాగా శ్రీలంకలోని కొలంబో పశ్చిమ అంతర్జాతీయ టెర్మినల్ (సీడబ్ల్యూఐటీ)ను ప్రారంభించినట్లు వెల్లడించింది. పబ్లిక్ ప్రయివేట్ భాగస్వామ్యంలో అభివృద్ధి చేసిన సీడబ్ల్యూఐటీని కన్సార్షియం నిర్వహించనున్నట్లు తెలియజేసింది. కంపెనీ అధ్యక్షతన శ్రీలంక దిగ్గజం జాన్ కీల్స్ హెూల్డింగ్స్ పీఎల్‌సీ, శ్రీలంక పోర్ట్స్ అథారిటీ కన్సార్షియంలో భాగమైనట్లు పేర్కొంది. 35ఏళ్ల కాలానికి నిర్మించు, నిర్వహించు, బదిలీ చేయి(బీఓటీ) పద్ధతిలో ఒప్పందం అమలుకానున్నట్లు వివరించింది. 80 కోట్ల డాలర్ల పెట్టుబడులతో 1,400 మీటర్ల పొడవు, 20 మీటర్ల లోతుతో అభివృద్ధి చేసిన కొలంబో టెర్మినల్ వార్షికంగా 3.2 మిలియన్ టీఈయూను హ్యాండిల్ చేయగలదని తెలియజేసింది. కొలంబోలో ఇది తొలి డీప్‌వాటర్ టెర్మినల్‌కాగా.. పూర్తి ఆటోమేటెడ్‌గా ఏర్పాటైనట్లు పేర్కొంది. తద్వారా కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలు మెరుగుపడటం, వెస్సల్ టర్న్‌అరౌండ్ సమయం తగ్గడం వంటి సౌకర్యాలకు వీలు కలగనున్నట్లు తెలియజేసింది.


## యాపిల్ స్టోర్ల వద్ద రద్దీ

ట్రంప్ ప్రభుత్వం అమలు చేస్తున్న టారిఫ్‌లు టెక్ పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ప్రపంచ టాప్ టెక్ కంపెనీ యాపిల్‌పై ఈ సుంకాల ప్రభావం భారీగా ఉంటుందనే అంచనాలు వెలువడుతున్నాయి. దాంతో ఎలాగైనా కంపెనీ ఐఫోన్ ధరలు పెంచుందనే ఉద్దేశంతో వినియోగదారులు ముందుగానే కొనుగోలుకు సిద్ధపడుతున్నారు. ఐఫోన్లు అధికంగా తయారవుతున్న చైనాపై యూఎస్ ఏకంగా 54 శాతం ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దీనివల్ల కంపెనీ షేర్లు ఇటీవల కాలంలో భారీగా తగ్గిపోయాయి. అదేస మయంలో త్వరలో ధరలు పెరుగుతాయని ఊహాగానాలతో ఐఫోన్లను కొనుగోలు చేసేందుకు యూజర్లు బారులు తీరుతున్నారు. టారిఫ్‌ల అమలు తర్వాత అనూహ్యంగా వ్యయ పెరుగుదల ఉంటుందని దుకాణ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరల పెంపు అమల్లోకి రాకముం దే ఐఫోన్లను కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఎగబడడంతో అమెరికా వ్యాప్తంగా యాపిల్ రిటైల్ స్టోర్ల వద్ద రద్దీ కనిపించింది. చైనా తయారీపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన ఈ సుంకాలు యాపిల్‌పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. విదేశాలతోపాటు చైనా దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాల కారణంగా యాపిల్ ఐఫోన్ ధరలు 40 శాతం వరకు పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ముడి చమురు ధరలు తగ్గినా.. ఎందుకీ మోత?




ప్రపంచ ముడి చమురు ధరలు ఇటీవలి కాలంలో తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ 2025 ప్రారంభంలో బ్యారెల్‌కు 70 డాలర్ల దిగువకు పడిపోయింది. ఇది 2021 డిసెంబర్ తర్వాత కనిష్ట స్థాయికి చేరింది. ముడి చమురు అవసరాల్లో 87 శాతానికి పైగా దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు ఈ తగ్గుదల సైద్ధాంతికంగా ఇంధన ధరలను సైతం తగ్గించాలి. కానీ అందుకు భిన్నంగా తాజాగా పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడ్ తగ్గుదల కనిపిస్తున్నా ఏప్రిల్ 7, 2025 నాటికి ఢిల్లీలో పెట్రోల్ లీటరుకు రూ.94.77, డీజిల్ లీటరుకు రూ.87.67 వద్దే కొనసాగుతుంది. మార్చి నుంచి ఇదే ధరలు అమలవుతున్నాయి. 2024 నుంచి ముడి చమురు ధరలు 20 శాతానికి పైగా పడిపోయినప్పటికీ ఇంధన ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. పైగా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 చొప్పున కేంద్రం సోమవారం పెంచుతున్నట్లు తెలిపింది. ప్రపంచ చమురు ధరలలో కొనసాగుతున్న హెచ్చుతగ్గులు, ట్రంప్ సుంకాల మధ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయం గా ముడిచమురు ధరలు 2024 మధ్య నుంచి తగ్గుముఖం పట్టాయి. అమెరికా, చైనా వంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఆర్థిక వృద్ధి మందగించడంపై నెలకొన్న ఆందోళనలు డిమాండ్ అంచనాలను దెబ్బతీశాయి. ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్ (ఒపెక్) ఇటీవల 2024, 2025 సంవత్సరాలకు చమురు డిమాండ్ వృద్ధి అంచనాను రోజుకు 2.11 మిలియన్ బ్యారెల్స్ నుంచి 2.03 మిలియన్లకు సవరించింది. ఇది బలహీనమైన ప్రపంచ వినియోగాన్ని ప్రతిబింబిస్తుంది. అదనంగా యునైటెడ్ స్టేట్స్ వంటి ఒపెక్ యేతర ఉత్పత్తిదారుల నుంచి బలమైన సరఫరా, చైనా వంటి మార్కెట్లలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరగడం క్రూడ్ ధరలు మరింత తగ్గేలా చేశాయి. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ (పీపీఏసీ) ప్రకారం, సెప్టెంబర్ 2024 నాటికి దుబాయ్, ఒమన్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 71 డాలర్లకు పడిపోయింది. రాయిటర్స్ డేటా ప్రకారం, 2025 ప్రారంభంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 76.58 డాలర్ల వద్ద, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) ప్రకారం జనవరి చివరి నాటికి బ్యారెల్ 72.62 డాలర్ల వద్ద స్థిరపడింది. 2024 సెప్టెంబరులో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేట్ల కోతల తరువాత హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ ముడి చమురు ధరలు 2025 ప్రారంభం నుంచి 14.94% పడిపోయాయి. భారతదేశంలో ఇంధన ధరలు క్రూడాయిల్ క్షీణతకు అనుగుణంగా ఉండకపోవడానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న భారీ పన్నుల వ్యవస్థ అని నిపుణులు చెబుతున్నారు. దేశంలో రిటైల్ ఇంధన ధరలు అనేక అంశాలపై ఆధారపడి ఉంటాయి. ఐఓసీ,బీపీసీఎల్,హెచ్‌పీసీఎల్ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) నిర్ణయించిన బేస్ ధర, ఎక్సైజ్ సుంకం, విలువ ఆధారిత పన్ను (వ్యాట్), డీలర్ కమిషన్లపై ఇంధన ధరలు ఉంటాయి. ఇంధనం రిటైల్ ధరలో పన్నులే సుమారు 50-60% వాటాను కలిగి ఉంటాయి. దాంతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ వినియోగదారులకు పెద్దగా ఫలితం లేకుండా పోతుంది. 2005-2010 మధ్య కాలంలో ముడిచమురు ధరలు అధికంగా ఉన్న సమయంలో ఇంధన ధరలను కట్టడి చేసేందుకు ఓఎంసీలకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. దాంతో ప్రభుత్వం చమురు బాండ్లను జారీ చేసింది. అందుకు వెచ్చించిన సుమారు రూ.1.3 లక్షల కోట్లు 2025-26 నాటికి తిరిగి చెల్లించాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వం అధిక ఇంధన పన్నులను కొనసాగిస్తోంది. క్రూడాయిల్ బ్యారెల్‌కు 62-64 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నప్పటికీ ఆర్థిక అవసరాలతో ఇంధన ధరలను స్థిరంగా ఉంచుతోంది.




## పదేళ్ల 'ముద్ర'

**- పథకానికి అత్యంత ఆదరణ**

**- రూ.20 లక్షల వరకు ఈజీ లోన్స్**

ప్రధాన మంత్రి ముద్రా యోజన (పీఎమ్ఎమ్‌వై) పథకం ఈ రోజుకు (ఏప్రిల్ 8) పదేళ్లను పూర్తిచేసుకుంది. 2015 ఏప్రిల్ 8న ఈ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి..భారతదేశం అంతటా 52 కోట్లకు పైగా లబ్ధిదారులకు రూ. 33 లక్షల కోట్లకు పైగా పూచీకత్తు లేని రుణాలను పంపిణీ చేసింది. పీఎమ్ఎమ్‌వైస్కీమ్ పదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, ముద్రా యోజన పథకం ఎంతో మందికి.. వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రదర్శించడానికి అవకాశాలను కల్పించింది. ఈ పథకం ద్వారా మేలుపొందిన కొంతమందితో మాట్లాడాను. వారి ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం.. అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. వ్యాపారాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రారంభమైన ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం.. ఎంతోమంది ఎగడానికి ఆర్థికంగా ఉపయోగపడింది. గతంలో ఈ స్కీమ్ ద్వారా రూ. 10 లక్షలు లోన్ ఇచ్చేవారు. అయితే 2024-25 కేంద్ర బడ్జెట్‌లో పరిమితిని రూ. 20 లక్షలకు పెంచారు. ఈ పథకం నాలుగు రకాలుగా ఉంటుంది. అవి శిశు, కిషోర్, తరుణ్, తరుణ్ ప్లస్. వ్యాపారంలో కొంత స్థిరపడిన తరువాత.. దానిని మరికొంత విస్తరించుకోవడానికి రూ. 50వేలు నుంచి రూ. 5 లక్షల వరకు లోన్ లభిస్తుంది. వ్యాపారాలను మరింత విస్తరించాలనుకునేవారికి రూ. 5 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు లోన్ లభిస్తుంది.




## సరికొత్త ఫీచర్లతో టయోటా హైరైడర్



ఇండియన్ మార్కెట్లో ఇప్పటికే అమ్మకానికి ఉన్న టయోటా క్రూయిజర్ హైరైడర్.. ఇప్పుడు మరి కొన్ని కొత్త ఫీచర్లతో దేశీయ విఫణిలో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని టయోటా కిర్లోస్కర్ మోటర్స్ వెల్లడించింది. సరికొత్త టయోటా క్రూయి జర్ హైరైడర్ ఇప్పుడు.. ఆరు ఎయిర్‌బ్యాగ్స్ పొందుతుంది. ఈ సేఫ్టీ ఫీచర్ అన్ని వేరియంట్లలోనూ అందుబాటులో ఉందని కంపెనీ స్పష్టం చేసింది. అంతే కాకుండా ఏడబ్ల్యూడీ వేరియంట్‌లో 5 స్పీడ్ మ్యాన్యువల్ గేర్‌బాక్స్ స్థానంలో 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్, నిర్దిష్ట వేరియంట్స్‌లో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ ప్రవేశపెట్టినట్లు వివరించింది. కొత్త ఫీచర్లతో ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన కొత్త టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ప్రారంభ ధర రూ. 11.34 లక్షలు అయితే ఈ కొత్త కారు డిజైన్, ఫీచర్స్, ఇంజిన్ ఆప్షన్లలో ఎటువంటి మార్పులు లేదు. కాబట్టి ఈ కారు అదే పనితీరును అందిస్తుందని తెలుస్తోంది.

### దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ లైఫ్ స్టయిల్ తెలిస్తే

## నోరెళ్ల బెట్టాల్సిందే..

**న్యూఢిల్లీ:** ఆయన రూ. 33,500 కోట్లకు అధిపతి.. వ్యక్తిగత ఐలాండ్, రూ. 100 కోట్లకుపైగా విలువైన కార్లు ఆయన సొంతం.. ఆయన మరెవరో కాదు.. దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్. ఆయన నేడు (మంగళవారం) తన రెండు రోజుల పర్యటన సందర్భంగా భారత్‌కు చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. రూ. 33,500 కోట్ల విలువైన ఆస్తి కలిగిన ఆయన విలాసవంతమైన జీవనశైలి, వ్యక్తిగత అభిరుచులు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ఏప్రిల్ 8న ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై, పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. ఏప్రిల్ 9న ముంబైలో జరిగే వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొని, అక్కడి నుంచి ఆయన తిరిగి దుబాయ్ వెళ్లనున్నారు. షేక్ హమ్దాన్ వ్యక్తిగత సంపద సుమారు 4 బిలియన్ డాలర్లు (రూ. 33,500 కోట్లు) ఇది ఆయన కుటుంబ ఆస్తిలో భాగంగా కాకుండా వ్యక్తిగత పెట్టుబడులు, వ్యాపారాల నుండి ఆర్జించినది. ఆయనకు దుబాయ్‌లోని అత్యంత విలాసవంతమైన ప్రాంతాల్లో అత్యంత ఖరీదైన ఆస్తులు ఉన్నాయి. జాబీల్ ప్యాలెస్, బుర్జ్ ఖలీఫా సమీపంలోని ఆధునిక రెసిడెన్షియల్ యూనిట్లు ఉన్నాయి. షేక్ హమ్దాన్‌కు పర్షియన్ గల్ఫ్‌లోని ఒక ప్రైవేట్ ద్వీపం ఉంది. దీని పేరు సిర్ బానీ యాస్. దీనిని ఆయన విశ్రాంతి తీసుకునేందుకు, సాహస క్రీడలకు వినియోగిస్తారు. ఆయన వద్ద రూ. 100 కోట్లకు పైగా విలువైన లగ్జరీ కార్ల కలెక్షన్ ఉంది. ఇందులో బుగాటీ వెయిరాన్, లంబోర్ఘిని వెనెనో, మెర్సిడెస్-బెంజ్ ఎస్ఎల్ఆర్ లాంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. షేక్ హమ్దాన్ వద్ద బోయింగ్ 747-400, ఎయిర్‌బస్ ఏ320 లాంటి అత్యాధునిక ప్రైవేట్ జెట్‌లు ఉన్నాయి. వీటిని ఆయన అధికారిక, వ్యక్తిగత పర్యటనల కోసం వినియోగిస్తుంటారు. దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ వద్ద దుబాయ్ అనే సూపర్ యాచ్ ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన యాచ్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. దీని విలువ సుమారు రూ. 4000 కోట్లు. ఆయన వద్ద అరుదైన తెల్ల పులులు, సింహాలు, ఒంటెలు, గుర్రాలు ఉన్నాయి. ఈ జంతువులను ఆయన దుబాయ్‌లోని తన ప్రత్యేక ఫామ్‌హౌస్‌లో పెంచుతారు. షేక్ హమ్దాన్.. స్కైడైవింగ్, రాక్ క్లైంబింగ్, హార్స్ రైడింగ్, ఫాల్కన్రీలపై అమితమైన ఆసక్తి కనబరుస్తారు. వీటికి సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో ఆయన షేర్ చేస్తుంటారు. షేక్ హమ్దాన్ 1982, నవంబర్ 14న దుబాయ్‌లో జన్మించారు. తొలుత ఆయన యునైటెడ్ కింగ్‌డమ్‌లోని రాయల్ మిలిటరీ అకాడమీ శాండ్‌హర్స్ట్‌లో శిక్షణ పొందారు. తరువాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డిగ్రీ పొందారు. 2008లో దుబాయ్ క్రౌన్ ప్రిన్స్‌గా ఎన్నికయ్యారు. యూఏఈ ఉప ప్రధాని, రక్షణ మంత్రిగానూ పనిచేస్తున్నారు. 'ఫజ్జా' పేరుతో సోషల్ మీడియాలో ఆయనకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 16 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. దీనిలో ఆయన తాను రాసిన కవితలు, తన జీవనశైలి, సాహస యాత్రలను షేర్ చేస్తుంటారు.


## ఢిల్లీకి దుబాయ్ రాజు



### ప్రధాని మోదీతో చర్చించే అంశాలివే..

**న్యూఢిల్లీ:** దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్ నేడు(మంగళవారం) ఢిల్లీకి రానున్నారు. ఏప్రిల్ 8, 9 తేదీలలో రెండు రోజుల పాటు ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్‌ను సందర్శిస్తున్నారు. ఈ సందర్భం గా ఆయన ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. అలాగే విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లతో చర్చలు జరపనున్నారు. దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ భారతదేశంలో చేస్తున్న మొదటి అధికారిక పర్యటన ఇది. ఆయన వెంట యూఏఈకి చెందిన పలువురు మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు ప్రముఖ వ్యాపారవేత్తల బృందం ఉండనుంది. ఏప్రిల్ 8న ప్రధాని నరేంద్ర మోదీ.. షేక్ హమ్దాన్ కోసం విందును ఏర్పాటు చేశారు. అనంతరం జరిగే సమావేశంలో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రక్షణ, సాంస్కృతిక సహకారంపై చర్చించనున్నారు. ఏప్రిల్ 9న షేక్ హమ్దాన్ ముంబైకి వెళ్లనున్నారు. అక్కడ ఆయన భారత్, యూఏఈలకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించనుంది. భారత్-యూఏఈ మధ్య వాణిజ్యం 2023-24లో 85 బిలియన్ డాలర్లను దాటింది. దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్ తన పర్యటనలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడం, కొత్త ఒప్పందాలపై చర్చలు చేయనున్నారు .భారతదేశంలోని మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, స్మార్ట్ సిటీలు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో యూఏఈ నుంచి పెట్టుబడులను పెంచేందుకు గల అవకాశాలను అన్వేషించను న్నారు. షేక్ హమ్దాన్ యూఏఈ రక్షణ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నందున భారత్-యూఏఈ మధ్య రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడంపై రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చలు జరపనున్నారు. భారతీయ స్టార్టప్‌లు- దుబాయ్‌లోని పెట్టుబడిదారుల మధ్య భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంపై చర్చలు జరపనున్నారు. రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాధినేతలు చర్చించనున్నారు.

# జాతీయం అంతర్జాతీయం




## అమెరికాలో తానా స్కామ్..

### భారీగా విరాళాల దారి మళ్లింపు

**ఢిల్లీ:** అమెరికాలో విరాళాల పేరుతో జరిగిన మోసంలో తానా((తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా)) పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. విరాళాల పేరుతో కంపెనీల నిధుల స్వాహా జరగడంతో ఎఫ్ బీఐ రంగంలోకి దిగింది .గత ఐదేళ్లుగా విరాళాల పేరు చెప్పి ఫ్యానీమే, యాపిల్ కంపెనీ నిధులు స్వాహా చేశారని, తెలుగు ఉద్యోగులు తానాతో కుమ్మక్కైనట్లు ఈ అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం. దీనికి గాను సుమారు 700 మంది ఉద్యోగులపై వేటు పడింది. తొలగించిన ఉద్యోగుల్లో తానా ఉపాధ్యాక్షుడు ఉన్నట్లు తెలిసింది. చారిటబుల్ డొనేషన్ మ్యాచింగ్ ప్రోగ్రాం ద్వారా నిధుల దోపిడీకి పాల్పడ్డారు ఉద్యోగులు. విరాళాలిచ్చినట్లు పత్రాలు సృష్టించి...దానికి సమానమైన నిధులను కంపెనీ నుంచి కాజేశరని, ఎన్జీవోలతో కుమ్మక్కై నిధులను స్వాహా చేసినట్లు జాతీయ ఆంగ్ల పత్రిక టైమ్ ఆఫ్ ఇండియా పేర్కొంది.

### బెదిరిస్తే బెదిరిలేదు

**ట్రంప్ టారిఫ్ డెడ్‌లైన్‌పై చైనా కౌంటర్**

బీజింగ్(జనంసాక్షి):టారిఫ్‌ల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్ లైన్‌కు తాము భయపడబోమని చైనా స్పష్టం చేసింది. ట్రంప్ ఈ తరహా బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతి కాదనే అభిప్రాయం వ్యక్తం చేసింది. చైనా -అమెరికా దేశాల మధ్య టారిఫ్‌ల యుద్ధం కొనసాగుతోంది. తమ దేశంపై విధించిన 34శాతం ప్రతీకార సుంకాల విధింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డొనాల్డ్ ట్రంప్ చైనాకు హుకుం జారీ చేశారు.

### ఏడుగురు మృతికి కారకుడైన

## నకిలీ వైద్యుడు అరెస్ట్..



దమోహ్: దేశంలో నకిలీ వైద్యుల ఆగడాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. కొందరి అజ్ఞానం, అవగాహన లేమి కారణంగా నకిలీ వైద్యులు వాడవాడలా పుట్టుకొస్తున్నారు. వీరు తమకు ఏమాత్రం తెలియపోయినా వైద్యం చేస్తూ, బాధితుల ప్రాణాలను హరిస్తున్నారు. తాజాగా మధ్యప్రదేశ్‌లో ఒక నకిలీ వైద్యుని నిర్వాకం బయటపడింది. మధ్యప్రదేశ్ లోని దమోహ్ జిల్లాలో అనధికార శస్త్రచికిత్సలు చేసి ఏడుగురు రోగుల మృతికి కారకునిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎన్. జాన్ కామ్ అనే వ్యక్తిని మధ్యప్రదేశ్ పోలీసులు యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో అరెస్ట్ చేశారు. ఈ వ్యక్తి డాక్టర్ నరేంద్ర విక్రమాదిత్య యా దవ్ పేరుతో వైద్యునిగా చలామణీ అవుతున్నా డు. దమోహ్‌లోని మిషన్ హాస్పిటల్‌లో రెండు నెలల పాటు పనిచేసిన ఇతను ఏకంగా 70 మంది రోగులను పరీక్షించి, 13 మందికి శస్త్రచికిత్సలు చేశాడు. వీరిలో ఏడుగురు ఇతను ఆపరేషన్ తర్వాత మృతి చెందారనే ఆరోపణలున్నాయి. పోలీసులు ఇతనిని ప్రయాగ్‌రాజ్‌లో గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. దమోహ్ ఎస్పీ శ్రుత్ కీర్తి సోమవంశీ ఈ అరెస్ట్‌ను ధ్రువీకరించారు. అతనిని ప్రస్తుతం విచారిస్తున్నామని, అతను గతంలో పనిచేసిన ఆసుపత్రుల యాజమా న్యాలతో మాట్లాడుతున్నామని తెలిపారు. ఈ నకిలీ వైద్యుడు యూకేలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ ప్రొఫెసర్ జాన్ కామ్ పేరును ఉపయోగించి, నకిలీ ఆధారాలతో హాస్పిటల్‌లో ఉద్యోగం సంపాదించాడనే ఆరోపణలు ఉన్నా యి. అతను అనధికారంగా హృదయ శస్త్రచికిత్సలు చేసినట్లు తెలుస్తోంది. మిషన్ హాస్పిటల్ అధికారులు ఇతనిని భోపాల్‌కు చెందిన ఒక ఏజెన్సీ సాయంతో నెలకు ఎనిమిది లక్షల రూపాయల జీతంతో నియ మించుకున్నట్లు తెలిసింది. అయితే ఆ సమ యంలో అతని వైద్య రిజిస్ట్రేషన్ పత్రాలను ధృవీకరించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నకిలీ వైద్యుడు తనకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నుండి రిజిస్ట్రేషన్ ఉందని చెప్పినప్పటికీ, ఆ రిజిస్ట్రేషన్ నంబర్ చెల్లుబాటు కాదని దర్యా ప్తులో తేలింది. మధ్యప్రదేశ్ మెడికల్ కౌన్సిల్‌లో కూడా అతనికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని తేలింది. దీంతో ఆ వైద్యుడు హాస్పిటల్ నుంచి పరారయ్యాడు. దమోహ్ జిల్లా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎంకే జైన్ ఫిర్యాదు మేరకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద అతనిపై మోసం, నకిలీ పత్రాలు తదితర సెక్షన్లలో కేసు నమోదు చేశారు. 2024, డిసెంబర్ నుంచి 2025, ఫిబ్రవరి వరకు ఇతను అనధికారికంగా 13 శస్త్రచికిత్సలు చేశాడు. వీరిలో ఏడుగురు రోగులు ఆపరేషన్ సమయంలో లేదా ఆ తర్వాత కొద్ది సమయానికే మృతిచెందారు.

### మీరట్ హత్య కేసు

## వెలుగులోకి మరో కీలక విషయం

**మీరట్:** మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. ప్రేమించి వివాహం చేసుకున్న భర్తను ప్రియుడి సాయంతో భార్యే దారుణంగా హత్య చేసి, ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కేసులో తాజాగా మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న నిందితురాలు ముస్కాన్ రస్తోగి గర్భం దాల్చినట్లు సీనియర్ జైలు సూపరింటెండెంట్ వీరేష్ రాజ్ శర్మ వెల్లడించారు. ముస్కాన్‌కు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరుతూ జైలు అధికారులు సీఎం కార్యాలయాన్ని కోరారు. దీంతో ఇటీవల ఆమెకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలినట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ కటారియా తెలిపారు. రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తున్న ఈ హత్య కేసులో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో అరెస్టైన ముస్కాన్, సాహిల్‌కు సంబంధించి.. గతంలో కూడా పలు కీలక విషయాలను పోలీసులు వెల్లడించిన సం గతి తెలిసిందే. వీరిద్దరూ మాదకద్రవ్యాలకు బానిస లుగా మారారని పేర్కొన్నారు. జైల్లో ఆహారం తిన కుండా తమకు గంజాయి, మత్తు ఇంజెక్షన్లు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అరెస్ట్ నాటి నుంచి అవి దొరక్కపోవడంతో విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని.. తరచూ గంజాయి కోసం డిమాండ్ చేసినట్లు కూడా పోలీసులు చెప్పారు. సౌరభ్ రాజ్‌పుత్(29), ముస్కాన్(27)

## వెజ్ ఆర్డర్ చేస్తే చికెన్ బిర్యానీ..

### రెస్టారెంట్ యజమాని అరెస్ట్



**న్యూఢిల్లీ:** పవిత్ర నవరాత్రులలో శాకా హారం తీసుకుందామనే ఉద్దేశంతో ఢిల్లీకి చెందిన ఒక మహిళ ఒక రెస్టారెంట్ నుంచి వెజ్ బిర్యానీ ఆర్డర్ చేశారు. కాసేపటికి డెలివరీ బాయ్ తీసుకువ చ్చిన ప్యాకెట్ అందుకున్న ఆమె దానిని తెరిచి, అందులో ఉన్న ఆహారాన్ని చూసి షాకయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సదరు రెస్టారెంట్ యజమానిపై చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే గ్రేటర్ నోయిడా వెస్ట్‌లోని ఒక రెస్టారెంట్ యజమాని నవరాత్రుల సమయంలో వెజిటేరియన్ బిర్యానీ ఆర్డర్ చేసిన మహిళకు నాన్-వెజిటేరియన్ బిర్యానీ పంపిన ఆరోపణలతో అరెస్టయ్యారు. ఆరిహంత్ ఆర్డెన్ సెక్టార్ వన్‌లో ఉంటున్న చాయ శర్మ అనే మహిళ సోషల్ మీడియాలో ఒక రెస్టారెంట్ నిర్వాకం కారణంగా తనకు ఎదురైన అనుభవాన్ని వెల్లడించారు. చాయ శర్మ నవరాత్రుల సమయంలో లఖ్‌నవీ కబాబీ పరాతా అనే స్థానిక రెస్టారెంట్ నుండి వెజ్ బిర్యానీ ఆర్డర్ చేశారు. అయితే ఆమెకు చికెన్ బిర్యానీ వచ్చిందని ఆరోపించారు. ఈ విషయాన్ని ఆమె వీడియో రూపంలో సోషల్ మీడియాలో పంచుకున్నారు. దానిలో ఆమె 'నేను వెజ్ బిర్యానీ ఆర్డర్ చేశాను. అది కూడా నవరాత్రుల సమయంలో.. కానీ నాకు చికెన్ బిర్యానీ పంపారు' అని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయం

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనంసాక్షి)**

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ డీఫ్యాక్టో సీఎంలా వ్యవహరించడం శోచనీయం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఆమె ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల వ్యవహారాన్ని సమీక్షించడాన్ని బట్టి రేవంత్ రెడ్డి ఇక డమ్మీ సీఎం అనేది స్పష్టమైపోయిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనా పగ్గాలను రాహుల్ గాంధీ తన చేతిలోకి తీసుకున్నట్టుగా అర్థమవుతోందని అన్నారు.కాంగ్రెస్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో మీనాక్షి నటరాజన్ ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకోనని చెప్పారు. కానీ ఆమె మాట తప్పి ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఏకంగా సచివాలయానికి రావడం వెనక రాహుల్ గాంధీ ఆదేశాలు ఉన్నాయని తేలిపోయిందని,ముఖ్యమంత్రి హైదరాబాద్ లోనే తన నివాసంలో ఉండగా మీనాక్షి నటరాజన్ ఏకంగా సచివాలయానికి వచ్చి మంత్రులతో కలిసి రివ్యూ చేయడాన్ని బట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇక ఒట్టి కోరలు లేని పాము అని అర్థం చేసుకోవాలని అన్నారు.జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ తమ విధానమంటున్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ తమ ధ్యేయమని కార్యక్రమాలను నిర్వహిస్తూ, పాదయాత్రలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు.. రాజ్యాంగ పరిరక్షణ విధానం ఓ నినాదం గానే మిగిలిపోయిందని. అది ఆచరణలో శూన్యమని మీనాక్షి నటరాజ్ నిరూపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జులుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, గులామం నబీ ఆజాద్, వీరప్ప మొయిలీ, వయలార్ రవి వంటి నేతలు ఏనాడు ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సర్కారును రాహుల్ గాంధీ రిమోట్ కంట్రోల్ ద్వారా నడిపించాలనుకుంటున్నారు. కాంగ్రెస్ గెలిస్తే మార్పు వస్తుందన్నారు. ఇదేనా మార్పు, రిమోట్ కంట్రోల్ పాలనేనా మార్పు అంటే ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, నవీన్, పద్మాకర్, సత్యం చంద్రకాంత్ , ముత్యం రెడ్డి, జమాల్, విలాస్, విజయ్,తిరుమల చారి, ముత్యం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులతో సమానంగా పేదలకు సన్నబియ్యం పథకం

**భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**గాంధారి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**



సంపన్నులతో సమానంగా పేదలకు సన్న బియ్యం ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పెద్ద గుజ్జార్ తాండా లో బానోత్ సోఫీ, వినోద్ ఇంట్లో కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సన్నబియ్యం పథకం క్రింద పేద కుటుంబాలకు కూడా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం సన్న బియ్యం పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో అర్హత గల ప్రతీ ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. సన్న బియ్యం అన్నం ఎలా ఉంది. అని తెలిపారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ , ఇతర అధికారులు భోజనం చేశారు. అనంతరం కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల చదువు, వ్యవసాయ పనులు, రాబడి తదితర విషయాలను అడిగి కుటుంబం లోని వ్యక్తుల సంఖ్య, ప్రతీ నెల ఎన్ని కిలోలు వస్తున్నవి అని అడిగి తెలుసుకు న్నారు. బానోత్ వినోద్ మాట్లాడుతూ ..ప్రతి నెల 30 కిలోలు వస్తున్నవని, గతంలో దొడ్డు బియ్యం వస్తే ఎవరం కూడా తినేవాళ్ళం కాదని, సన్నబియ్యంతో కుటుంబం లోని ప్రతీ ఒక్కరం తింటున్నాం అని తెలిపారు. తెలుసుకున్నారు. తనకు బోర్ వెల్ మంజూరుకు సమస్య ఏర్పడిందని సమస్య పరిష్కరించాలని బానోత్ వినోద్ కలెక్టర్ ను కోరారు. సమస్య పరిష్కరించాలని ఆర్డీఓ ను కలెక్టర్ సూచించారు. మండలంలో రేషన్ కార్డుల సర్వే పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ రేణుక చౌహాన్, మండల పరిషత్ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో జాబ్ మేళా నిర్వహిస్తాం

**ఇక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు**

**రాజీవ్ యువ వికాసంతో ఉపాధి అవకాశాలు**

**నియోజకవర్గంలో ఉపాధి రంగాలకు పెద్దపీట**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



భూపాలపల్లి నియోజకవర్గంలో ఉపాధి రంగాలకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. భూపాలపల్లిలో ఈనెల 26న మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల సహాయ, సహకారాలతో ఓవైపు రాజీవ్ యువ వికాసం తో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే, మరోవైపు మెగా జాబ్ మేళా నిర్వహించి, అర్హత, అనుభవాలను బట్టి వివిధ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ రకాల సుమారు 700 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చొరవ చూపుతున్నట్లు చెప్పారు. అందుకుగాను బుధవారం(నేడు) వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ముఖ్యంగా పదవ తరగతి నుండి ఆపై చదువుకున్న వారు ఈ నెల 15 లోపు దరఖాస్తులు చేసుకోవాలని, నిరుద్యోగుల అర్హతలను బట్టి కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటారని వివరించారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా నిరుద్యోగులకు ఆయా కంపెనీలలో ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అటు ఉద్యోగాలతో పాటు మరోవైపు రాజీవ్ యువ వికాసంతో మరికొంత మంది యువతకు ఉపాధి అవకాశాలు దక్కనున్నా యని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయడమే తన సంకల్పమని, తన వంతుగా ఖర్చులన్నీ భరించుకొని, సుమారు వెయ్యి మంది వచ్చేలా నిర్వహిస్తున్న ఇలాంటి మంచి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ప్రతి ఆరు నెలలకోసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

## సహకార సంఘాల పునర్విస్తేకరించుటకు నిర్ణయించాం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

సహకార సంఘాల ద్వారా ప్రజలకు, రైతులకు సేవలను అందించుటకు సహకార సంఘాల పునర్వ్యవస్తీకరించుటకు జిల్లా సహకార అభివృద్ధి కమిటీ నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ , అధ్యక్షులు ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా సహకార కమిటీ సమావేశం జరిగినది. జిల్లాలో 10 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఏర్పాటు చేయుటకు కమిటీ నిర్ణయిం చినట్లు తెలిపారు. తదుపరి ఇట్టి ప్రతిపాదనలు రాష్ట్ర స్థాయి కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు ఈ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సురేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న దాహానికి నవవధువు మృతి

**6 లక్షల అదనపు కట్నం తేవాలని అత్తింటి వేధింపులు**

**50 వేలు ఇచ్చిన మర్నాడే నవవధువు ఆత్మహత్య**

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 8 (జనంసాక్షి)**



: వరకట్నం తేవాలని అత్తింటి వేధింపులు అధికమవడంతో మనస్థాపానికి గురైన నవవధువు బాత్‌రూమ్‌లో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలో చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో పెళ్లైన 22 రోజులకే అత్తింటి వేధింపులు భరించలేక మనస్తాపానికి గురైన ఓ నవవధువు ఆత్మహత్య చేసుకుంది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం టికానపల్లి గ్రామానికి చెందిన కంది కవిత శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు కూతుళ్లు అందులో చిన్నమ్మాయి శృతిని హాజీపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఘర్షకుర్తి సాయి అనే అబ్బాయికి గత నెల మార్చి 16న కట్నకానుకలతో ఘనంగా వివాహం జరిపించారు. వివాహ సమయంలో లాంచనాల కింద వరునికి 9 తులాల బంగారం 5 లక్షల నగదు వధువు తల్లిదండ్రులు వరుని కుటుంబానికి అందజేశారు. పెళ్లి కొడుకు సాయి, అతని తల్లిదండ్రులు మరో 6 లక్షలు అదనపు కట్నం కావాలని మీరిచ్చిన 5 లక్షలు వివాహ వేడుకలకే ఖర్చయినట్లు తెలిపారు. యువతి తల్లిదండ్రులకు మరో 6 లక్షల రూపాయలు తేవాలని భర్తతోపాటు అత్తామామలు మానసికంగా వేధిస్తున్నారని తండ్రికి ఫోన్ ద్వారా తెలియడంతో సోమవారం నాడు శృతి తండ్రి శ్రీనివాస్ 50 వేల రూపాయలు అల్లుడు సాయి చేతిలో పెట్టి మితా రూపాయలు కూడా త్వరలో సర్దుబాటు చేసి అందజేస్తానని చెప్పి వెళ్లిపోయాడు. అయినప్పటికీ అత్తింటి వేధింపులు అగకపోవడంతో 6 లక్షలు అడిగితే 50 వేలే ఇచ్చారని వేధింపులు ఎక్కువగా కావడంతో మంగళవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో బాత్రూంలో శృతి తన చున్నీతో ఉరివేసుకుని మృతిచెందింది. అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదుతో మృతురాలి అత్త మామ భర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ముగ్గురుపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఏసీబీ అధికారులకు చిక్కిన కమ్యూనిటీ కో ఆర్డినేటర్

**జమ్మికుంట, ఏప్రిల్ 8 (జనం సాక్షి) :**



జమ్మికుంట పట్టణంలోని ఐకెపిలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలానికి చెందిన వివో ఏ స్వప్న తన జీతం డబ్బులు ఇవ్వాలని కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సురేష్ ను కోరగా అతను పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆమె ఏసీబీ అధికారులకు సమాచారం అందించగా మంగళవారం సురేష్ కు డబ్బులు ఇస్తున్న సమయంలో అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## గౌడ కులస్తులకు న్యాయం చేయాలి

**నిజామాబాద్/ఆర్మూర్, ఏప్రిల్ 8 ( జనం సాక్షి)**




: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కుటుంబాలపై విడిసి సాంఘిక బహిష్కరణ చేయడం విషయమై తాళ్ల రాంపూర్ గౌడ కులస్తులు,గౌడ సంఘాల జేఏసీ, మోకు దెబ్బ,జిల్లా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ర్యాలీగా వెళ్లి న్యాయం చేయాలంటూ జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో,జిల్లా కలెక్టర్ కు వినతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడ కుటుంబాలపై సాంఘిక బహిష్కరణ కొనసాగుతోందన్నారు.శ్రీ రామ నవమి రోజున గౌడ కుటుంబాలు కుంకుమార్చన లో భాగంగా ఆలయంలో కూర్చొని కుంకుమార్చన పాల్గొనగా ఆలయం నుండి బయటకు వెళ్లిపోవాలని విడిసి ప్రేరేపించడం దుశ్చర్యగా భావిస్తున్నామన్నారు. గౌడ మహిళల మనోభావాలు దెబ్బ తినేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించాలని, వి డి సి వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ, మండలాల సంఘాల నాయకులు,గౌడ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని (జనంసాక్షి)**



: కార్పోరేషన్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు చేస్తూ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ కూడా చీకటి ప్రదేశం ఉండకుండా చర్యలు తీసుకొని ఆయా ప్రాంతాల్లో రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్తాచెదారం ప్లాస్టిక్ ఉండకుండా రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ కింద 25 శాతం ఫీజు రాయితీ గడువు ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగించిందని, దీనిని సంబంధిత ప్రజలు వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎల్.ఆర్.ఎస్ క్రింద ఆమోదం పొందిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ ఏప్రిల్ 30 లోపు రుసుము చెల్లించి 25 శాతం రాతి పొందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ కార్పొరేషన్ రామన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠినంగా వ్యవహరిస్తాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 8(జనం సాక్షి)**




ఎవరైన క్రికెట్, ఇతరత్ర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరి స్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువత బెట్టింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన చేస్తూ ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుం టున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడం తో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరి తమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తి గా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందు బాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకోవడం జరుగుతోందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ సిజన్ ప్రారంభమయ్యే నాటి నుండి ఇప్పటి వరకు మొత్తం నాలుగు నాలుగు కేసుల్లో తొమ్మిడి మందిని అరెస్టు చేయడంతో వీరి బ్యాంక్ ఖాతాల్లో సూమారు 42లక్షల 68వేల మూడు వందల రూపాయల వరకు లావాదేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించారు. ప్రధానంగా క్రికెట్ బెట్టింగ్ వ్యవహరంలో వరంగల్ పోలీస్ కమిషనరెట్ పోలీసులు తొలిసారిగా క్రికెట్ బెట్టింగ్ బుకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన వీరమణికుమార్‌ను అరెస్టు చేయడం జరిగింది. ఈ నిందితుడి బ్యాంక్ ఖాతాల్లో సుమారు మూడున్నర కోట్ల రూపాయల సంబంధించిన లావా దేవీలు జరిగినట్లుగా పోలీసులు గుర్తించడం జరిగిందని. ఇకపై ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ వెల్లడిరచారు.

## కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనంసాక్షి)**



: జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగుతుంది. మంగళవారం రోజు నగరంలోని నాఖా చౌరస్తా నుండి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి 4,5,26,27,28 డివిజన్ల మీదుగా వైశ్య భవన్ వరకు కొనసాగించారు. పాదయాత్ర ప్రారంభించే ముందు నాయకులు, కార్యకర్తలతో నరేందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అంబేద్కర్ ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిని క్షమించరాదని ఆయన పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, ఏండి తాజ్, కర్ర రాజశేఖర్, ఖంరోద్దీన్, షబానా మహ్మద్, షెహెన్షా, దన్న సింగ్, బషీర్, జిడి రమేష్, మసుమ్ ఖాన్, ఖలీల్, బషీర్, భారీ, జమీల్, జాఫర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో ఫోటో యాప్‌ను తొలగించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా మంథని మండలం మల్లె పల్లి గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనిలో ఫోటో విధానం వల్ల కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పని దిగిన తర్వాత ఫోటోల కోసం గంటల తరబడి మండుటెండలో కార్మికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అలాగే మొబైల్ ఫోనుకు సిగ్నల్ అందక ఫోటోలు తీయడంలో తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పెట్టే కొలతల వలన కార్మికులకు కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. పనులు ప్రారంభమైన నాటి నుండి బిల్లులు ఇవ్వలేదని అన్నారు. ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఫోటో యాప్ ను తొలగించి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి ఆత్మీయ భరోసా సహాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# లఖ్‌నవూ విజయం

## రహానె రాణించినా కోల్‌కతా ఓటమి

- పూరన్, మార్ష్ సుడిగాలి ఇన్నింగ్స్..
- కోల్‌కతాకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన లక్నో

ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. లఖ్‌నవూ నిర్దేశించిన 239 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కోల్‌కతా, 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 234 పరుగుల వద్ద ఆగిపోయింది, విజయానికి కేవలం 4 పరుగుల దూరంలో నిలిచిపోయింది.

కోల్‌కతా బ్యాటింగ్: ఛేజింగ్‌లో కోల్‌కతా ఓపెనర్లు క్వింటన్ డి కాక్ (15* 9 బంతుల్లో) మరియు సునీల్ నరైన్ (30* 13 బంతుల్లో) దూకుడుగా ఆరంభించినప్పటికీ, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయారు. ఆ తర్వాత కెప్టెన్ అజింక్య రహానె (61* 35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) మరియు వెంకటేష్ అయ్యర్ (45* 29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా ఆడారు. ఫోర్లు, సిక్స్‌లతో పాటు వికెట్ల మధ్య పరుగులు తీస్తూ మ్యాచ్‌ను కోల్‌కతా వైపు తిప్పారు. ఒక దశలో విజయం సాధ్యమేనని అనిపించింది. కానీ, శార్దూల్ ఠాకూర్ వేసిన 13వ ఓవర్ మ్యాచ్‌ను తారుమారు చేసింది. ఈ ఓవర్‌లో మొదటి ఐదు బంతులు వైడ్‌లుగా వేసి చెత్త రికార్డు సృష్టించిన శార్దూల్, చివరి బంతికి రహానె వికెట్ తీసి లఖ్‌నవూకు ఆధిపత్యం అందించాడు. ఆ తర్వాత రమణ్‌దీప్ సింగ్ (1), వరుణ్ చక్రవర్తి (5), ఆండ్రీ రస్సెల్ (7) తక్కువ పరుగులకే ఔట్ కాగా, రింకూ సింగ్ (38* 15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) మరియు హర్షిత్ రాణా (10* 9 బంతుల్లో 2 ఫోర్లు) చివర్లో పోరాడినా ఫలితం రాలేదు. లఖ్‌నవూ బౌలర్లలో ఆకాశ్ దీప్, శార్దూల్ ఠాకూర్ చెరో 2 వికెట్లు, అవేష్ ఖాన్, దిగ్విజయ్ సింగ్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు.

లఖ్‌నవూ బ్యాటింగ్: టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు సాధించింది. మిచెల్ మార్ష్ (81* 48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) సీజన్‌లో నాలుగో అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, నికోలస్ పూరన్ (87* 36 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్స్‌లు) అజేయ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. ఐడెన్ మార్క్‌రమ్ (47* 28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడి హాఫ్ సెంచరీకి చేరువలో ఔటయ్యాడు. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా 2 వికెట్లు, ఆండ్రీ రస్సెల్ 1 వికెట్ తీశారు.

లఖ్‌నవూ ఇన్నింగ్స్ హైలైట్స్: వైభవ్ అరోరా వేసిన తొలి ఓవర్‌లో కేవలం 3 పరుగులు వచ్చాయి. ఆ తర్వాత మార్క్‌రమ్, మార్ష్ దూకుడు ప్రారంభించారు. స్పెన్సర్ జాన్సన్ బౌలింగ్‌ను టార్గెట్ చేసి, అతని మొదటి రెండు ఓవర్లలో 30 పరుగులు రాబట్టారు. హర్షిత్ రాణా ఓవర్‌లో ఓపెనర్లు చెరో సిక్స్ కొట్టారు. నరైన్ బౌలింగ్‌లో మార్ష్ వరుసగా సిక్స్, ఫోర్ బాదాడు. 10 ఓవర్లకు స్కోరు 95/0గా నమోదైంది. హర్షిత్ రాణా మార్క్‌రమ్‌ను ఔట్ చేసి కోల్‌కతాకు ఊరటనిచ్చాడు. అదే ఓవర్‌లో మార్ష్ ఫోర్‌తో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత వచ్చిన పూరన్ సిక్సర్లతో విజృంభించాడు. మార్ష్‌తో కలిసి 11-15 ఓవర్ల మధ్య 64 పరుగులు జోడించారు. రస్సెల్ బౌలింగ్‌లో మార్ష్ ఔట్ కాగా, పూరన్ హర్షిత్ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లతో 21 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. రస్సెల్ వేసిన 18వ ఓవర్‌లో పూరన్ (4,0,4,6,4,6) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. చివరి రెండు ఓవర్లలో 21 పరుగులు వచ్చాయి.

శార్దూల్ ఠాకూర్ 13వ ఓవర్‌లో రహానె వికెట్ తీసిన క్షణం మ్యాచ్‌ను లఖ్‌నవూ వైపు మళ్లించింది. కోల్‌కతా చివరి వరకూ పోరాడినప్పటికీ, లఖ్‌నవూ బౌలర్లు ఒత్తిడిని నిలబెట్టారు. రహానె అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నా, లఖ్‌నవూ బ్యాటింగ్ దూకుడు మరియు కీలక సమయంలో బౌలింగ్ పటిమ విజయాన్ని అందించాయి.




### ఐదు వైడ్లుతో.. శార్దూల్ ఠాకూర్ చెత్త రికార్డు

ఐపీఎల్ 2025లో భాగంగా కోల్కతా నైటైడర్స్‌తో జరిగిన మ్యాచ్ లఖ్ నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ శార్దూల్ ఠాకూర్ ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. 13 ఓవర్ లో ఏకంగా ఐదు వైడ్లు వేశాడు. అదీనూ వరుసగా, దీంతో ఈ ఓవర్ లో మొత్తంగా 13 పరుగులు (వరుసగా 5 వైడ్లు.. 110:42) వచ్చాయి. అలా ఐపీఎల్ లో ఒకే ఓవర్ లో ఐదు వైడ్లు వేసిన రెండో బౌలర్ శార్దూల్ నిలిచాడు. అయితే ఇదే ఓవర్ చివరి బంతికి అజింక్య రహానె (61* 35 బంతుల్లో) నికోలస్ పూరను క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు మహ్మద్ సిరాజ్ ఇలా ఒకే ఓవర్లో ఐదు వైడ్లు వేశాడు. కానీ, అవి వరుసగా కాదు. 2023లో బెంగళూరుకు ఆడిన సిరాజ్.. ముంబయితో జరిగిన మ్యాచ్లో ఒకే ఓవర్‌లో ఐదు వైడ్లు వేశాడు.

### ఐపీఎల్‌లో హాఫ్ సెంచరీల 'రికార్డు'

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో మిచెల్ మార్ష్‌అర్ధ శతకాలతో చెలరేగుతున్నాడు. మంగళవారం ఈడెన్ గార్డెన్స్‌లో వీరవిహారం చేసిన ఈ లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్ హాఫ్ సెంచరీతో కదం తొక్కాడు. ఈ ఎడిషన్‌లో మార్ష్‌కు ఇది నాలుగో ఫిఫ్టీ కావడం విశేషం. ఐదు మ్యాచుల్లోనే 4 సార్లు యాభైకి పైగా స్కోర్ చేశాడీ చిచ్చరపిడుగు. లక్నోకు శుభారంభాలు ఇస్తూ.. భారీ స్కోర్‌కు బాటలు వేస్తున్న ఈ హిట్టర్.. బ్యాక్ టు బ్యాక్ ఫిఫ్టీలతో దిగ్గజాల సరసన చేరాడు. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 5 మ్యాచుల్లో నాలుగు హాఫ్ సెంచరీలు బాదిన నాలుగో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు మార్ష్. గత నాలుగు గేమ్స్‌లో 72, 52, 0, 60 పరుగులతో ఆకట్టుకున్న ఈ డేంజరస్ బ్యాటర్ కోల్‌కతాపై.. 48 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 81 రన్స్ స్కోర్ చేశాడు.



## కీవీస్ చేతిలో పాక్ క్లీన్‌స్వీప్

న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై అద్భుత విజయంతో న్యూజిలాండ్ సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. ఏప్రిల్ 08, 2025న జరిగిన చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్ 43 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 287 పరుగులు సాధించింది. ఓపెనర్ టామ్ లాథమ్ (85) అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, మిడిల్ ఆర్డర్‌లో డారిల్ మిచెల్ (63) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది 2 వికెట్లు తీసినప్పటికీ, రన్ రేట్‌ను అదుపు చేయడంలో విఫలమయ్యాడు. ఛేజింగ్‌లో పాకిస్థాన్ ఆరంభం నుంచి ఒత్తిడిలో పడింది. ఓపెనర్ బాబర్ ఆజం (42) మరియు మొహమ్మద్ రిజ్వాన్ (38) పర్వాలేదనిపించినా, మిగతా బ్యాట్స్‌మెన్‌లు విఫలమవడంతో 244 పరుగులకే ఆలౌట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్ మాట్ హెన్రీ 3 వికెట్లతో రాణించగా, లాకీ ఫెర్గూసన్ మరియు ఇష్ సోధి చెరో 2 వికెట్లు పడగొట్టారు.

ఈ విజయంతో న్యూజిలాండ్ తమ ఆధిపత్యాన్ని చాటుకుని, పాకిస్థాన్‌కు ఇంట్లోనే సిరీస్‌ను కోల్పోయే సిగ్గును మిగిల్చింది.



## దిగ్వేశ్ నోట్ బుక్ సెలబ్రేషన్స్

**ఐపీఎల్ 2025 సీజన్లో వరుసగా రెండు మ్యాచుల్లోనూ జరిమానా**

ఎదుర్కొన్న లఖ్ నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ రాఠి మరోసారి వార్తల్లో నిలిచాడు. జరిమానా విధించినప్పటికీ మళ్లీ నిబంధనలు ఉల్లంఘించడమే కారణం. బౌలింగ్లో తన మార్గదర్శిగా భావిస్తున్న సునీల్ నరైన్ వికెట్ తీసిన అనంతరం గ్రౌండ్పై 'నోట్బుక్లో సంతకం' చేసి సంబరాలు చేసుకున్నాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అంతకు ముందు జరిమానా విధించడంతో అతడు తన తీరును మార్చుకుంటాడని క్రికెట్ ప్రేక్షకులు భావించారు. కానీ, గ్రౌండ్పై సంతకం చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. కొందరు నెటిజన్లు అతడికి మద్దతుగా కామెంట్లు పెట్టారు. ముంబయితో జరిగిన మ్యాచ్లో నమన్ను ఔట్ చేసిన తర్వాత కూడా 'సంతకం' చేసినట్లుగా సంబరాలు నిర్వహించాడు. దీనిని మ్యాచ్ రిఫరీ ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 2.5 కోడ్ ఆఫ్ కండక్ట్ లెవెల్ 1 నేరం కిందకు వస్తుందని.. దీంతో అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించినట్లు కమిటీ వెల్లడించింది. అంతకుముందు పంజాబ్లో జరిగిన మ్యాచ్లోనే దిగ్వేశ్ ఇలానే వ్యవహరించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఒక డీమెరిట్ పాయింట్ వచ్చింది. దీంతో అతడి ఖాతాలో మూడు డీమెరిట్ పాయింట్లు ఉన్నట్లైంది. మరి తాజా సెలబ్రేషన్స్ విషయంలో ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. అయితే అలా సంతకం చేయడంపై దిగ్వేశ్ ఇప్పటికే స్పందించాడు. ముంబయి మ్యాచ్ తర్వాత ఈ విషయం గురించి మాట్లాడుతూ "నేను దిల్లీ నుంచి వచ్చాను" అని చెప్పడానికే రాస్తున్నా అని చెప్పాడు.

## ప్రియాన్ష్ విధ్వంసక సెంచరీ



సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(103) విధ్వంసక సెంచరీ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ 39 బంతుల్లోనే శతకంతో గర్జించాడీ హిట్టర్. క్రీజులో ఉన్నంత సేపు ఫోర్లు, సిక్సర్లతో సీఎస్కే బౌలర్లకు చుక్కలు చూపించాడీ యంగ్‌స్టర్. పవర్ ప్లేలోపే 3 కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను ఆదుకున్న ప్రియాన్ష్.. శశాంక్ సింగ్(54 నాటౌట్)జతగా కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో మార్కో యాన్సెన్(34 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో పంజాబ్ స్కోర్ 19 ఓవర్‌కే రెండొందలు దాటింది. పథిరన వేసిన ఆఖరి ఓవర్లో శశాంక్ ఒక సిక్సర్ బాదగా.. చివరి బంతికి 3 రన్స్ తీశారు. దాంతో పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 219 రన్స్ కొట్టింది. ఇప్పటివరకూ 190 ప్లస్ లక్ష్యాన్ని ఛేదించిన సీఎస్కే ఈసారి అద్భుతం చేస్తుందా? లేదా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ ఆదిలో తడబడినా అనూహ్యంగా పుంజుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ పేసర్ల విజృంభణతో మూడు ఓవర్లలోపే రెండు కీలక వికెట్లు కోల్పోయిన పంజాబ్ ఇన్నింగ్స్‌కు ప్రియాన్ష్ అర్య(103) మూల స్తంభంలా నిలిచాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(0) శ్రేయాస్ అయ్యర్(9), మార్కస్ స్టోయినిస్(7)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా.. ముకేశ్ బౌలింగ్‌లో హ్యాట్రిక్ ఫోర్లు బాదిన ప్రియాన్ష్ జట్టు స్కోర్ 50 దాటించాడు.

### విడాకులకు సిద్ధమైన మేరీకోమ్



భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆరు సార్లు వరల్డ్ ఛాంపియన్ అయిన ఆమె తన వివాహ బంధానికి ముగింపు పలికేందుకు సిద్ధమైంది. భర్త కరుంగ్ ఒంఖెలర్ తో విభేదాల కారణంగా.. అతడి నుంచి విడిపోవాలని నిర్ణయించుకుంది మణిపూర్ మణిపూస. దాంతో, ఈ జంట త్వరలోనే డైవొర్స్ తీసుకోనుందనే వార్తలు ప్రచారమవు తున్నాయి. 20 ఏళ్లు అన్యోన్యంగా ఉన్న వీళ్లు.. హఠాత్తుగా బ్రేకప్ చెప్పుకోవడానికి కారణం ఏంటంటే.. మూడేళ్ల క్రితం జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో మేరీకోమ్ భర్త కరుంగ్ పోటీ చేసి ఓడిపోయాడు. ఆ తర్వాత నుంచి మేరీకి, అతడికి పొసగడం లేదు. ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయని సమాచారం. దాంతో, కొంతకాలంగా ఇరువురు విడిగా ఉంటున్నారు. కానీ, ఇప్పటివరకూ విడాకులకు మాత్రం దరఖాస్తు చేయలేదు ఈ జంట.

# కరీంపూర్‌లో రాజకీయ రగడ





- ఒక వర్గంపై మరో వర్గం దాడి
- ముందు జాగ్రత్త చర్యగా గ్రామంలో పోలీస్ టికెట్
- మరో వర్గం ఎస్పీ ఆఫీస్ ముందు ధర్నా ఇరువర్గాలపై కేసులు... గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 (జనం సాక్షి):** అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పైబడి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ముందు గ్రామాల్లో వాతావరణం వేడెక్కి రాజకీయ రగడ ప్రారంభమైంది. ఏదో ఒక సాకుతో రెండు వర్గాలు పరస్పరం దాడి చేసుకునే పరిస్థితి నెలకొంటుంది. ప్రశాంతంగా ఉన్న పల్లె వాతావరణం రాజకీయ కుంపటితో చాప కింద నీరుల రగులుతుంది. రాజకీయ ఆధిపత్యం కోసం ఇప్పటినుంచి కసరత్తు ప్రారంభమైంది. తాజాగా ఇలాంటి సంఘటన వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం కరీంపూర్ గ్రామంలో జరిగింది. ఒక భూ వివాదం రెండు రాజకీయ పార్టీల మధ్య చిచ్చు రగిలించింది. ఒక వర్గానికి చెందిన భూ వివాదంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తల దురుస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఇండ్లపై దాడి చేశారు. నానా బూతులు తిడుతూ హంగామా సృష్టించారు. ఈ విషయమై బాధిత వర్గం కోట్‌పల్లి పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితుడు ఆజంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా బి ఆర్ఎస్ పార్టీ వర్గానికి చెందిన కొందరు తమపై బూతులు తిట్టి దాడికి ప్రయత్నించారని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కో ట్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ధరూర్ సిఐ రఘు రాములు ఎస్సై అబ్దుల్ గఫార్ విచారణ జరిపారు. ఫిర్యాదు దారుని ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తుండగా బి ఆర్ఎస్ పార్టీకి చెందిన వర్గం వారు తాము ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించలేదని వారు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి ఎలా విచారణ జరుపుతారని పోలీసులను ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారితో వాద్వివాదానికి దిగి దాడి చేసుకున్నారు. సిఐఎస్ఐలు ఇరువురిని మందలించి పంపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు తమపై దాడి చేసి ఇబ్బందులకు గురిచేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని వారి ముందే తమపై దాడి చేస్తే పట్టించుకోలేదని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరితో ఒక వర్గం ఎస్పీ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఫోన్లో బెదిరించి ఇండ్ల పైకి వచ్చి దాడి చేసిన పట్టించుకోవడంలేదని బిఆర్ఎస్ పార్టీ వర్గానికి చెందిన కొందరు ఆరోపించారు. ఈ విషయమై కోట్‌పల్లి ఎస్సై అబ్దుల్ గఫార్ ను ప్రశ్నించగా ఒక భూ వివాదంలో ప్రారంభమైన గొడవ రెండు వర్గాల మధ్య గొడవకు దారితీసిందని తెలియజేశారు. ఈ భూమి వివాదం కోర్టులో ఉందని వివరించారు. భూ వివాదానికి మరో వర్గం కారణమంటూ రెండు వర్గాలు గొడవ పడుతున్నాయని తెలియజేశారు. గొడవకు కారణమైన రెండు వర్గాలను గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. ఇప్పటికే ఒక వర్గానికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలియజేశారు. రెండు వర్గాల వారు గొడవలు చేసుకొని పరస్పరం దాడులు చేసుకునే పరిస్థితి కనిపిస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా కరీంపూర్ గ్రామంలో పోలీస్ టికెట్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఇంకా కేసు దర్యాప్తు జరుగుతుందని వివరించారు.





## మచ్చబొల్లారం స్మశాన వాటికపై అక్రమ నిర్మాణాలకు బ్రేక్

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రత్యక్ష పరిశీలన
- స్థానికుల పోరాటానికి ఫలితం

**అల్వాల్, ఏప్రిల్ 8(జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్‌లోని హిందూ స్మశాన వాటికను డంపింగ్ యార్డుగా మార్చేందుకు జరుగుతున్న అక్రమ ప్రయత్నాలను అడ్డుకునేందుకు స్థానికులు, జేఏసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు కొనసాగించిన పోరాటం విజయవంతమైంది. కాలనీవాసుల ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా స్మశాన వాటికను సందర్శించి స్థల పరిస్థితిని పరిశీలించారు. హిందూ స్మశాన వాటిక కోసం కేటాయించిన భూమిని డంపింగ్ యార్డుగా మార్చడం సరికాదని పేర్కొన్న ఆయన, అల్వాల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ కోసం కేవలం రెండు ఎకరాల స్థలం మాత్రమే కేటాయించగా, దాదాపు ఐదు ఎకరాల్లో పనులు జరగడం అన్యాయమని వ్యాఖ్యానించారు. గత 24 రోజులుగా కాలనీవాసులు నిరసనలతో హిందూ స్మశాన వాటికను రక్షించాలంటూ పోరాటం సాగిస్తుండగా, ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి దీన్ని అసెంబ్లీలో లేవనెత్తి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన నిరాహార దీక్షలో కూడా పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తదితరులు కూడా ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ రంగనాథ్ చర్యలపై జేఏసీ సభ్యులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రావొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, సహకార, వ్యవసాయ, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, కార్మిక శాఖల అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్, ఐకెపికి కేటాయించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలని సూచించారు. ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలు మహిళా సమాఖ్యలకు కేటాయించాలని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామ సమాఖ్యలకు ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పనకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాల్లో పాటించాల్సిన నియమ, నిబంధనల బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులకు నగదు చెల్లింపు కొరకు కొనుగోలు వివరాలు ఎప్పటి కపుడు ట్యాబ్‌లలో నమోదులు చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం విడి విడిగా కొనుగోలు చేయాలని, గుర్తించడానికి వీలుగా మార్కింగ్ చేయాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లింపు ఉంటుందని తెలిపారు. అన్ని కేంద్రాల వివరాలు యాప్ లో రిజిస్టర్ చేయాలన్నారు. ధాన్యం వచ్చిన సెంటర్లలో ఏఈఓలచే టోకెన్ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాములు, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ ఎడి కనక శేఖర్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత, సహాయ కార్మిక శాఖ అధికారి వినోద తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద ఆర్యవైశ్య అమ్మాయి వివాహానికి అండగా ఉప్పల



**హైదరాబాద్ :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ప్రతాపని రమేశ్ రాణి కుమార్తె స్వప్న వివాహానికి ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్, టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త సాయం అందించారు. ఆయన తన కుటుంబ సభ్యులు ఉప్పల స్వప్న, ఉప్పల సాయి కిరణ్, శర్వరిలతో కలిసి నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో స్వప్న వివాహం కోసం పుస్తె, మట్టెలు, చీర, గాజులు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, "పేదింటి ఆడపిల్లల వివాహాలకు సహాయం చేయడం కోసం ఉప్పల ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు అనేక మందికి పుస్తె, మట్టెలు, చీరలు, గాజులు అందించాం. ఇది నా వంతు సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేశ్ గుప్త కూడా పాల్గొన్నారు.

### రజబ్ ఆలీ, నర్సయ్య వర్ధంతి సభలను జయప్రదం చేయండి

**రఘునాథపాలెం, జనంసాక్షి :** మండల పరిధిలోని పాపటపల్లిలో గురువారం దివంగత మాజీ ఎమ్మెల్యే ఎండి రజబ్ ఆలీ మాజీ సర్పంచ్ కూరాకుల నరసయ్య వర్ధంతి సభని విజయవంతం చేయాలని సిపిఐ వన్ టౌన్ కమిట్ పిలుపునిచ్చింది. ఏ సందర్భంగా ఏర్పాటు చేసిన సమ వేశంలో పార్టీ నాయకులు బిజి క్లెమెంట్. పగడాల మల్లేశ్,ఎస్ కె. యాకూబ్, మాడుగుల నాగేశ్వరావు,రావుల హన్మంతరావు, నార పోగు నాగమణి, తోట లక్ష్మి, ఉప్పలమ్మా తదితరులు మాట్లాడారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రజబ్ అలీ, 30 సంవత్సరాల పాటు ఏకగ్రీవ సర్పంచ్‌గా పనిచేసిన కూరా కుల నరసయ్యలు నిరాడం బర జీవితం గడిపి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఆ మహనీయుల త్యాగాల్ని స్మరించు కుంటూ నిర్వహిస్తున్న ఈ వర్ధంతి సభలకు పార్టీ శ్రేణులు పాపటపల్లి తరలిరావాలని కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
09 ఏప్రిల్ 2025

# జీహెచ్ఎంసీకి అత్యధికంగా నిధులు మంజూరు

- ఒక్క ఏడాదిలో రూ.2752 కోట్లు విడుదల
- గత ప్రభుత్వం పదేళ్లలో విడుదల చేసిన నిధులు రూ.3652 కోట్లు మాత్రమే..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) : జిహెచ్ఎంసి కి నిధుల కేటాయింపులో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన రికార్డు నమోదు చేసిందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసి కి సుమారుగా రూ.6045 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు రూ.2752 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. అందులో బడ్జెట్ లో కేటాయించిన రూ.2,965.61 కోట్లలో రూ.1552.52 కోట్లు విడుదల చేయగా, స్టాంప్ డ్యూటీ అమౌంట్ రూ.1150 కోట్లు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ రూ.49.36 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం జీహెచ్ఎంసీకి పది సంవత్సరాల కాలంలో (2014-2023) కేవలం రూ.3652 కోట్ల నిధులు విడుదల చేసిందని, అందులో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ గ్రాంట్ రూ.1415.39 కోట్లు కాగా, స్టాంప్ డ్యూటీ రూ.1776.53 కోట్లు, కేటాయించిన బడ్జెట్లో రూ.460.79 కోట్ల నిధులు మాత్రమే విడుదల చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసి కి 10 సంవత్సరాలలో ఇచ్చిన మొత్తం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఎక్కువ నిధులు విడుదల చేయడం జిహెచ్ఎంసి అభివృద్ధికి కీలకమైన సంకేతంగా చెప్పవచ్చన్నారు. నిధుల కేటాయింపు, విడుదల నగర మౌలిక వసతుల అభివృద్ధికి, ట్రాఫిక్ నియంత్రణ పనులకు, వివిధ ప్రాజెక్టులకు, నగర శుభ్రతకు, ప్రజల భద్రతకు ఘనసీయంగా తోడ్పడతాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. ప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించడం ఇందుకు నిదర్శనమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. నగరాభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మేయర్ నగర ప్రజల తరఫున కృత్జ్ఞతలు తెలిపారు.

# విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక శ్రద్ధ

- యూనివర్సిటీలో ఖాళీల నియామకం గైడ్ లైన్స్ విడుదల శుభపరిణామం
- ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు



హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) : రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులలో 50 శాతం ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం ద్వారా విద్యారంగంపై ఆయనకున్న శ్రద్ధను సూచిస్తుందని ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. రాష్ట్రంలో ఏ రంగంలో ఎలాంటి సమస్యలు వచ్చినా తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకత అని కొనియాడారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో తగినంతమంది లెక్చరర్లు లేకపోవడం వల్ల న్యాక్ గ్రేడింగ్ తగ్గిపోయే ప్రమాదం పొంచి ఉందన్న విషయాన్ని ఇటీవల తాము సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారన్నారు. రాష్ట్రంలోనే అన్ని యూనివర్సిటీలోని లెక్చరర్ పోస్టుల్లో 50% ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఈ మేరకు గైడ్లైన్స్ విడుదలయ్యాయి అన్నారు. సుమారు 10 ఏళ్లుగా యూనివర్సిటీలో లెక్చరర్ల నియామకం జరగలేదని, లెక్చరర్ల కొరత వేధిస్తుండడముతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎలాగైనా ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్న గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేశారన్నారు.

ఇదిలా ఉండగా లెక్చరర్ పోస్టుల భర్తీ వల్ల తమ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందంటూ కొంతమంది కాంట్రాక్ట్ లెక్చరర్లు, పార్ట్ టైం లెక్చరర్లు, అకడమిక్ కన్సల్టెంట్స్ , టైమ్ స్కేల్ అధ్యాపకులు తనను కలిసి ఆందోళన వ్యక్తం చేశారని, వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి ఎలాంటి ఇబ్బంది లేకుండా సిఎం రేవంత్ రెడ్డికి వివరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పలు రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే సమయంలో అధ్యాపకుల బాగోగులు కూడా ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకుంటామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చెప్పారన్నారు.

# రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలి

- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి
- పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలోని మూడు గ్రామాలు
- ఇప్పటికే పని మొదలు పెట్టిన అగ్రి, హార్టీ కల్చర్ అధికారులు
- పైలట్ ప్రాజెక్టును సక్సెస్ చేయడానికి త్వరలో కోర్డినేషన్ కమిటీ
- రైతులను ఉద్యాన వన పంటల వైపు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి



హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) : రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలని వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మూడు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద సాగువిస్తీర్ణం పెంచాలని సూచించారు. దానికి సంబంధించి రైతు కమిషన్ కార్యాలయంలో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తోపాటు మెంబర్ సెక్రెటరీ గోవిందు వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, నాబార్డ్ అధికారులు, కమిషన్ డీఏవో సంధ్యారాణి, అగ్రికల్చర్ అధికారి హరి వెంకట ప్రసాద్, ఎన్జీవోల ప్రతినిధులు హాజరయ్యారు. ఇప్పటికే ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి పైలట్ ప్రాజెక్టు యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడెం, మొండి గౌరెల్లి, చౌదరి గూడ గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు అధికారులు వివరించారు. ఆయా గ్రామాల్లో కూరగాయలు, ఆకు కూరలు పండించే రైతులకు ప్రభుత్వం నుండి ఏమి కావాలి అనేది గుర్తిచడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం, నీటి వనరులు తక్కువగా ఉంటాయి కాబట్టి నీటి వినియోగం తక్కువగా ఉన్న పంటల సాగుచేయాలని సూచించారు. దానికి తగ్గట్టుగా అధికారులు రైతులకు దిశానిర్దేశం చేయాలన్నారు. %ఖీూ% లను ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేయాలన్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా కూరగాయలు ఆకుకూరలు పండ్లు పూలతోటల సాగు విస్తీర్ణం పెంచే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. ఉద్యాన వన పంటలకు రాయితీలపై యంత్ర పరికరాలు, డ్రిప్ లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో ఒకటిరెండు రోజుల్లో అధికారుల కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ, ఉద్యానవన శాఖల తోపాటు మార్కెటింగ్, నాబార్డు, ఎన్జీవో ప్రతినిధులు ఉండనున్నారు. రైతు కమిషన్ నుండి ఒక అధికారికి కమిటీలో చోటు కల్పించనున్నారు. ఈ కమిటీ రంగారెడ్డి జిల్లాలో యాచారం మండలంలోని మూడు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు విజయవంతం చేయడానికి పనిచేయనుంది.



## యువతిని కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్

హైదరాబాద్, ఏప్రిల్8 (జనంసాక్షి) : హుస్సేన్ సాగర్లో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువతిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందం మంగళవారం కాపాడింది. రాజీవ్ గాంధీ కాలనీ బాలానగర్‌లో నివసిస్తున్న 36 ఏళ్ల మెర్రీ మహిళ కుటుంబ కలహాల కారణంగా హుస్సేన్ సాగర్లోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు ఈ సమాచారాన్ని హైడ్రాకు ఫోన్ చేసి చెప్పగా వెంటనే డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు. తాళ్ళ సాయంతో సిబ్బంది ఆమెను సురక్షితంగా కాపాడారు. తర్వాత కుటుంబ సభ్యులకు ఆమెను అప్పగించారు.

# సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో ఆనందం

- కలెక్టర్ అభిలాష అభినవ్



ఖానాపూర్ ఏప్రిల్ 08 (జనం సాక్షి) : సన్న బియ్యం పంపిణీతో నిరుపేదల్లో ఆనందం వెల్లివిరుస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మండలంలోని తర్లపాడు గ్రామంలోని సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. సన్న బియ్యం పంపిణీతో నిరుపేద లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తం అవుతుందని ఆమె అన్నారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, సర్వేయర్ కిషన్, ఎంపీఓ రత్నాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సత్యనారాయణ, నాగేష్, పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలోనే విద్యార్థులను చేర్పించండి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి




కాటారం ఏప్రిల్ 8 (జనం సాక్షి) : ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యా ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాటారం మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు అమ్మ ఆదర్శ పాఠశాలలనే పథకం ప్రవేశపెట్టి పాఠశాలల్లో మౌలిక వసతుల సదుపాయాలను కల్పనకు కోట్ల రూపాయలను వెచ్చించి ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు చేశారని, ఇంకను అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ముందుకు రావాలని ఉపాధ్యాయులంతా కలిసి ఉద్యమంలా ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల లోపల ప్రజల లోపల విశ్వాసాన్ని నమ్మకాన్ని కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అంటే తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించడానికి ముందస్తుగా ఈ బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా విద్య శాఖ కార్యాలయ అధికారులు అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ ,సెక్టోరియల్ అధికారులు దుప్పటి రాజగోపాల్ , సి ఎం ఓ సామల రమేష్, జిసిడిఓ శైలజ, డీసీఇబీ అసిస్టెంట్ సెక్రటరీ కిషన్ రెడ్డి లతో పాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# అనుముల ఇంటెలిజెన్స్‌తో రాష్ట్రానికి చాలా ప్రమాదం

- ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్
- బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తేవాలి
- అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష



హైదరాబాద్, ఏప్రిల్ 8 (జనంసాక్షి) : కంచా గచ్చిబౌలి భూముల విషయంలో చాలా ప్రమాదకరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఫోటోలు రూపొందించారని ఆరోపిస్తూ కేసులు పెట్టడానికి ఉపక్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో చాలా ప్రమాదముందని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదు... ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్ తో రాష్ట్రానికి ప్రమాదం ఉందని ధ్వజమెత్తారు. అనుముల ఇంటెలిజెన్స్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని, అనుముల ఇంటెలిజెన్స్ పక్కకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేయడమే అనుముల ఇంటెలిజెన్స్ అని, అనుముల ఇంటెలిజెన్స్ ను వాడి కులగణనను తప్పదోవ పట్టించి బీసీకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు ఇందిరా పార్కు వద్ద దీక్ష చేశారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈ దీక్షా కార్యక్రమానికి వేలాది మంది బీసీలు, ప్రజలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష సాగుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. దళిత నేత, రాజస్థాన్ ప్రతిపక్ష నేత టికారాం జుల్లి శ్రీరామనవమి నాడు రాముడి గుడికి వెళ్తే గుడి మైలపడిందని సంప్రోక్షణ చేశారని, అటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితి దేశంలో ఉండడం దురదృష్టకరమన్నారు. బీజేపీపాలిత రాష్ట్రంలో ఈ ఘటన జరిగిందని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనేవి కేవలం మాటల్లోనే ఉన్నాయి చేతల్లో చూపించాలని సూచించారు. అయోధ్య రాముడి గుడి కడితే బీజేపీ ప్రభుత్వం గిరిజన మహిళ అయిన రాష్ట్రపతిని ఆహ్వానించలేదని, గిరిజన బిడ్డ రాష్ట్రపతి అయినా గౌరవం దక్కకపోతే పోరాటం తప్ప మనకు ఇతర మార్గమేముంది ? అని ప్రశ్నించారు.

# స్మశానవాటిక కబ్జాపై హైడ్రాకు ఫిర్యాదు

- మచ్చబొల్లారంలో పర్యటించిన కమిషనర్



హైదరాబాద్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) : అల్వాల్ మండలం మచ్చబొల్లారంలోని మోతుకుల కుంట చెరువుకు చేరువగా ఉన్న హిందూ స్మశానవాటికను మంగళవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. హిందూ స్మశానవాటికను రామ్‌కీ సంస్థ కబ్జాచేసి.. అందులో చెత్త డంపిగ్ చేయడంతో పరిసరాలు దుర్గంధబరితంగా మారాయని మచ్చబొల్లారం రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ హైడ్రాకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. సర్వే నంబరు 199లో మొత్తం 15.19 ఎకరాల స్థలాన్ని హిందూ స్మశానవాటికకు కేటాయించగా.. ఆ స్థలంలో రామ్‌కీ సంస్థ చెత్త డంపింగ్ చేయడాన్ని , అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. మండుటెండలో పెద్ద ఎత్తున స్థానికులు కమిషనర్ పర్యటనలో పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్దయెత్తున వచ్చి కమిషనర్‌కు సమస్యలను వివరించారు. ఇదే విషయంపై స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నుంచి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ సమస్యను పరిశీలించి, పరిష్కార మార్గాలు చూపాలని తనతో పాటు జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి మంత్రి శ్రీధర్ బాబు చెప్పారని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీడియాకు తెలిపారు. రామ్‌కీ సంస్థకు రెండు ఎకరాల స్థలం కేటాయించినట్టు తమ దృష్టికి వచ్చిందని.. అయితే ఇక్కడున్న ప్రభుత్వ భూమి మూడు నాలుగు ఎకరాల వరకూ ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్టు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించామన్నారు.

తక్షణమే నిర్మాణాలను ఆపేయాలని రామ్‌కీ సంస్థను ఆదేశించామని, ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా చూస్తామని, జనావాసాల మధ్య చెత్త డంపింగ్ యార్డును నిర్వహిస్తుండడంతో ఇబ్బందికర పరిసితులను గమనించామని, చెత్త డంపింగ్ యార్డును తరలించాలని స్థానికులు చేస్తున్న ప్రతిపాదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కమిషనర్ చెప్పడంతో స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. దుర్గంధంతో.. ఇబ్బందులు పడుతున్నామని తాము ఫిర్యాదు చేసిన వెంటనే ఇక్కడికి వచ్చి.. చెత్త డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్‌ను స్థానికులు అభినందించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370